



# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక









ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 107: బుధవారం 03 డిసెంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


## ఓటర్ల జాబితా సవరణపై చర్చకు అంగీకారం

8న వందేమాతరం.. 9న ఎన్నికల సంస్కరణలపై చర్చ

3

# పార్లమెంట్‌లో సంచార్ సాథీపై విపక్షాల రగడ

- ప్రజల ప్రైవసీని దెబ్బతీసేదని మండిపడ్డ విపక్షం
- దీనిని వెంటనే తొలగించాలని డిమాండ్
- అవసరం లేకుంటే తొలగించవచ్చన్న సింధియా



పార్లమెంట్‌లో సంచార్ సాథీపై అంశంపై తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్, శివసేన, తదితర పార్టీలు దీనిని తీవ్రంగా విమర్శిస్తూ ఇది.. ప్రజల ప్రైవసీ ఉల్లంఘనే అంటూ సభా కార్యక్రమాలకు అడ్డుతగిలాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. విపక్ష కాంగ్రెస్ దీని మీద వాయిదా తీర్మానం దాఖలు చేసి సంచార్ సాథీపై విస్తృత చర్చ కావాలని డిమాండ్ చేసింది.

3



విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గేలా ఎంవోయూలు
ఆర్టీసీకి మరో వెయ్యి ఈవీ బస్సులు
అందుకు అనుగుణంగా ఛార్జింగ్ స్టేషన్లు
గత ప్రభుత్వం తీరుతో 9వేల కోట్ల భారం
విద్యుత్ పొదుపుపై ప్రజల్లో అవగాహన
విద్యుత్ ఉత్పత్తి, పంపిణీపై సీఎం చంద్రబాబు సమీక్ష





తెలంగాణలోని రాజ్ భవన్ పేరు మారింది. రాజ్ భవన్ ను లోక్ భవన్ గా పేరు మార్చారు. అన్ని రాష్ట్రాల్లో రాజ్ భవన్‌లను లోక్ భవన్ లుగా మార్చాలని కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడంతో పేరును మార్చారు. ప్రధాన మంత్రి కార్యాలయం భవనం పేరును కేంద్రం ప్రభుత్వం మార్చింది. దశాబ్దాలుగా సౌత్ బ్లాక్ లో కొనసాగుతున్న ప్రధాన మంత్రి కార్యాలయాన్ని ఆధునీకరించి దాని పేరును సేవా తీర్థ్ గా మారుస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.

## ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరు మార్పు

సేవాతీర్థ్‌గా మారుస్తూ కేంద్రం ఉత్తర్వులు
రాజ్‌భవన్‌ల పేర్లు లోక్‌భవన్‌లుగా మార్పు

3



# విద్యుత్ ప్రాజెక్టులకు 60 రోజుల్లో కార్యరూపం

### విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా

**అమరావతి:** ఆర్టీసీకి మరో వెయ్యి ఈవీ బస్సులు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఏపీ ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో విద్యుదుత్పత్తి, పంపిణీలో వ్యయం తగ్గింపు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం

మిగతా 2 లో

## అమరావతికి రెండో విడత భూ సమీకరణ

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

02

## రోహింగ్యాలకు రెడ్ కార్పెట్ ఆహ్వానం పలకాలా?

అదృశ్యంపై కేసులో సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు

03

## ఇమ్రాన్ క్షేమం

ప్రభుత్వ అనుమతితో జైలును సందర్శించిన సోదరి



.. వివరాలు 3లో

## చంద్రబాబు అనైతిక రాజకీయాలు

మా ఎమ్మెల్సీలతో రాజీనామాల కుట్ర
మాజీమంత్రి పేర్ని నాని ఘాటు విమర్శలు



.. వివరాలు 3లో

# కేసులను బాబే ఉపసంహరించుకుంటే ఎలా

### చట్టాలను అడ్డం పెట్టుకుని దుర్వినియోగం
### చంద్రబాబు తీరుపై మండిపడ్డ బొత్స



**అమరావతి :** తమపై ఉన్న కేసులను స-ంమోటోగా ఉపసంహరించుకున్న చరిత్ర దేశంలో ఏ ముఖ్యమంత్రికీ లేదని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. కానీ చట్టాన్ని తనకు అనుకూలంగా మార్చుకుని చందరబాబు ఇలాంటి పనికి తెగించారని అన్నారు. నిజాయితీ పరుడైతే న్యాయస్థానాల నుంచి నిర్దోషిగా నిరూపించుకోవాలని, కానీ చట్టాల్లో లొసుగులు చూసుకుని కేసులు తీసేయించుకోవడం సరైంది కాదని విమర్శించారు. దీనిపై గవర్నర్, రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామని, అవసం-మైతే న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కేసులకు సంబంధించిన ఫైళ్లపై చంద్రబాబు

మిగతా 2 లో



# అమిత్ షాతో లోకేశ్ భేటీ

త్వరగా సాయం కోరిన లోకేశ్
ఏవియేషన్ సిటీపై జీఎంఆర్ అధికారులతో చర్చ
విశాఖ వద్ద ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటుపై విస్తృత చర్చ
దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధి ప్రణాళిక ఖరారు

## మొంథా తుఫాన్ నష్టంపై వివరణ

**న్యూఢిల్లీ :** మొంథా తుఫాన్ ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టాన్నే మిగిల్చింది.. ఇప్పటికే ప్రాథమిక అంచనాలపై కేంద్రానికి నివేదిక చేరగా.. ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్, హోంమంత్రి అనిత.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో సమావేశమయ్యారు. మొంథా తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో భారీ నష్టం జరిగిందని వివరించారు. ఈ నేపథ్యంలో తుపాను నష్టాలపై మంత్రి నారా లోకేష్ పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి

మిగతా 2 లో

# ధాన్యం సేకరణలో సమస్యలకు చెక్



పౌరసరఫరాల కార్యాలయంలో కంట్రోల్ రూమ్
మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

2

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ.. ట్రాన్స్‌మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకోవాలి. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంవోయూలు చేసుకోవాలి. రాష్ట్రంలో పీఎం కుసుమ్ సహా రూఫ్‌టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి. ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లో కార్యాచరణ ప్రారంభించేలా చూడాలన్నారు. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగించాలి. థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు వినియోగించాలి. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు వస్తాయి. రాష్ట్రంలో 5వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశంచేశారు. సమీక్షలో విద్యుత్ వ్యవస్థపై గత ప్రభుత్వ విధానాలు ప్రస్తావనకు వచ్చాయి. అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని గత పాలకులు అస్తవ్యస్థం చేశారని సీఎం చంద్రబాబు విమర్శించారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైకాపా ప్రభుత్వం ప్రజలపై మోపిందన్నారు. విద్యుత్ వినియోగించ కుండానే ప్రజాధనాన్ని కంపెనీలకు చెల్లించిందని చెప్పారు. ప్రభుత్వ భవనాలపై విస్తృత స్థాయిలో సౌర విద్యుత్ ప్రాజెక్టులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. . ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. గత అసమర్ధ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని అస్తవ్యస్థం చేశారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైసీపీ ప్రభుత్వం ప్రజలపై మోపింది. విద్యుత్ వినియోగించ కుండానే ప్రజా ధనాన్ని కంపెనీలకు చెల్లించిందని విమర్శించారు.



# అమిత్ షాతో లోకేశ్ భేటీ



మొదటి పేజీ తరువాయి

సమర్పించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మంత్రి లోకేష్, రాష్ట్ర హోంమంత్రి అనిత ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుపాను ప్రభావం, పునరావాస చర్యలు, నష్టపరిహారం అవసరాలపై సమగ్ర వివరాలు లోకేష్ అందించారు. తుపాను వల్ల మొత్తం రూ.6,352 కోట్ల నష్టం జరిగినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నివేదికలో పేర్కొంది. మొంథా తుపాను మొత్తం 3,109 ప్రభావిత గ్రామాల్లో ప్రభావం చూపించింది.. తుపాను తీరం దాటి సమయం: అక్టోబర్ 28 రాత్రి, కాకినాడ సమీపంలో గాలి వేగం గంటకు 100 కి.మీ వేగంతో ఉంది. అయితే, పునరావాస చర్యల్లో 1.92 లక్షల మందిని 2,471 శిబిరాలకు తరలించాం. తుఫాను అనంతరం ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున వెంటనే రూ.3,000 చొప్పున తక్షణ ఆర్థిక సాయం పంపిణీ చేసింది. అదేవిధంగా, కూలిన చెట్ల తొలగింపు, విద్యుత్ పునరుద్ధరణ, తాగునీటి సరఫరా వంటి అత్యవసర చర్యలు చేపట్టినట్లు లోకేష్ వివరించారు. అత్యవసర అవసరాల నిమిత్తం రూ.60 కోట్లు ప్రభుత్వ ఖజానా నుంచి విడుదల చేసినట్లు తెలిపారు. ఇదిలావుంటే ఢిల్లీలో ఏపీ మంత్రి లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. విమానాశ్రయాల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో అంతర్జాతీయంగా పేరున్న జీఎంఆర్ సంస్థకు చెందిన సీనియర్ అధికారులతో మంత్రి లోకేశ్ మంగళవారం భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నం వద్ద దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఎడ్యుసిటీని జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారు. విశాఖ ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధి ద్వారా విమానయాన, అంతరిక్ష, రక్షణ రంగాల.. విద్య, శిక్షణకు హబ్‌గా మారుతుంది. ఇందుకోసం ప్రత్యేక నైపుణ్యం కలిగిన అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తీసుకురానున్నారు. ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు ఉత్తరాంధ్ర ప్రాంతానికి గేమ్ ఛేంజర్‌గా మారడంతో పాటు ఏపీ ఏవియేషన్ క్లస్టర్ అభివృద్ధిని వేగవంతం చేయనుంది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అమరావతికి రెండో విడత భూ సమీకరణ

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**అమరావతి :** ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా రెండో విడత భూసమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవలి కేబినేట్‌లో ఈభూముల సేకరణకు ఆమోదించారు. ఏడు గ్రామాల్లో 16,666.57 ఎకరాల పట్టా, ఎసైన్డ్ భూమి సమీకరణ బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురంలో 1,965 ఎకరాలు, పెద్దమద్దూరులో 1,018 ఎకరాల పట్టా, యండ్రాయి గ్రామ పరిధిలో 1,879 ఎకరాల పట్టా, 46 ఎకరాల అసైన్డ్ భూమి.. కర్లపూడి లేమ్లలెలో 2,603 ఎకరాల పట్టా భూమి, 51 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరించనున్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని హరిశ్చంద్రపురంలో 1,448.09 ఎకరాల పట్టా, 2.29 ఎకరాల అసైన్డ్, పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా మరో గ్రామం కలిపి మొత్తం 7 గ్రామాల్లో 16,562.52 ఎకరాల పట్టా భూములు, 104.01 ఎకరాల అసైన్డ్‌భూముల్ని సమీకరించాలని సీఆర్డీఏ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ భూసమీకరణలో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా ఉంది.

### రాయలసీమ యూనివర్సిటీకి రూ.7.92 కోట్లు విడుదల

కర్నూలులోని రాయలసీమ యూనివర్సిటీలో అభివృద్ధి పనులకు ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.7.92 కోట్ల అదనపు నిధులు విడుదలకు ప్రభుత్వం పరిపాలనా పరమైన ఉత్తర్వులు జారీ చేసింది. రాయలసీమ యూనివర్సిటీలో భవన నిర్మాణాల చెల్లింపులకు నిధులు వెచ్చించాలని సూచించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఉన్నత విద్యాశాఖను ప్రభుత్వం ఆదేశించింది.

# ధాన్యం సేకరణలో సమస్యలకు చెక్

**అమరావతి :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం విక్రయ పద్ధతిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సివిల్ సప్లై భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ధాన్యం సేకరణ, అందుతున్న ఫిర్యాదులపై అధికారులతో సివిల్ సప్లై భవన్‌లో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 1,77,934 మంది రైతుల నుంచి 11,93,743 మెట్రిక్ టన్నుల ధాన్యం తమ ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ఇందుకు సంబంధించి ఆయా రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.2,830 కోట్లు జమ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఎటువంటి సమస్యలున్నా 1967 టోల్‌ఫ్రీ నెంబరును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెంబరు సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. రైతులు ధాన్యం రిజిస్ట్రేషన్ సమస్యలు, టోకెన్ రావడంలో ఆలస్యం, మిల్లుల్లో తూకం సమస్యలు, ఎఫ్‌టిఒ పెండింగ్, రవాణా లేదా గోనె సంచుల కొరత వంటి వాటితో పాటు ఏదైనా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోళ్లు ఆగిపోవడం వంటి సమస్యలన్నింటినీ టోల్ ఫ్రీ నెంబరుకు తెలియజేయవచ్చన్నారు. ఫోన్ చేసే ముందు రైతులు వారి ఆధార్, రిజిస్ట్రేషన్, టోకెన్ నెంబర్లు, గ్రామం పేరు, రైతు సేవా కేంద్రం వివరాలు దగ్గర ఉంచుకోవాలని మంత్రి సూచించారు. కంట్రోల్ రూమ్‌లో ఫిర్యాదును నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపుతామన్నారు. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు అధికారులు చొరవ తీసుకుంటారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై అధికారులు, మండలాల వారీ రైతులు, రైస్‌మిల్లర్లు రైతు సేవా కేంద్రాల నిర్వాహకులను ఫోన్ ద్వారా సంప్రదించి ధాన్యం కొనుగోలు సమస్యలను తెలుసుకుని వారికి సూచనలు అందిస్తారన్నారు. ఈ సమీక్షలో సివిల్ సప్లై డైరెక్టర్ ఆర్ గోవిందరావు, సివిల్ సప్లై అడ్మిన్ మేనేజరు జి శిరీష, కంట్రోల్ రూమ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# చట్టాలను అడ్డం పెట్టుకుని దుర్వినియోగం

మొదటి పేజీ తరువాయి

నంతకాలంన్యాయంనీ, అధికారాన్ని అడ్డం పెట్టుకొని కేసులు ఉపసంహరించుకున్న ఏకైక సీఎం చంద్రబాబు అని ఆరోపించారు. జగన్ హయాంలో నిర్మించిన మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడానికి పిపిపి మోడల్‌ను ప్రయోగించడం అత్యంత దుర్మార్గమని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్రంగా విమర్శించారు. ఈ మే-రకు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ప్రభుత్వం పై వరుస ఆరోపణలు చేశారు. కోవిడ్ తర్వాత పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న ఆలోచనతో మాజీ



సీఎం వైఎస్ జగన్ 17 మెడికల్ కాలేజీలను ప్రారంభించారని, అందులో ఐదు కాలేజీలు నిర్మాణం పూర్తయి రెండేళ్లుగా అడ్మిషన్లు కూడా కొనసాగుతున్నాయని ఆయన గుర్తుచేశారు. దేశంలో ఎక్కడా విద్య, వైద్యం పూర్తిగా ప్రైవేటీకరణలో లేవని, ప్రజలకు ఈ సేవలను అందించడం ప్రభుత్వాల బాధ్యతగా పేర్కొన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ పూర్తిచేసినట్లు తెలిపారు. గవర్నర్ అపాయింట్ మెంట్ లభించిన వెంటనే ఆ సంతకాలను సమర్పిస్తామని ప్రకటించారు. ఇటీవల తుఫానుతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ధాన్యం కొనుగోలు వేగంగా జరగడం లేదని బొత్స దుయ్యబట్టారు. తడిచిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పుడల్లా పంటలకు గిట్టుబాటు ధరలు ఉండవని, రైతుల వద్ద కొనుగోలు శక్తి తగ్గిపోయి జీఎస్టీ వసూళ్లు కూడా పడిపోయాయని అన్నారు. ఆరు వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మెడికల్ కాలేజీలు పూర్తి చేయడానికి ప్రభుత్వానికి మనసు రావడం లేదని, పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వడం, ఎరువులు సమకూర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. ఈ సీజన్‌లో కూడా ఎరువుల కొరత తప్పదనే పరిస్థితి కనిపిస్తోందని హెచ్చరించారు. గత 18 నెలల్లో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నా యని, గత అయిదేళ్లలో జరిగిన నేరాల కంటే ఎక్కువ నేరాలు ఈ కాలంలోనే నమోదయ్యాయని బొత్స ఆరోపించారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో అట్టడుగున ఉందని, అప్పుల్లో అగ్రస్థానంలో ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీల రాజీనామాల విషయంలో ఒత్తిళ్లు, ప్రలోభాలే కారణమని, మండలి ఛైర్మన్

తీసుకున్న నిర్ణయం సరైందని అన్నారు. 2019 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ గెలుచుకున్న స్థానాలేంటని ప్రశ్నించిన ఆయన, ‘పవన్ 15 ఏళ్లు కలిసి ఉండాలని కోరుకుంటే సరిపోదు, ప్రజలు కోరుకోవాలి‘ అన్నారు. ఈ ప్రభుత్వానికి 15 ఏళ్లు కాదు, 15 నెలలు కూడా అధికారంలో కొనసాగేందుకు హక్కు లేదని మండిపడ్డారు. వ్యవసాయం దండగ అని నమ్మే చంద్రబాబు నుంచి రైతులకు మేలు జరగదని బొత్స వ్యాఖ్యానించారు. సూట్‌బూట్ వేసుకున్న ధనవంతులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని ఆరోపించారు. వైఎస్సార్, వైఎస్ జగన్ రైతులకు పెద్దపీట వేశారని గుర్తుచేశారు.

# చంద్రబాబు అనైతిక రాజకీయాలు

**అమరావతి :** తప్పుడు రాజకీయాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని వైసీపీ నేత,మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వంపై మరోసారి పేర్ని నాని కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. చంద్రబాబు గతంలో ఒక పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను మంత్రులుగా ప్రమాణం చేయించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన అన్నారు. మనుషులను ప్రలోభాలకు గురి చేయడంలో చంద్రబాబుకు సరితూగే వ్యక్తి లేరని విమర్శించారు. కొనుగోలుదారులను సిద్ధం చేసి, బయానాలు ఇప్పించి, నేతలను రాజీనామా చేయించేందుకు ఒత్తిడి తెస్తారని ఆరోపించారు. రాజీనామా చేసిన వారిని ఆమోదించమని సంబంధిత పార్టీలు అడగాలి, కానీ ఇక్కడ పరిస్థితి రివర్స్‌గా ఉందని అన్నారు. మా పార్టీ ఎమ్మెల్సీల రాజీనామాలు కూడా చంద్రబాబు రాజకీయ అనైతిక క్రీడలో భాగమేనని పేర్ని నాని ఆరోపించారు. చంద్రబాబు చట్టాలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. గతంలో ఆరోగ్య కారణాలతో బెయిల్‌పై వచ్చారని, కానీ వెంటనే 18 గంటల ర్యాలీ నిర్వహించి, అప్పటి నుంచి ఆస్పత్రికి కూడా వెళ్లలేదని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ఉపయోగించకుండా, వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టేందుకే ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. అమరావతి అంశంపై కూడా ఆయన చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. అమరావతి విషయంలో రైతులను నట్టేట ముంచే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. గతంలో జగన్ శాసన రాజధాని ఇదేనని స్పష్టంగా చెప్పారు, కాని చంద్రబాబు మాత్రం అమరావతి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

# నకిలీ మద్యం కేసులో జోగి బ్రదర్స్‌కు 14 రోజుల రిమాండ్

**అన్నమయ్యజిల్లా :** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఇప్పటివరకు 33 మందిపై ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితులుగా చేర్చిన మాజీ మంత్రి జోగి రమేష్, జోగి రాములను పిటి వారెంట్‌పై ఎక్సైజ్ పోలీసులు తంబలపల్లి కోర్టులో హాజరుపరిచారు. ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం కేసులో నిందితులుగా నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్న వీరిద్దరినీ భారీ బందోబస్తు నడుమ తంబలపల్లి కోర్టుకు తీసుకువచ్చారు. నిందితులకు తంబలపల్లి కోర్టు జడ్జి ఉమర్ ఫరూక్ 14 రోజులు రిమాండ్ విధించారు. అనంతరం వారిని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ కేసులో ఇప్పటివరకు 29 మందిని అరెస్టు చేయగా మరో నలుగురు పరారీలో ఉన్నారు. కోర్టుకు హాజరు పరిచి బయటకు తీసుకొచ్చిన సందర్భంలో జోగి రమేష్‌ను తంబళ్లలపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, మదనపల్లి వైసిపి సమన్వయకర్త నిషార్ అహ్మద్ కలిశారు. ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.

# శ్రీశైలం టోల్‌గేట్ వద్ద రివాల్వర్ స్వాధీనం

**నంద్యాల :** శ్రీశైలం టోల్‌గేట్ వద్ద రివాల్వర్ కలకలం రేపుతోంది. దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టగా.. ఓ వ్యక్తి నుంచి 9 ఎంఎం పిస్టల్ ఒకటి బయటపడింది. దీంతో సదరు తుపాకీని స్వాధీనం చేసుకున్న పోలీసులు.. విచారణ చేపట్టారు. కాగా.. రివాల్వర్ తీసుకువచ్చిన వ్యక్తిని మధ్యప్రదేశ్ వాసిగా శ్రీశైలం ఆలయ అధికారులు గుర్తించారు. ఆ రాష్ట్రానికి చెందిన సైబర్ క్రైమ్ ఎస్ఐఅని ఆయన పోలీసులకు చెప్పుకున్నట్టు తెలుస్తోంది. అయితే.. ఈ ఘటనపై విచారణలో భాగంగా.. సదరు వ్యక్తి నుంచి రివాల్వర్ సహా ఐడెంటిటీ కార్డును స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టినట్టు శ్రీశైలం సీఐ ప్రసాదరావు పేర్కొన్నారు.

# ఐఏఎస్ అధికారి కూతురు బలవన్మరణం

## ప్రేమించి పెళ్లి చేసుకుని కట్నవేధింపులకు బలి

**గుంటూరు :** పెళ్లైన కొద్ది నెలలకే ఓ ఐఏఎస్ అధికారి కుమార్తె ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గుంటూరు జిల్లా తాడేపల్లిలో నివాసం ఉంటున్న సీనియర్ ఐఏఎస్ చిన్నరాముడు కుమార్తె మాధురి సాహితీబాయి(27) ఆదివారం రాత్రి తన గదిలోని బాత్‌రూమ్‌లో ఉరివేసుకుంది. నంద్యాల జిల్లా బేతంచర్ల మండలం బుగ్గనపల్లి తండాకు చెందిన రాజేష్‌నాయుడిని 2025 మార్చిలో ఆమె ప్రేమించి కులాంతర వివాహం చేసుకుంది. వివాహమైన మూడో నెల నుంచి భర్త తనను వేధిస్తున్నాడంటూ తల్లిదండ్రులకు ఆమె తెలియజేయగా, కుమార్తెను అక్కడి పోలీసుల సహకారంతో రెండు నెలల కిందట తాడేపల్లిలోని నివాసానికి తీసుకొచ్చారు. అప్పటి నుంచి ఆమె పుట్టింటిలోనే ఉంటోంది. ఈ నేపథ్యంలో ఆదివారం బలవన్మరణానికి పాల్పడింది. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని మృతదేహాన్ని మంగళగిరి ఎయిమ్స్‌కు తరలించారు. తల్లి లక్ష్మీబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చిన్నరాముడు మీడియాతో మాట్లాడుతూ.. ‘ఉద్యోగం ఉందని మోసం చేసి మా కుమార్తెను రాజేష్‌నాయుడు మహానందిలో రిజిస్టర్ మ్యారేజీ చేసుకున్నాడు. పెద్దల సమక్షంలో మళ్లీ పెళ్లి చేస్తామని చెప్పి అతడితో మా కుమార్తెను పంపాం. ఈ క్రమంలో ఆమెను అదనపు కట్నం తెమ్మంటూ రాజేష్ వేధింపులకు గురి చేశాడు. నీకు తానే దిక్కు, చంపేస్తానని బెదిరించేవాడు. కనీసం మాకు ఫోన్ చేయాలన్నా భర్త అనుమతి తీసుకోవాల్సి వస్తోందని, ఇక్కడ ఉండలేనని కుమార్తె చెప్పడంతో రెండు నెలల కిందట ఇంటికి తీసుకొచ్చాం. వచ్చిన నాటి నుంచి తన భర్తది నిజమైన ప్రేమ కాదని, అందుకే తీసుకెళ్లేందుకు రావడం లేదని కుమార్తె బాధపడుతూ ఉండేది. మాకు ఇలా దూరమవుతుందని అనుకోలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# పవన్ వ్యాఖ్యలను వక్రీకరించవద్దు

## జనసేన పార్టీ ప్రకటన విడుదల

**అమరావతి :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వస్తోన్న విమర్శలపై జనసేన పార్టీ స్పందించింది. రైతులతో ముచ్చటిస్తూ చెప్పిన మాటలను వక్రీకరిస్తున్నారు. ఇరు రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం దృష్ట్యా పవన్ కల్యాణ్ మాటలను వక్రీకరించవద్దని జనసేన పార్టీ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కోనసీమ జిల్లాలో దెబ్బతిన్న కొబ్బరి చెట్లను పరిశీలించేందుకు అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గోదావరి జిల్లాలు అన్నపూర్ణగా భాసిల్లుతున్నాయి. రాష్ట్రం విడిపోవడానికి కారణం వీటి పచ్చదనమే. నిత్యం పచ్చగా ఉంటుందని తెలంగాణ నాయకులంతా అంటారు. ఇప్పుడు కొబ్బరికి దిష్టి తగిలినట్లుంది అని పవన్ వ్యాఖ్యానించారు.

# పార్లమెంట్‌లో సంచార్ సాథీపై రగడ

- ప్రజల ప్రైవసీని దెబ్బతీసేదని మండిపడ్డ విపక్షం
- దీనిని వెంటనే తొలగించాలని డిమాండ్
- అవసరం లేకుంటే తొలగించవచ్చన్న సింధియా





**న్యూఢిల్లీ :** పార్లమెంట్‌లో సంచార్ సాథీపై అంశంపై ప్రస్థాయిలో చర్చ జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్, వసేన, తదితర పార్టీలు దీనిని తీవ్రంగా వి మర్శిస్తూ ది.. ప్రజల ప్రైవసీ ఉల్లంఘనే అంటూ సభా కార్యక్రమాలకు డ్డుతగిలాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ర్పడింది. విపక్ష కాంగ్రెస్ దీని మీద వాయిదా తీర్మానం ాఖలు చేసి సంచార్ సాథీపై విస్తృత చర్చ కావాలని మాండ్ చేసింది. సంచార్ సాథీ యాప్.. ఫోన్ యూజర్ల దలికల్ని, మెసేజెస్, కాల్స్ మానిటర్ చేస్తుందని తిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సీ వేణుగోపాల్ దీనిని ఇదొక డిస్టోపియన్ టూల్ అని.. ది ప్రతి భారతీయుడిని మానిటర్ చేయడమే కాకుండా.. రి ఆర్థిక హక్కులపై దాడిగా అభివర్ణించారు. దీని మలు రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. కాంగ్రెస్ ంపి రేణుక చౌదరి దీనిపై వాయిదా తీర్మానం దాఖలు శారు. మరో ఎంపిప్రియాంక చతుర్వేది మాట్లా డుతూ ది ఒక దారుణమైన పరిణామమని.. ఇది భవిష్యత్‌లో యంతృత్వానికి దారితీస్తుందన్నారు. ప్రజల గోప్యతను రిస్తుందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరిక ోష్ కూడా దీనిని తీవ్రంగా తప్పుబట్టారు. ఇ ది భుత్వంపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తుందని విమర్శిం రు. విపక్షాల ఆందోళన నేపథ్యంలో పార్లమెంటరీ ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు.. సంచార్ సాథీ యా ్‌పై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. సంచార్ సాథీ ాద చర్చకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, కానీ ఎజెండా ్రకారం సెషన్‌లో 14 బిల్లులపై ఫోకస్ పెడదామని ాచించారు. అటు, డిపార్ట్ మెంట్ ఆఫ్ టెలికామ్ కూ ా దీనిపై స్పందించింది. సంచార్ సాథీ కేవలం ప్రజల ైబర్ సెక్యూరిటీ కోసం ఉద్దేశించింది మాత్రమేనని, ఇందులో ప్రైవసీ ఉల్లంఘన లేదంది. ఈ యాప్ యూజర్ డేటా రక్షిస్తుందని తెలియజేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా కీలక ప్రకటన చేశారు. స్మార్ట్‌ఫోన్ యూజర్లు తమ మొబైల్ నుంచి సంచార్ సాథీ యాప్‌ను డిలీట్ చేసుకోవచ్చని చెప్పారు. ఆ యాప్ తప్ప నిసరి కాదని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇండియాలో స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే కంపెనీలకు ఇటీవల కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ కీలక ఆదేశాలు ఇచ్చింది. కచ్చితంగా స్మార్ట్‌ఫోన్లలో ప్రభుత్వ సంబంధిత సంచార్ సాథీ యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేసి ఉంచాలని పేర్కొన్నది. ఆ ఆదేశాలను విపక్షాలు తప్పుపడుతున్నాయి. సంచార్ సాథీ యాప్ వల్ల గోపత్యకు భంగం కలిగే అవకాశాలు ఉన్నట్లు విమ ర్శలు చెబుతున్నారు. భారత్‌లో విక్రయించే అన్ని మొబైళ్ల లో ప్రభుత్వం రూపొందించిన సైబర్ సెక్యూరిటీ యాప్ సంచార్ సాథీని డిఫాల్ట్‌గా అందించాలని కేంద్రం మొబైల్ తయారీ సంస్థలను ఆదేశించింది. దీనిపై సోమవారం రాత్రి పీఐబీ ప్రెస్‌నోట్‌ను విడుదల చేసింది. ఈ ఆదేశాల అమలుకు 90 రోజుల గడువు ఇచ్చిన కేంద్రం.. దానికి సంబంధించి 120 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ప్రెస్‌నోట్‌లో స్పష్టం చేసింది. దీనిపై విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం కేంద్రం వెనక్కి తగ్గింది. ఇది తప్పనిసరి కాదని వెల్లడించింది. ఆ యాప్‌ను డిలీట్ చేసుకోవచ్చుని చెప్పింది. అయితే దేశాన్ని నియంతృత్వం వైపు తీసుకెళ్తున్నారని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకాగాంధీ దుయ్యబట్టారు. ఫోన్లపై నిఘానో, సంచార్ సాథీ యాప్ విషయమో కాదు.. అన్ని అంశాల్లో వారి వైఖరి అలాగే ఉందని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇ ది పెగాసస్ ప్లస్‌ప్లస్. బిగ్ బ్రదర్ మన ఫోన్‌ను, మొత్తం మ ఓన ప్రైవేటు జీవితాన్ని స్వాధీనం చేసుకుంటాడని కాం ఓగ్రెస్ నేత కార్తి చిదంబరం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే విపక్షాలు పార్లమెంట్ సమావేశాలకు అంతరాయం సృష్టించొద్దని, అన్ని అంశాలపైనా చర్చిం చేందుకు సిద్ధమని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఆ విమర్శలను తోసిపుచ్చారు. క మ్యూ ఓనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పందించారు. ఆ యాప్‌ను వాడాలనుకోకపోతే.. మొబైల్ ఫోన్ వినియోగదారులు దానిని తొలగించే ఆప్షన్ ఉ ందని వెల్లడించారు. మీరు దానిని కొనసాగించాలని అనుకుంటే.. మీ ఫోన్‌లో ఉంచుకోవచ్చు. డిలీట్ చేయాల నుకుంటే చేసేయొచ్చు. మీరు ఫోన్ కొనుగోలు చేసినప్పుడు ఎన్నో యాప్‌లు ముందుగానే ఇన్‌స్టాల్ అయి ఉంటాయి. అవి వద్దనుకుంటే తొలగించుకుంటాం కదా. ఇది యూజ ర్ల రక్షణకు సంబంధించిన అంశం. ఇందులో తప్పనిసరి ఏమీ లేదు. మీరు రిజిస్టర్ కాకపోతే.. అది అచేతనంగా ఉండిపోతుంది. డిలీట్ చేసుకోవచ్చు. అయితే మోసం నుంచి తమను తాము రక్షించుకోవడానికి ఒక యాప్ ఉ ందని ప్రతిఒక్కరికీ తెలియదు. కాబట్టి ఆ సమాచారాన్ని వెల్లడి చేయడం ప్రభుత్వ బాధ్యత' అని మంత్రి వెల్లడించారు. ఫోన్ తయారీదారులకు ఆదేశాలు జారీ చేయడం వెనకగల కారణం ఇదేనన్న ఉద్దేశంలో సమాధానం ఇచ్చారు.

# జైలులో ఇమ్రాన్ ఖాన్ క్షేమం

**ప్రభుత్వ అనుమతితో జైలును సందర్శించిన సోదరి**



**లాహోర్ :** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ ృతిచెందారంటూ వచ్చిన వదంతులకు ఎట్టకేలకు తెరపడింది. యన జైల్లో సురక్షితంగానే ఉన్నారని సోదరి ఉజ్మా ఖానుమ్ ెలిపారు. అయితే, మానసికంగా వేధిస్తున్నట్లు ఆరోపించారు. ్రమాన్‌ను కలిసేందుకు అనుమతించా లంటూ పెద్ద ఎత్తున ందోళనలు చెలరేగిన విషయం తెలిసిందే. దీంతో ఉజ్మాతో ాటు ఓ లాయర్ ఆయన్ని కలిసేందుకు జైలు అధికారులు ంగళవారం అనుమతించారు. కొన్నిరోజులుగా ఇమ్రాన్ మ- ణించారంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వదంతులు ్యాపించిన విషయం తెలిసిందే. వీటన్నింటినీ అక్కడి ప్రభుత్వం ండించింది. అయినప్పటికీ.. ఆయన్ని చూపించాలని, ఆరోగ్య రిస్థితిపై వివరాలు వెల్లడించాలని మద్దతుదారులు డిమాండ్ చేశారు. ఇమ్రాన్‌ను కలిసేందుకు నుమతించాలని కుటుంబ సభ్యులు కోరారు. అందుకు జైలు అధికారులు మంగళవారం వరకూ ిరాకరిస్తూ వచ్చారు. దీంతో ఇమ్రాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ందోళనలు చేపట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఇమ్రాన్‌ను కలిసేందుకు అధికారులు నుమతించారు.

# 50 రోజుల్లో 2వేల మంత్రాల పఠనం

**కాశీ కుర్రాడు వేదమూర్తికి మోడీ ప్రశంసలు**




**న్యూఢిల్లీ :** 19 ఏళ్ల పండితుడు వేదమూర్తి దేవవ్రత్ మహేశ్ రేఖీపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. దండక్రమ పారాయణాన్ని పూర్తి చేసిన క్రమంలో ఆ కుర్రాడిని ప్రధాని మెచ్చుకున్నారు. శుక్ల యజుర్వేదంలోని మధ్యాంధినిలో ఉన్న సుమారు 2000 మంత్రాలను ఆ యువకుడు పారాయణం చేశారు. వరుసగా 50 రోజుల్లో ఆ మంత్రాలను అతను వల్లించాడు. ఇదో గొప్ప ఘనత అని ప్రధాని మోదీ తన ప్రశంసలో పేర్కొన్నారు. రాబోయే తరాలు ఈ అద్భుత ఘనతను గుర్తుంచుకుంటాయని అన్నారు. భారతీయ సంస్కృతి పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఆ కుర్రాడు సాధించిన ఘనతను గర్విస్తారన్నారు. ఎటువంటి అవరోధాలు లేకుండా శుక్ల యుజుర్వేదంలోని 2 వేల మంత్రాలను ఆ యువకుడు పఠించినట్లు చెప్పారు. కాశీ నియోజకవర్గానికి చెందిన ఆ కుర్రాడు ఆ పవిత్ర పట్టణంలో అసాధారణ ఫీట్‌ను సాధించడం పట్ల సంతోషంగా ఉందని ప్రధాని న్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో మోదీ మెసేజ్ చేశారు. ఆ కుర్రాడికి సపోర్టు ఇచ్చిన కుటుంబసభ్యులకు, ండితులుకు, సంస్థలకు ప్రధాని థ్యాంక్స్ తెలిపారు. మరో వైపు హర్యానాలోని జాజర్‌లో ఉన్న సిద్ధ ాబా పాల్‌నాథ్ ఆశ్రమాన్ని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సందర్శించారు. ప్రాణ ప్రతిష్ట, ఆత్మ ండార కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. సనాతన సంస్కృతి, మానవ పరిణామ క్రమంలో దాని భావాన్ని ఆయన తన ప్రసంగంలో తెలిపారు.

# సేవాతీర్థ్‌గా ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్

**రాజ్‌భవన్‌ల పేర్లు లోక్‌భవన్‌లుగా మార్పు**

**న్యూఢిల్లీ :** తెలంగాణలోని రాజ్ భవన్ పేరు మారింది. రాజ్ భవన్ ను లోక్ భవన్ గా పేరు మార్చారు. అన్ని రాష్ట్రాల్లో రాజ్ భవన్‌లను లోక్ భవన్ లుగా మార్చాలని కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడంతో పేరును మార్చారు. ప్రధాన మంత్రి కార్యాలయం భవనం పేరును కేంద్రం ప్రభుత్వం మార్చింది. దశాబ్దాలుగా సౌత్ బ్లాక్ లో కొనసాగుతున్న ప్రధాన మంత్రి కార్యాలయాన్ని ఆధునీకరించి దాని పేరును సేవా తీర్థ్ గా మారుస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే గవర్నర్ల అధికారిక నివాసం రాజ్ భవన్ ను లోక్ భవన్ గా మార్చాలని కేంద్రం సూచించిన సంగతి తెలిసిందే.. ఈ మేరకు పశ్చిమబెంగాల్,తమిళనాడు, గుజరాత్, అస్సాం, కేరళ, త్రిపుర, ఒడిశా రాజ్ భవన్ లను లోక్ భవన్ లుగా మార్చారు. ఇపుడు తెలంగాణ రాజ్ భవన్ పేరు మారింది.

# ఓటర్ల జాబితా సవరణపై చర్చకు అంగీకారం

**8న వందేమాతరం.. 9న ఎన్నికల సంస్కరణలపై చర్చ**

**స్పీకర్ సమక్షంలో అఖిలపక్ష భేటీలో విపక్షాల అంగీకారం**

**న్యూఢిల్లీ :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై చర్చకు కేంద్రం అంగీకరించింది. అయితే ప్రత్యేకంగా 'సర్'పై కాకుండా ఎన్నికల సంస్కరణలు అనే విస్తృత అంశాన్ని సభ ముందు ఉంచనుంది. ఈ మేరకు స్పీకర్ ఓం బిర్లా మంగళవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో కేంద్రం, విపక్షాల మధ్య అవగాహన కుదిరింది. ఆ ప్రకారం డిసెంబర్ 8న వందేమాతరం పై, 9న ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చ జరుగనున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. 'లోక్‌సభ స్పీకర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నందున దానిపై డిసెంబర్ 8 తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి చర్చ జరపాలని సమావేశం నిర్ణయించింది. అలాగే డిసెంబర్ 9 తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఎన్నికల సంస్కరణలపై చర్చ మొదలవుతుంది' అని కిరణ్ రిజిజు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. కాగా, అఖిలపక్ష సమావేశానంతరం మీడియాతో కాంగ్రెస్ విప్ కె.సురేష్ మాట్లాడుతూ, ఎస్ఆర్ఐ అంశంపై చర్చించాలని విపక్షాలు కోరాయని, ఎస్ఐఆర్‌ను కూడా జతచేసి ఎన్నికల సంస్కరణలపై విస్తృత చర్చకు సమావేశం నిర్ణయించిందని తెలిపారు. సభలో 10 గంటల చొప్పున రెండు డిబేట్లకు సమయం కేటాయించారని, అవసరమైతే సమయం మరింత పొడిగించే అవకాశం ఉంటుందని చెప్పారు.

# రోహింగ్యాలకు రెడ్ కార్పెట్ ఆహ్వానం పలకాలా?

**అదృశ్యంపై కేసులో సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు**




**న్యూఢిల్లీ :** రోహింగ్యా శరణార్థులను వెనకేసుకుని వచ్చేలా పిటిషన్ దాఖలు చేయడంపై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. రోహింగ్యాల అదృశ్యంపై దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్ విచారణ సందర్భంగా.. సుప్రీంకోర్టుకీలక వ్యాఖ్యలు చేసింది. దేశంలోకి అక్రమంగా ప్రవేశించే వారికి.. న్యాయస్థానం అసాధారణ రక్షణలు కల్పించాలా అని ప్రశ్నించింది. రోహింగ్యాలు అదృశ్యమవుతున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం మంగ ళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా 'వారికి రెడ్‌కార్పెట్ వేసి.. ఆహ్వానించాలని మీరు కోరుకుంటున్నారా' అని పిటిషనర్‌ను సూటిగా ప్రశ్నించింది. రోహింగ్యాలు సొరంగ మార్గాల ద్వారా భారత్‌లోకి వచ్చి.. ఆహారం, ఆశ్రయం వంటి హక్కులను డిమాండ్ చేస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. 'ఉత్తర భారతదేశంలో మనకు చాలా సున్నితమైన సరిహద్దు ఉంది. చొరబాటుదారులు చట్టవిరుద్ధంగా ప్రవేశిస్తే.. వారిని ఇక్కడ ఉంచాల్సిన బాధ్యత మనకు ఉందా?' అని వ్యాఖ్యానించింది.

# దేశంలో 811 మందికి ఒక వైద్యుడు

**రాజ్యసభకు తెలిపిన నడ్డా**

**న్యూఢిల్లీ :** దేశంలో వైద్యులు-జనాభానిష్పత్తి 1:811 అని కేంద్రం పార్లమెంటుకు మంగళవారం తెలిపింది. సభ్యులు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆరోగ్యమంత్రి రాజ్యసభలో సమర్పించిన లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. అల్లోపతి మరియు ఆయుష్ (ఆయుర్వేదం, యోగా, ప్రకృతి వైద్యం,యునాని, సిద్ధ మరియు హోమియోపతి)ల్లో 80శాతం నమోదిత వైద్యులు అందుబాటులో ఉన్నారని ఊహిస్తే, దేశంలో వైద్యులు-జనాభా నిష్పత్తి 1:811గా అంచనా వేయబడిందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశంలో 13,88,185 మంది నమోదిత అల్లోపతి వైద్యులు ఉన్నారని, ఆయుష్ వైద్య విధానంలో 7,51,768మంది రిజిస్టర్డ్ ప్రాక్టిషనర్లు ఉన్నారని కేంద్ర ఆరోగ్యమంత్రి జె.పి.నడ్డా తెలిపారు.దేశంలో మెడికల్ కాలేజీలు, అండర్ గ్రాడ్యుయేట్ (యుజి), పిజి వైద్య సీట్లు గణనీయంగా పెరిగాయని అన్నారు. 2014 నుండి మెడికల్ కాలేజీల సంఖ్య 387 నుండి 818కి, యుజి సీట్లు 51,348 నుండి 1,28,875కి, పిజిసీట్లు 31,185 నుండి 82,059కి పెరిగాయని అన్నారు.

# మరింత దిగజారిన రూపాయి మారకం

**న్యూఢిల్లీ :** రూపాయి విలువ మరింతగా దిగజారింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ రూ.90 వద్ద రికార్డు కనిష్టానికి పడిపోవడం మదుపర్లను కలవరపెట్టింది. దీంతో సూచీలకు వరుసగా రెండో రోజు కూడా నష్టాలు తప్పలేదు. రోజంతా సూచీలు నష్టాల బాటలోనే సాగాయి. సోమవారం విదేశీ మదుపర్లు రూ.1, 171 కోట్ల విలువైన షేర్లను అమ్మేయడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తమయ్యారు. అలాగే ఆర్బీఐ వడ్డీ రేట్ల కోత ఇప్పట్లో ఉ ండదనే అంచనాలు, అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం సూచీలను వెనక్కి లాగాయి. దీంతో ఈ రోజు సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతో రోజును ముగించాయి..గత సెషన్ ముగింపు (85, 6416)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 300 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత పెరిగాయి. నెగెటివ్ వార్తల కారణంగా చివర్లో అమ్మకాలు పెరగడంతో సెన్సెక్స్ భారీగా నష్టపోయింది. చివరకు సెన్సెక్స్ 503 పాయింట్ల నష్టంతో 85, 138 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 143 పాయింట్ల నష్టంతో 26, 032 వద్ద స్థిరపడింది. ÷న్సెక్స్‌లో ఆసియన్ పెయింట్స్, హిటాచీ ఎనర్జీ, మదర్సన్, వోడాఫోన్ ఐడియా, ÷-లగెన్‌మార్క్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. ఇండియన్ బ్యాంక్, నవుమా హెల్త్‌కేర్, ఎన్‌బీసీసీ, జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, అదానీ ఎనర్జీ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 132 పాయింట్లు నష్టపోయింది. బ్యాంక్ నిఫ్టీ 407 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.87గా ఉంది.

# గంజాయి డాన్ కామాక్షమ్మకు చెక్

**ఆమె ఐదు ఇళ్లను నేలమట్టం చేసిన జనం**

**నెల్లూరు :** నెల్లూరులో సీపీఎం నేత హత్య కేసులో ప్రధాన నిందితురాలు, గంజాయి మాఫియా లేడి డాన్ కామాక్షమ్మకు చెందిన ఐదు ఇళ్లను మంగళవారం స్థానికులు నేలమట్టం చేశారు. నేరస్తులను పెంచి పోషించడంతోపాటు గంజాయి మాఫియా నడుపుతూ.. కామాక్షమ్మ తమను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేసిందని ఈ సందర్భంగా స్థానికులు మండిపడ్డారు. తమ పిల్లలకు గంజాయి అలవాటు చేసి.. వారి జీవితాలతో చెలగాటం ఆడిందని వారు వాపోయారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిపై ఆమె అనుచరులు తీవ్రంగా దాడి చేయడమే కాకుండా హత్యాయత్నాలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచలయ్య హత్య కేసులో కామాక్షమ్మతోపాటు ఇతర నిందితులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.స్థానిక ఆర్డీటీ కాలనీలో కూల్చివేసిన ఇళ్లలో కామాక్షమ్మ తన తల్లి సోదరులతో నివాసం ఉంటుంది. ఈ కాలనీలోని నివాసాలను కేంద్రంగా చేసుకుని ఆమె పలు అరాచకాలకు పాల్పడిందని స్థానికులు వివరించారు. సీపీఎం నేత పెంచలయ్య హత్య కేసులో ప్రధాన నిందితులంతా కామాక్షమ్మతోపాటు ఆమె అనుచరులేనని స్థానికులు వివరిస్తున్నారు. కొన్ని ఏళ్లుగా కామాక్షమ్మతోపాటు ఆమె అనుచరులు ఇక్కడే ఉంటూ.. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా వీరంతా.. యువతకు గంజాయి అలవాటు చేసి తమ నేర సామ్రాజ్యాన్ని విస్తరించారని పేర్కొన్నారు. నేపథ్యంలో కామాక్షమ్మ, ఆమె మరిదితోపాటు పలువురు అనుచరులపై వివిధ నేరాల కింద పోలీసులు కేసులు నమోదు చేశారని స్థానికులు వివరించారు. ఎన్నో ఏళ్లుగా ఆమె చేస్తున్న అరాచకాలు భరిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల ఆమెను పోలీసులు అరెస్ట్ చేశారు. దాంతో స్థానికులతోపాటు సీపీఎం నేతల ఆగ్రహం ఒక్కసారిగా కట్టలు తెంచుకుంది. దాంతో కామాక్షమ్మతోపాటు అమె బంధువులు, అనుచరుల నివాసాలను స్థానికులు కూలగొట్టారు

# సిపిఎం కార్యకర్త పెంచలయ్య హత్యపై ఆగ్రహం

**ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నెల్లూరు బంద్**




**నెల్లూరు :** ప్రజానాట్యమండలి నెల్లూరు రూరల్ కార్యదర్శి, సిపిఎం కార్యకర్త పెంచలయ్య హత్యను నిరసిస్తూ నెల్లూరు నగరంలో సిపిఎం, అనుబంధ సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం బంద్ ప్రశాంతంగా సాగింది. స్థానిక గాంధీ బొమ్మ వద్ద గంజాయి డ్రగ్స్, మహమ్మారి దిష్టిబొమ్మను సిపిఎం నేతలు కార్యకర్తలు దహనం చేశారు. గంజాయిని తరిమికొట్టాలని ఈ సందర్భంగా వారి పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలో పలు స్కూల్స్ యాజమాన్యాలు స్వచ్ఛందంగా సెలవు ప్రకటించాయి. సిపిఎం పిలుపు మేరకు జరుగుతున్న ఈ బంద్‌కు వైసిపి, టిడిపి, సిపిఐ, సిపిఐ ఎంఎల్, సిపిఎంఎల్ న్యూడ్రెమొక్రసీ, బిఎస్పి, ఇసికె, ఎంఆర్‌పిఎస్‌తో పాటు దళిత సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. నెల్లూరులో స్థానిక గాంధీబొమ్మ నుంచి విఆర్‌సి, మద్రాసు బస్టాండ్ మీదుగా ఆర్‌టిసి వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహించారు. బంద్ లో సిపిఎం ,సిపిఐ, సిపిఎంఎల్ ,న్యూ డెమొక్రసీ, తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు. వైసిపి, టిడిపి నాయకులు పాల్గొనకుండా మద్దతు ప్రకటించారు. సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసుని అరెస్ట్ చేసి, వెంటనే విడుదల చేశారు. స్కూల్లు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు మూసివేశారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



సంపాదకీయం

# పార్లమెంటులో విపక్షం రచ్చ రాజకీయం!

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఊహించినట్లుగానే వాయిదాలతో మొదలయ్యాయి గతానికి భిన్నాంగా సమావేశాలు ప్రారంభం కాలేదు. గతంలోనూ ఇలాగే వాయిదాల మీద వాయిదాలు పడుతూ..మధ్యమధ్యలో ప్రభుత్వం తనకు కావాల్సిన ఎజెండాను పూర్తి కానిచ్చుకుని, నిరవధికంగా వాయిదా వేస్తూ వస్తోంది. ఇదే తంతు గత కొన్నేళ్లుగా చూస్తున్నాం. గొడవ చేయడం, తాము పట్టిన అంశంపైనే చర్చించాలని విపక్షం పట్టుబట్టడం.. ప్రభుత్వం ససేమిరా అనడం..వాయిదా పడడం కూడా గత సమావేశాల్లో చూశాం. ఇప్పుడు కూడా అందుకు భిన్నంగా ఏమీ జరగడం లేదు. విపక్షాలు ఇదే పెద్ద విజయంగా భావిస్తున్నాయి. కోరుకున్న అంశంపై ఎలా చర్చించాలో తెలియని వారంతా పార్లమెంటులో ఎంపిలుగా ఉన్నారు. ఏ రూల్ కింద కోరితే చర్చకు వస్తుందో అందరికీ తెలుసు. కానీ రూల్ బ్రేక్ చేసి, పట్టుబట్టి చర్చించాలని కోరుకోవడం దుర్మార్గం. పార్లమెంటులో ప్రజల సమస్యలపై చర్చించడం ద్వారా ప్రతిపక్షం ప్రధాన బాధ్యతను తీసుకోవాలి. కానీ గత దశాబ్దకాలంగా అలాంటి సంప్రదాయం తుంగలో తొక్కారు. గొడవ చేయడం విపక్షం వంతయితే..వాయిదా వేయడం ప్రభుత్వం విధానంగా మారింది. ఈ క్రమంలో సోమవారం ప్రారంభమైప పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలిరోజే వాయిదాతో మొదలయ్యాయి. పార్లమెంటు కార్యకలాపాలను శాంతియుతంగా ముందుకు తీసుకెళ్లకుండా మొండిగా వ్యవహరించడంలో ఇరుపక్షాలు తమవంతు పాత్రను సమర్థంగా నిర్వహించాయి. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పక్రియపై అత్యవసర చర్చ జరపాలని, ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం, దానిని తిరస్కరించడం ద్వారా విలువైన పార్లమెంట్ సమయం తొలిరోజు, మలిరోజు ఢిల్లీ కాలుష్యంలో కలిసి పోయా యి. సర్ ద్వారా నకిలీ, చనిపోయిన వారి ఓట్లను తొలగిస్తే విపక్షా లకు అభ్యంతరం ఎందుకన్నది మొదట చర్చించాలి. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారు ఇక్కడ ఓటు ఎలా పొందారన్నది రెండో ప్రశ్న. ఈ రెండింటికీ విపక్షాల వద్ద సమాధానం లేదు. ఒక రాజ్యంగా సంస్థ ఎన్నికల సంఘం చేపట్టిన ప్రక్రియను అడ్డుకో వడం రాజ్యాంగాన్ని వ్యతిరేకించడమే అవుతుంది. రాజ్యాంగ బుక్‌ను పట్టుకుని ఊరేగుతున్న రాహుల్, ఆయన అనుచరగణానికి ఇది కూడా తెలియకపోవడం మూర్ఖత్వంగానే చూడాలి. రాజ్యాంగ ప్రసాదించిన హక్కుల గురించి మాట్లాడుతున్న రాహుల్ పరివారం దీనిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలి. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని తక్కువ చేసి మాట్లాడడం, వారు చేసే ప్రక్రియలను అడ్డుకోవడం రాజ్యాంగ రక్షణ అవుతుందా అన్నది రాహుల్ చెప్పాలి. ఓట్ల తొలగింపు ప్రక్రియలో ఎవరి ఓటయినా గల్లంతయితే నిలదీయాలి. ఇప్పటికే సుప్రీం గడప దొక్కిన రాహుల్ ఒక్క ఓటుపైనా అఫిడవిట్ దాఖలు చేసి ఆధారాలు చూపలేక పోయారు. బీహార్‌లో ఓటమి అన్నది రాహుల్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. ఇవన్నీ కూడా తెలిసి చేస్తున్నవే తప్ప మరోటి కాదు. ఇందులో ప్రజలపై వారికి ఎలాంటి ప్రేమా లేదు. కేవలం అధికార దాహంతో చేస్తున్నవే. అలా కానట్లయితే పార్టమెంటులో చర్చకు నోటీస్ ఇచ్చి, తగిన సమయంలో చర్చించవచ్చు. కానీ అలా చేయ డం లేదంటే.. రచ్చ చేయడం వారి లక్ష్యంగా కనిపిస్తోంది. ఇటీవల చనిపోయిన వారి ఆధార్ నంబర్లు దాదాపు 2కోట్లను ఉడాయ్ రద్దు చేసింది. అంటే అది తప్పుచేసినట్లుగా భావించాలా? చనిపో యిన వారి ఓట్లు, ఊరుమారిన వారి ఓట్లు, అక్రమంగా దేశంలో ఓటర్లుగా నమోదైన విదేశీయుల ఓట్లను అలాగే ఉంచుమంటారా అన్నది రాహుల చెప్పాలి. నిజానికి అధికారంలోకి రావడమే లక్ష్యంగా రాహుల్ చేస్తున్న యాగీలో భాగమే ఈ ఓటు రచ్చ. ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను పక్కన పెట్టి తొలిరోజే పార్లమెంటరీ సాంప్రదాయాలను ప్రతిపక్షాలు తుంగలో తొక్కాయి. ఫలితంగా లోక్‌సభ వరుసగా రెండ్రోజులు పూర్తిగా స్తంభించిపోయింది. రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ఇది ఇలాగే కొనసాగుతుంది తప్ప కొత్తగా వీరినుంచి ఆశించడా నికి ఏమీ ఉండదు. ఎందుకంటే..ఎస్ఐఆర్‌పై పార్లమెంటు దద్దరిల్లింది. ప్రతిపక్షాల ఆందోళనతో లోక్‌సభలో వాయిదాల పర్వం నడిచింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీ సాం..అని చెప్పుకోవడానికి తప్ప మరోటి కాదు. అందుకే తొలిరో జే.. ఎస్ఐఆర్‌పై చర్చించాలని పట్టుపడుతూ ప్రతిపక్ష సభ్యులు సభా వేదిక వద్దకు దూసుకెళ్లారు. ఇలా వారు అధికారంలో ఉ న్నప్పుడు బిజెపి కూడా చేసిన తతంగమే. ఇది కూడా తమ పోరాటంగా వారు భావిస్తున్నారు. పార్లమెంటు ను స్తంభింప చేయ డం అన్నది ఓ విజయంగా భావిస్తున్నారు. సర్‌పై ఎలాగూ ప్రభు త్వం వెంటనే చర్చకు అనుమతించదు. ఎందుకంటే వాయిదా తీర్మానం అన్నది కొంపలు మునిగే సమయంలో మాత్రమే అనుమతిస్తారు. అందుకే విపక్షాలు ఇచ్చిన తీరర్మానాన్ని స్పీకర్ ఓంబిర్లా తిరస్కరించడంతో వేదిక వద్దనే ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఎస్ఐఆర్ ను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దంటూ నినదించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలపై స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ అన్ని అంశాలపై చర్చకు సిద్ధమే నని స్పష్టం చేశారు. ప్రజలు మిమ్మల్ని పార్లమెంట్‌కు పంపింది. నినాదాలు, ఆందోళనలు చేయడానికి కాదని స్పష్టం చేశారు.. ఇలా రెండోరోజూ ఇదే సీన్ రిపీట్ అయ్యింది. గతంలో ఆదానీ విసయంలో కూడా ఇలాగే చేశారు. పార్లమెంట్‌ను స్తంభింప చేయడం విజయమనుకుంటే ప్రజలకు జవాబు చెప్పాలి. పార్లమెంట్ అన్నది ప్రజల సొత్తు. కవలం 20,30 మంది ఎంపిలది కాదని గుర్తించాలి. ప్రతిపక్షాలు ఎస్ఐఆర్ అం శంపై అత్యవసర చర్చకు డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల డిమాండ్‌ను పరిశీలిస్తున్నామని, అత్యవసర చర్చ సాధ్యం కాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. అయినా ఆందోళన చేస్తున్నారంటే రాజకీయం తప్ప మరోటి కాదు. ఇలాంటి విపక్షాల వల్లనే పార్లమెంటులో ఏ సమస్యా చర్చకు రావడం లేదు. ప్రభుత్వం కూడా ఇదే కోరుకుంటోంది. చర్చలు జరిగితే వారి వ్యవహారం కూడా బయట పడుతుంది. అయితే చర్చల కోసం సక్రమమైన పద్ధతిలో విపక్షాలు వ్యూహాత్మకంగా వ్యవహరించనంత కాలం రచ్చ సాగుతూనే ఉంటుంది.



కంచర్ల అచ్యుత్ రావు
ఎడిటర్

# ఓ మనిషీ..తిరిగి-చూడు..!

(జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం)

ఏవి తల్లీ నిరుడు కురిసిన
హిమసమూహములు..
పసిడి రెక్కలు విసిరి కాలం
పారిపోయిన జాడలేవీ..?

పచ్చని పైరులు..
అందమైన పరిసరాలు..
ఆహ్లాదం నింపే పూలు..
చుట్టూరా సొగసులు..
ఉప్పొంగే మనసులు..

ఇవన్నీ కాలుష్యం చిందే
విషానికి హరించుకుపోయి..
ఎటు చూసినా
ఈసురోమనే పరిసరాలు..
తెగిపోయిన సరాలు...
కుళ్ళిపోయిన నరాలు..
ఎండిపోతున్న నదీనదాలు!

చెట్టుకు చేతబడి చేసి మొక్కను
మొక్కుబడిగ మార్చేసి..
ప్రకృతి మొత్తాన్ని పరిమార్చేసి
వనాలను మోడులుగా
పొలాలను బీడులుగా
మిగిల్చేసి
ఇప్పుడేడిస్తే ఏం లాభం?
విపత్తు ముంచుకొచ్చాక
మొలిచేనా విత్తనం..
హరించేసినాక
చిగురించేనా హరితం..!?

నిన్ను మోస్తూ..అన్నీ ఇస్తూ
నీ పాపాలను భరిస్తూ..
నువ్వు పెట్టే
హింసలను సహిస్తూ
ఇన్నాళ్లూ.. ఇన్నేళ్ళూ
రోదించింది తల్లి భూమి..
నీకు వినిపించ లేదా ఏమి..?
కట్ట తెగింది.గుండె పగిలింది..
ఇది నువ్వు,నేను మనందరం
చేసిన తప్పు..
కొనితెచ్చుకున్న ముప్పు..
పాపం పండినట్టే..
ఆయువు మూడినట్టే..!
మండుతోంది భూగోళం..
ఎండుతోంది పాతాళం..
చినుకు రాలదు
చిగురు మొలవదు..
ఆరుగాలాలు పోయె
ఎండాకాలమె మిగిలె..
క్రతువులు చేస్తే
రుతువులు మారేనా..
చెరువులు నిండేనా?
అంతా వృధా..వృధా..
చేతులు కాలినాక
పట్టేందుకు ఆకులు
సైతం మిగలని కాలం...
కలికాలం..ఆకలికాలం..
తరుముకొస్తున్న ప్రళయం..
ముంచుకొస్తోంది విలయం..
ఎగసిపడుతున్న
వెచ్చటి ద్రవం
ఇదే కదా విధ్వంసక
ఉపద్రవం..
అంతానికి ఇదే సంకేతం
పిశాచాల విజయకేతనం..
విరక్తిగా భూదేవి హాసం..
కసిగా మృత్యుదేవత
వికటాట్టహాసం..!!
కాలుష్య భూతం కోరల్లో
నువ్వూ నేనూ..
ప్రకృతే వికృతై
పిశాచి ఆకృతి దాలిస్తే
ఆ తప్పు ఎవరిది..
నిస్సందేహంగా నీదే..
ఆ ప్రకృతిని కబళిస్తున్నది
నీ నీడే..!

నువ్వు చేస్తున్న తప్పు
నీకు తెలియడం లేదు..
అది నిన్ను కాల్చేస్తున్న
విషయం ఎరుక
కావడం లేదెందుకో...
క్షణానికో మొక్క..
పూటకో చెట్టు..
నీ కాంక్షకు బలైపోతుంటే..
నీ చుట్టూ కాలుష్యం
కమ్మేస్తుంటే..
ముంచుకొస్తున్న విపత్తును
తెలుసుకోక నువ్వే
నిర్మించుకుంటున్న
ఆకాశ హర్మ్యాలపై కూర్చుని
నువ్వు చేస్తున్నది
విజయదరహాసం కాదోయి..
కాలుష్యభూతం
వికటాట్టహాసం..
ఇప్పటికిప్పుడు
నువ్వు కళ్ళు తెరవవులే..
తెరిచేపాటికి నీచుట్టూ
రోగాల పుట్టలు..
శవాల గుట్టలే..!

ఎలిశెట్టి సురేష్ కుమార్
9948546286
7995666286

# కర్నాటకలో బ్రేక్‌ఫాస్ట్ రాజకీయాలు

- డికె ఇంటికి వచ్చి అల్పాహారం చేసిన సిద్దు
- అధిష్టానం కోరుకుంటే డీకే సీఎం అవుతారని కామెంట్



**బెంగళూరు, డిసెంబర్ 2:** కర్ణాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ఈ ఊహాగానాల వేళ బ్రేక్‌ఫాస్ట్ రాజకీయాలు తెరపైకి వచ్చాయి. సీఎం మార్పుపై జరుగుతున్న ప్రచారం వేళ రెండు రోజుల క్రితం సీఎం సిద్ధరామయ్య నివాసానికి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వెళ్లిన విషయం తెలిసిందే. తాజాగా ఇప్పుడు డీకే ఇంటికి సీఎం సిద్ధూ బ్రేక్‌ఫాస్ట్‌కు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన ఇంటికి వచ్చిన సీఎంకు డీకే ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరూ కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. బ్రేక్‌ఫాస్ట్ మీట్‌లో పలు అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది కర్ణాటకలో సీఎం సీటుపై రగడ కొనసాగుతున్న వేళ.. మరోసారి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. మంగళవారం ఉదయం ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నివాసానికి సీఎం సిద్ధరామయ్య వెళ్లారు. అనంతరం డీకే శివకుమార్‌కు సీఎం పదవిపై సిద్ధరామయ్య మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.అధిష్ఠానం ఎప్పుడు ఆదేశిస్తే.. అప్పుడే డీకే సీఎం అవుతారన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలే పార్టీ ప్రధాన లక్ష్యమని ఇరువురు నేతలు పేర్కొన్నారు. అల్పాహారం అనంతరం డీకేతో అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, రైతుల సమస్యలు సహా పలు ఇతర విషయాలపైనా చర్చించినట్లు సిద్ధరామయ్య తెలిపారు. ఈ విషయాల్లో చర్చలు జరపడానికి పార్టీ హైకమాండ్ పిలిస్తే తాము ఇద్దరం దిల్లీకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వంలోని నేతలంతా ఐక్యంగా ఉన్నామని.. రాష్ట్రాభివృద్ధి కోసం కలిసి పని చేస్తున్నామన్నారు. 2028 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. డిసెంబర్ 8న కాంగ్రెస్ ఎంపీల సమావేశం నిర్వహించడానికి ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇటీవల డీకే శివకుమార్ సిద్ధరామయ్య నివాసానికి వెళ్లి.. అల్పాహారం చేసిన విషయం తెలిసిందే. అనంతరం ఇరువురు మీడియాతో మాట్లాడుతూ.. నాయకత్వ మార్పుపై కొద్ది రోజులుగా అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. ఇందులో భాగంగానే నేడు మరోసారి భేటీ అయ్యారు.

# ప్రమాద కేసు దర్యాప్తులో విస్తుపోయే నిజం

**బీమా సొమ్ము కోసం అన్నను చంపిన తమ్ముడు**

**కరీంనగర్, డిసెంబర్ 2:** జరిగిన ఓ రోడ్డు ప్రమాదంపై దర్యాప్తు చేసిన పోలీసులకు అది హత్యగా తేలింది. ఈ ఘటన కరీంనగర్ జిల్లాలో జరిగింది. బీమా సొమ్ము కోసం ఓ వ్యక్తి.. సొంత అన్నను దారుణంగా హత్య చేసిన ఘటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగింది. టిప్పర్‌తో ఢీకొట్టి చంపి.. ప్రమాదంగా చిత్రీకరించాడు. మూడ్రోజుల క్రితం జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. నవంబరు 29న రామడుగు మండల కేంద్రానికి చెందిన మామిడి వెంకటేశ్ (39) టిప్పర్ ఢీకొని మృతి చెందినట్టు పోలీసులకు సమాచారం అందింది. శనివారం రాత్రి మట్టి తరలిస్తున్న టిప్పర్ బ్రేక్ డౌన్ కాగా.. వెంకటేశ్ టిప్పర్ ముందు భాగంలో మరమ్మతు చేస్తున్నాడు. ఇది గమనించని మృతుడి తమ్ముడు నరేష్.. టిప్పర్ స్టార్ట్ చేసి ముందుకు నడిపించాడు. వెంకటేశ్‌పై నుంచి టిప్పర్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు' అని మృతుడి తండ్రి నర్సయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు నిందితుడి వ్యవహార శైలిపై అనుమానం రావడంతో మరింత లోతుగా విచారణ జరిపారు. వెంకటేశ్ హత్యకు కుట్ర ప్రణాళికను నిందితులు ఫోన్‌లో వీడియో తీశారు. ఆ వీడియో దొరకడంతో అసలు విషయం వెలుగు చూసింది. ఈ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. మృతుడు వెంకటేశ్ పేరుతో రెండు నెలల్లోనే 10 కంపెనీలలో రూ.4.14 కోట్ల విలువైన బీమా పాలసీలు నరేశ్ తీసుకున్నట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. బీమా సొమ్ము కోసమే ఈ హత్య జరిగినట్టు పోలీసులు తేల్చారు.

# అమరావతికి రెండో విడత భూ సమీకరణ

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**అమరావతి, డిసెంబర్ 2:** ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా రెండో విడత భూసమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవలి కేబినెట్‌లో ఈభూముల సేకరణకు ఆమోదించారు. ఏడు గ్రామాల్లో 16,666.57 ఎకరాల పట్టా, ఎసైన్డ్ భూమి సమీకరణ బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురంలో 1,965 ఎకరాలు, పెద్దమద్దూరులో 1,018 ఎకరాల పట్టా, యండ్రాయి గ్రామ పరిధిలో 1,879 ఎకరాల పట్టా, 46 ఎకరాల అసైన్డ్ భూమి.. కర్లపూడి లేమ్లలెలో 2,603 ఎకరాల పట్టా భూమి, 51 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరించనున్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని హరిశ్చంద్రపురంలో 1,448.09 ఎకరాల పట్టా, 2.29 ఎకరాల అసైన్డ్, పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా మరో గ్రామం కలిపి మొత్తం 7 గ్రామాల్లో 16,562.52 ఎకరాల పట్టా భూములు, 104.01 ఎకరాల అసైన్డ్‌భూముల్ని సమీకరించాలని సీఆర్డీఏ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ భూసమీకరణలో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా ఉంది.

# నకిలీ మద్యం కేసులో జోగి బ్రదర్స్‌కు 14 రోజుల రిమాండ్

అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 2: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఇప్పటివరకు 33 మందిపై ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితులుగా చేర్చిన మాజీ మంత్రి జోగి రమేష్, జోగి రాములను పిటి వారెంట్‌పై ఎక్సైజ్ పోలీసులు తంబలపల్లి కోర్టులో హాజరుపరిచారు. ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం కేసులో నిందితులుగా నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్న వీరిద్దరినీ భారీ బందోబస్తు నడుమ తంబలపల్లి కోర్టుకు తీసుకువచ్చారు. నిందితులకు తంబలపల్లి కోర్టు జడ్జి ఉమర్ ఫరూక్ 14 రోజులు రిమాండ్ విధించారు. అనంతరం వారిని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ కేసులో ఇప్పటివరకు 29 మందిని అరెస్టు చేయగా మరో నలుగురు పరారీలో ఉన్నారు. కోర్టుకు హాజరు పరిచి బయటకు తీసుకొచ్చిన సందర్భంలో జోగి రమేష్‌ను తంబళ్లలపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, మదనపల్లి వైసిపి సమన్వయకర్త నిషార్ అహ్మద్ కలిశారు. ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.

# అఖండ-2 టిక్కెట్ ధరల పెంపు

ఎపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**అమరావతి,డిసెంబర్ 2:** బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'అఖండ2: తాండవం' అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ ఈనెల 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'అఖండ2' టికెట్ ధరలను పెంచుకునేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.సింగిల్ స్క్రీన్‌లో రూ.75, మల్టీప్లెక్స్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి) ధర పెంచుకునేందుకు వెసులుబాటు కల్పించింది. డిసెంబరు 4న రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్యలో ప్రీమియర్‌కు కూడా అనుమతి లభించింది. ఈ టికెట్ ధరను రూ.600గా (జీఎస్టీతో కలిపి) నిర్ణయించారు. రోజుకు ఐదు షోలతో పాటు, పెంచిన ధరలు విడుదల తేదీ నుంచి 10 రోజుల పాటు అమల్లో ఉంటాయి.

----------

# జనరల్ కోచ్‌లలోనూ దిండ్లు..బెడ్ షీట్లు

చైన్నై రైల్వే డివిజన్‌లో జనవరి నుంచి అమలు

చెన్నై,డిసెంబర్ 2(ఆర్ఎన్ఎ): రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్.. రైల్వే ప్రయాణికుల కోసం కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చింది రైల్వే శాఖ. ఇప్పటివరకు ఏసీ కోచ్ లలో మాత్రమే అందుబాటులో ఉన్న బెడ్ షీట్లు, పిల్లోస్ సౌకర్యం.. ఇప్పుడు నాన్ ఏసీ స్లీపర్ కోచ్ లలో కూడా అందుబాటులోకి రానుంది. తొలిసారి దక్షిణ రైల్వే పరిధిలోని చైన్నై రైల్వే డివిజన్ బెడ్ షీట్లు, పిల్లోస్ ను అందిస్తోంది. ఈ సౌకర్యాన్ని ఆన్ డిమాండ్ ఆన్ పేమెంట్ మోడ్ లలో పొందవచ్చు. ప్రయాణికులకు మెరుగైన సేవలందిచే క్రమంలో దక్షిణ రైల్వే చెన్నై డివిజన్ నాన్ ఏసీ కోచ్ లలో స్లీపర్ క్లాస్ ప్రయాణికులకు జనవరి 1 నుంచి దిండ్లు, బెడ్ షీట్లు అందించనున్నట్లు ప్రకటించింది. ఎంపిక చేసిన పది రైళ్లలో మూడేళ్ల పాటు ఈ కొత్త సౌకర్యాలను అమలు చేస్తారు. గతంలో ఎసి కోచ్ లలో మాత్రమే ఈ సౌకర్యం ఉండేది. వర్షాకాలం, శీతాకాలంలో రిలాక్స్డ్ , పరిశుభ్రమైన ప్రయాణాన్ని ప్రయాణికులకు అందించడమే లక్ష్యంగా రైల్వే శాఖ పనిచేస్తోంది. దీంతో ప్రయాణీకులకు సుదూర ప్రయాణం మరింత సౌకర్యవంతంగా ఉండనుంది. దుప్పట్లు, దిండ్ల నిర్వహణ పంపిణీని ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగిస్తారు. సేకరణ, యాంత్రిక వాషింగ్, ప్యాకింగ్, లోడింగ్, పంపిణీ ,నిల్వ - సేవా వ్యవధి అంతటా పరిశుభ్రత,సరఫరా చేయాల్సి ఉంటుంది. సుమారు రూ.28.27 లక్షల వార్షిక లైసెన్స్ ఫీజులో ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగిస్తారు. దిండుతో కూడిన కవర్ ను రూ.30 కి, బెడ్ షీట్ కు రూ.20కి రెంట్ చెల్లించి తీసుకోవచ్చు. రెండూ కావాలంటే రూ.50 లకు చెల్లించాల్సి ఉంటుంది. జనవరి 1 నుంచి మొత్తం పది రైళ్లలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. రాబోయే రోజుల్లో దేశ వ్యాప్తంగా అన్ని జోన్లలో ఈ సౌకర్యాన్ని అమలు చేసే అవకాశం ఉంది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
బుధవారం 3 డిసెంబర్ 2025




### సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాల్లో మరుగు దొడ్ల

# నిర్మాణం వేగవంతం చెయ్యాలి

**- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**అనకాపల్లి, డిసెంబర్ 02 (మనసు లో మాట)..** జిల్లా లో అన్ని సాంఘిక, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలు మరియు అంగన్వాడీ కేంద్రాల్లో మరుగు దొడ్ల నిర్మాణం వేగవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ జిల్లా గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్యం కార్యనిర్వాహక ఇంజనీర్ అనిల్ కుమార్ కు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో జల జీవన్ మిషన్ పనులను సక్రమంగా అమలు చేయాలని, క్రమం తప్పకుండ తాగునీటి పరీక్షలు, ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్ తప్పనిసరిగా జరగాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్యం కార్యనిర్వాహక ఇంజనీర్ జె. అనిల్ కుమార్, డీఈ ఎ. సావిత్రి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాల డీఈ లు, ఏ ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

### అనారోగ్యానికి గురైన పేదలకు

# ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం

**- అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ**

**అనకాపల్లి, డిసెంబర్ 2 (మనసు లో మాట):** అనారోగ్యానికి గురైన పేదలకు సిఎం సహయ నిధి ఒక వరం లాంటిదని మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. అనకాపల్లి రింగ్ రోడ్డు లోని జనసేన పార్టీ కార్యాలయం లో మంగళవారం 81 వ వార్డు కి చెందిన బొడ్డేడ ఆదిబాబు కి 4,97,000 రూపాయల ముఖ్యమంత్రి సహయ నిధి చెక్కును ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సంధర్భంగా శాసనసభ్యులు రామకృష్ణ మాట్లాడుతూ సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్న ఘనత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లదేనని అన్నారు. వారిరువురి చొరవతో పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేయడం జరుగుతుందన్నారు. ఎంతో మంది ఆపరేషన్లు చేయించుకోలేని నిరుపేదలకు, ఖరీదైన వైద్యం పొందలేని రోగులకు కొండంత అండగా, అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదలను ఆదుకోవడం కోసమే సీఎం సహాయ నిధి అని అన్నారు. ఈ 16 నెలల కాలంలో అనకాపల్లి నియోజకవర్గం లో వందల మందికి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ సహాయం కొనసాగుతుందని తెలియజేశారు. కాగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అందించిన సహకారానికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థాన ఛైర్మెన్ పీలా నాగశ్రీను, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ పాల్గొన్నారు.





## డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో 64మందికి జరిమాన, ఇద్దరికి జైలుశిక్ష

**విజయనగరం (మనసులోమాట) డిసెంబర్ 2:** పట్టణంలో ఇటీవల చేపట్టిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన 66మందిలో ఇద్దరికి జైలుశిక్ష, 64మందికి రూ.10వేలు జరిమాన విధిస్తూ ఫస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి ఎం. ఎస్. హెచ్. ఆర్. తేజ చక్రవర్తి డిసెంబరు 1న తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ రహదారి ప్రమాదాలను నియంత్రించుటలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్న వాహనదారులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఇందులో భాగంగా ఎప్పటికప్పుడు జిల్లాలో ఆకస్మికంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నామన్నారు. పట్టణంలో ఇటీవల విజయనగరం ట్రాఫిక్ సిఐ సిహెచ్. సూరినాయుడు ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి, మద్యం సేవించి వాహనాలు నడిపిన 66 మంది పై కేసులు నమోదు చేసారన్నారు. పట్టుబడిన 66మందిని తదుపరి చర్యల నిమిత్తం విజయనగరం ఫస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపర్చగా నిందితుల్లో 64మందికి రూ.10వేలు చొప్పున జరిమాన రూ.6,40,000/-లు, ఒకరికి రెండు రోజులు జైలుశిక్ష, మరొకరికి ఐదు రోజులు జైలుశిక్ష విధించా రని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. వాహనదారులందరూ రహదారి ప్రమాదాల నియంత్రణకు రహదారి భద్రత ప్రమాణాలు పాటించాలని, పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రతీ ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, వాహనాలకు సంబంధించి ఇన్సూరెన్సు, లైసెన్సు, వాహన రిజిస్ట్రేషను పత్రాలు సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలని ప్రజలను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కోరారు.

### యలమంచిలి నియోజకవర్గాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే

# కొనసాగించాలని కోరుతూ పోరుబాట

**అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బొడ్డెడ ప్రసాద్**



**మునగపాక, డిసెంబర్ 2, మనసులో మాట..** ఎలమంచిలి నియోజకవర్గాన్ని నక్కపల్లి రెవెన్యూ డివిజన్లో కలుపుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పునరాలోచన చేసుకోవాలని లేని యెడల వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ప్రజా మద్దతుతో ఆందోళన చేపడతామని అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం వైయస్ఆర్సీపీ సమన్వయకర్త బొడ్డేడప్రసాద్ హెచ్చరించారు. నక్కపల్లి రెవిన్యూ డివిజన్ కు మేము వ్యతిరేకం కాదు యలమంచిలి నియోజకవర్గాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ కొనసాగించాలి. మునగపాక, అచ్యుతాపురం మండలాలు అనకాపల్లి రెవెన్యూ డివిజన్ అతిసమీపంలోనే ఉండటం వల్ల ప్రజలకు పరిపాలన సౌలభ్యం ఏర్పడి ఎన్నో పనులు చేసుకుంటున్నామని, సుమారు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న నక్కపల్లి రెవిన్యూ డివిజన్ లో కలపడం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణం పునరాలోచన చేసి యధావిధిగా అనకాపల్లి రెవెన్యూ డివిజన్లోనే కొనసాగే లాగా నిర్ణయం తీసుకోవాలని, లేనియెడల దశలవారీగా ఉద్యమం చేపట్టి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని ప్రసాద్ హెచ్చరించారు. అన్ని వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా గతంలో ఏ విధంగా అయితే యలమంచిలి నియోజకవర్గాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో కొనసాగించారో... అదేవిధంగా యలమంచిలి నియోజకవర్గాన్ని నక్కపల్లి రెవిన్యూ డివిజన్లో కలపవద్దని కోరుతూ ప్రెస్ మీట్ ద్వారా డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి సభ్యులు పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, జిల్లా వైఎస్ఆర్సిపి కార్యదర్శి దాసరి అప్పారావు, మునగపాక సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఆడారి కాశి బాబు, ఎంపీటీసీ సభ్యుడు మద్దాల వీరు నాయుడు, నరాలశెట్టి సూర్యనారాయణ, బొద్దపు శ్రీరామ్మూర్తి, కాండ్రేగుల జగన్, ఇళ్ల నాగేశ్వరరావు, పెంటకోట హరే రామ, దొడ్డి బుజ్జి, రాజాన బుజ్జిబాబు, పలువురు వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

### మునగపాక గ్రామీణ యువజన మందిరం కు

# బొడ్డేడ ప్రసాద్ రూ. లక్ష ఆర్థిక సహాయం

**విరాళం అందజేస్తున్న అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్**



**మునగపాక, నవంబర్ 2, మనసులో మాట..** రాష్ట్రంలోనే ఎంతో పేరు ప్రఖ్యాతలు గడించి ప్రతి ఏటా నాటిక నాటకోత్సవాలు నిర్వహిస్తూ ప్రసిద్ధి చెందిన దేవాలయంగా భావిస్తున్న గ్రంథాలయ అభివృద్ధికి అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం వైయస్సార్సీపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ గ్రామీణ యువజన మందిరం అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ యువజన మందిరం అధ్యక్షులు ఆడారి శ్రీకాంత్, మాజీ అధ్యక్షులు ఆడారి గంగ మహేష్, స్థానిక జడ్పిటిసి సభ్యులు పెంటకోట స్వామి సత్యనారాయణ మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఆడారి కాశిబాబు, ఆడారి రాంబాబు, మల్ల రామ జోగి, ఆడారి లక్ష్మణరావు పలువురు పాల్గొన్నారు.



## 10 మద్యం బాటిల్ స్వాధీనం

## ఒక వ్యక్తి అరెస్టు

**చీడికాడ, డిసెంబర్ 2, (మనసులో మాట)..** మండలంలో కోణం గ్రామంలో అక్రమంగా మద్యం తరలిస్తున్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు వివరాల్లోకి వెళ్తే మండలంలో కోణం గ్రామానికి చెందిన పిల్లా జగదీష్ అక్రమంగా పది మద్యం బాటిల్ తీసుకెళుతున్నంగా పట్టుకున్నామని ఎస్ఐ సతీష్ తెలిపారు మద్యం బాటిలును స్వాధీనం చేసుకుని జగదీష్ ను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు

### పాయకరావుపేట పోలీస్ స్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన

# జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**పాయకరావుపేట డిసెంబర్ 2 మనసులో మాట.** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ మంగళవారం పాయకరావుపేట పోలీస్ స్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ సిబ్బంది స్థానికంగా ఉండాలని 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పి. శ్రీనివాసరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అప్పన్న, ఎస్. ఐ పురుషోత్తం, ఏ.ఎస్.ఐ నాయుడు బాబు, ఏ. ఎస్.ఐ గోవింద్, హెడ్ కానిస్టేబుల్ కిరణ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





### విశ్వకర్మ పథకాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

**- చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు**

**చోడవరం , డిసెంబర్ 02 (మనసులో మాట) :** యువత కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకాన్ని సమర్ధవంతంగా వినియోగించుకొని నైపుణ్యాన్ని తద్వారా జీవనోపాధి మెరుగుపరచు కోవాలని చోడవరం శాసనసభ్యులు కె.ఎస్.ఎన్.ఎస్.రాజు కోరారు . మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో అనకాపల్లి జిల్లా వివిధ మండలాల నుంచి హాజరైన విశ్వకర్మ లబ్ధిదారులకు ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ సాంప్రదాయ చేతివృత్తులు ఇతర కార్మికులు చిన్న వ్యాపారుల వ్యవస్థాపక సామర్ధ్యాన్ని పెంపుచేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయన్నారు. విశాఖ ఎంఎస్ఎంఈ ఫెసిలిటేషన్ ఆఫీసు అనకాపల్లి జిల్లా పరిశ్రమల కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సత్యనారాయణ డిఎస్డివో గోవింద పోస్టల్ శాఖ నుంచి జ్యోతి, సిఎస్సి జగదీష్ , పీఎం విశ్వకర్మ అధ్యక్షుడు దిమిలి రాజేష్ , మణికుమార్, ఆర్క్ డిఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### గాజువాక నియోజవర్గం లో జరుగుతున్న అభివృద్ధి పనులపై

# ఎమ్మెల్యే జివిఎంసి అధికారులతో సమీక్ష

**శంకుస్థాపన చేసిన ప్రతీ పని త్వరగా పూర్తి అవ్వాలి**



**గాజువాక (మనసులోమాట)డిసెంబర్ 2..** గాజువాక టీడీపీ క్యాంపు ఆఫీస్ నందు జీవీఎంసీ అధికారులతో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు సమీక్షా సమావేశం నిర్వహించారు.. కూటమి ప్రభుత్వం నియోజకవర్గంలో వున్న అన్ని ప్రధాన రహదారులు మరమ్మత్తులకు చేసిన శంకుస్థాపన పనులను వెంటనే ప్రారంభించాలని అన్నారు. రహదారుల విస్తరణలో భూములు కోల్పోయిన వారికి తక్షణమే టీడీఆర్ లను మంజూరు చేయాలనీ ఆదేశించారు. కూర్మన్నపాలెం దువ్వాడ ప్రధాన రహదారి పనులు, బీసీ రోడ్డు నుండి పెదగంట్యాడ సర్వీస్ రోడ్డు వరకు, గంగవరం ప్రధాన రహదారుల పనులు త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఏడాది క్రితం వంటిల్లు వద్ద శంకుస్థాపన చేసిన పనులు ఇప్పటికి పూర్తికాకపోవడం తో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఓల్డ్ గాజువాక ని గోల్డ్ గాజువాకగా మార్చడమే నా లక్ష్యం అని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. సమావేశంలో జోనల్ కమీషనర్ శేషాద్రి, ఈఈ రాయల్ బాబు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకట రావు, డీ ఈ నారాయణ రావు, ఏఈ శివ, నియోజకవర్గం సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్, 87వ వార్డు కార్పొరేటర్ బోండా జగన్ పాల్గొన్నారు.

### ఘనంగా అనకాపల్లి లో ప్రముఖ బంగారు వ్యాపార సంస్థ

# పి.ఎం.జె జువెలరీస్ బ్రాంచ్ ప్రారంభం



**అనకాపల్లి, డిసెంబర్ 2 (మనసు లో మాట):** అనకాపల్లి పట్టణం మెయిన్ రోడ్ లో దక్షిణ భారతదేశం లో అత్యంత అదరణపొంది అభరణ ల బ్రాండ్ లలో ఒకటైన ప్రముఖ బంగారం వ్యాపార సంస్థ పి.ఎం.జె జువెలరీస్ బ్రాంచ్ ఘనంగా ప్రారంభమైంది. ముందు గా ముఖ్యఅతిథిలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, అనకాపల్లి నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరవై ఏళ్ళ సుదీర్ఘ చరిత్రతో నైపుణ్యత కల్గిన పి.ఎం.జే జువెలర్స్ అనకాపల్లి వినియోదారు లకు అందుబాటులో ఉండే విధంగా అభరణలతో బ్రాంచ్ పెట్టినందుకు యాజమాన్యానికి, మేనేజర్స్, స్టాఫ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.ఎం.జే జువెలర్స్ స్టేట్ హెడ్ హైదర్ ఆలీ, క్లస్టర్ హెడ్ జి. ఆనంద్, ప్రముఖ సంఘ సేవకులు పెంటకోట సుబ్రహ్మణ్యం, డాక్టర్ బుద్ధ శేషు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## వైసిపి నాయకుడు ఆనందరావు కుటుంబాన్ని పరామర్శించిన ధర్మశ్రీ

**అచ్చుతాపురం, డిసెంబర్ 2 మనసులో మాట :** పూడిమడక ఎస్సీ కాలనీలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవిడి ఆనందరావు (53) సోమవారం అకస్మాత్తుగా గుండెనొప్పి రావడంతో విశాఖపట్నంలోని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన కు భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తెకు ఇటీవలే టీచర్ ఉద్యోగం వచ్చింది. ఇద్దరూ కుమార్తె లు డిగ్రీ చదువుతున్నారు. ఆనందరావు మరణంతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఎలమంచిలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పూడిమడక ఎస్సీ కాలనీలోని వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి, అవసరమైన అన్ని విధాలా సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాసుపల్లి పద్మావతి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చోడిపల్లి అప్పారావు, కో-ఆప్షన్ ఎంపీటీసీ చేపల శ్రీరాములు, ఉమ్మడి జగన్, పూడిమడక వైఎస్సార్‌సీపీ యూత్ అధ్యక్షుడు మేరుగు రాజేష్, కోవిరి మహేష్ "తదితర పార్టీ శ్రేణులు పాల్గొని కుటుంబాన్ని పరామర్శించారు.

## మునగపాక కు సాంబారు దివ్యశ్రీ బ్రౌన్ బెల్ట్ విభాగంలో
# బంగారు పతకం





**మునగపాక, డిసెంబర్ 2,మనసులో మాట..** నవంబర్ 28, 29, 30 తేదీలలో గాజువాక ఇండోర్ స్టేడియంలో జరిగిన చాంపియన్ నేషనల్ ఇన్విటేషన్ ఛాంపియన్షిప్లో అనకాపల్లి జిల్లాకు చెందిన కొందరు విద్యార్థులు పథకాలు సాధించారు. మునగపాక గ్రామానికి చెందిన సాంబార్ దివ్యశ్రీ బ్రౌన్ బెల్ట్ విభాగంలో ఫైటింగ్ లో బంగారు పతకం సాధించింది. కాంద్రేగుల శతన్ కాటా కాంస్య పతకం. జి రాజేష్ బంగారు పతకం. కె హర్షవర్ధన్ ఐసాల సాయి సిల్వర్ పథకాలు సాధించారు. వీరిని నిజి స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ పి ఎం డి నాయుడు మరియు కరాటే శివఅభినందించారు.

## తెలుగు ఫిలిమ్ ఫెస్టివేల్ కు ఎంపి కైనా
# మా ఊరి వెంకన్న చిత్రం
### చిత్ర నిర్మాత శ్రీ వెలవలపల్లి కోటేశ్వర శర్మ



**మునగపాక, డిసెంబర్ 2, మనసులో మాట...** దర్శకరత్న దాసరి నారాయణరావు గారి జయంతి సందర్భంగా డిసెంబర్ 12,13,14 వ తేదీలలో నిర్వహించే తెలుగు ఫిలిం ఫెస్టివల్‌కి ఎంపిక అవడం తో పాటు ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రం గా ఎప్పికైన మా ఊరి వెంకన్న చిత్రం యజ్ఞ శ్రీ బ్యానర్ పై వి.కోటేశ్వర శర్మ నిర్మాత గా డా. కోరుకొండ గోపి కృష్ణ దర్శకత్వంలో ఇటీవల విడుదల అయినా ఈ చిత్రం అందరి అభిమానం తో పాటు తెలుగు ఫిలిమ్ ఫెస్టివల్సి కి ఎంపిక అవ్వడం తో పాటు బెస్ట్ డాక్యుమెంట్రీ కేటగరీ లో అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని చిత్ర బృందం తెలియజేయడం తో పాటు అందరికీ శ్రీ వెలవలపల్లి కోటేశ్వర శర్మకృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# విశ్వశాంతి కోసం చేస్తున్న చండీయాగం...4వ రోజు

**- అన్నమాచార్యులవారి 12వ తరం వారసులు**
**- తిరుమల, తిరుపతి దేవస్థానం శ్రీవారి నిత్య సుప్రభాత సేవ, ఏకాంత సేవ సంకీర్తన ఆచార్యులు , శ్రీవారి నిత్య కళ్యాణ మహోత్సవ కన్యాదాతలు... తాళ్లపాక హరి నారాయణ చార్యులుచే ప్రవచన కార్యక్రమం..**
**- సాయంత్రం హనుమత్ వ్రతం సింధూర పూజ, కుంకుమ పూజ**





**అనకాపల్లి రూరల్ డిసెంబర్ 2 మనసులో మాట..** లోక కళ్యాణార్థమై నవాహ్నిక దీక్షతో శివ పంచాయతన పూర్వక శత చండీయాగ మహోత్సవం నాల్గవ రోజు సుప్రభాత సేవతో ప్రారంభమైంది. అనంతరం యాగ ప్రారంభానికి ముందు రాష్ట్ర అర్చక ఎగ్జామినర్ రెజేటీ శ్రీ రామా చార్యుల వేదమంత్రాల మధ్య రేజేటి చక్రవర్తి,కన్నబాబు,మారుతి ఆధ్వర్యం లోరుద్రాభిషేకాలు దంపతులు తో నిర్వహించారు.. అనంతరం తాళ్లపాక అన్నమాచార్యుల వారి 12వ తరం వారసులు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి నిత్య సుప్రభాత సేవ, ఏకాంత సేవ సంకీర్తన ఆచార్యులు శ్రీవారి నిత్య కళ్యాణ మహోత్సవ కన్యాదాతలు తాళ్లపాక హరినామాచార్యులు ప్రత్యేక అతిథిగా యాగశాలకు విచ్చేసారు. వారిని రేజేటి రామాచార్యుల ఆధ్వర్యంలో కన్నబాబు చక్రవర్తి మారుతీలు మేళ తాళాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి యాగశాలకు తీసుకువచ్చారు. యాగశాల, యాగ నిర్వహణ అక్కడ జరిగిన కార్యక్రమాలు చూసి తన ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఆయన భక్తులతో ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం హనుమత్ వ్రతం,సింధూర పూజ కుంకుమ పూజ జరిపారు చండి యాగశాలను మాజీమంత్రి దాడి వీరభద్రరావు సందర్శించారు. వారికి యాగ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. దాడి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చండి ఉపాసకులు, వేద పండితులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ



**గాజువాక (మనసులోమాట)డిసెంబర్ 2...** గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉదయం స్నాక్స్ పంపిణి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) పాల్గొని స్నాక్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు మంచి విద్య, క్రీడల పట్ల నైపుణ్యత కనపరచినవరికి ఆదరణ మరియు ఆహారం అందించడంలో శ్రద్ధ చూపిస్తుందని అందులో భాగంగా ఉదయం పిల్లలకు వారంలో మూడు రోజులు స్నాక్స్ అందిస్తారని ఇంత మంచి ఆలోచన ఆనందకరమైనది అని కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతుందని అన్నారు. అనంతరం క్రీడలలో ప్రతిభ చూపినవారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కోగంటి లెనిన్ బాబు, కాంద్రేగుల శ్రీనివాస నాయుడు, జాన్ రమేష్, పోతల కృష్ణ, అప్పలనాయుడు, ఆదినారాయణ, దాలయ్య, ఏటీఎన్ మూర్తి, సుందర్ సునీల్, హెచ్ఎం , ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల్లో సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మేలు




**చోడవరం, డిసెంబర్ 02(మనసులో మాట) :** గ్రామాల్లో జాతీయ సేవా పథకం ద్వారా సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా విద్యార్థులకు మేలు చేకూరుతుందని, ఇది భవిష్యత్తులో సేవాభావం పెంపొందిస్తుందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.కిరణ్ కుమార్ అన్నారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఒకటవ యూనిట్ విద్యార్థులచే గాంధీగ్రామం పంచాయితీ లో వారం రోజుల స్పెషల్ క్యాంప్ మంగళవారం ప్రారంభించారు. ఈ నెల 8వ తేదీ వరకు నిర్వహించనున్న సేవా క్యాంప్ ప్రారంభ కార్యక్రమం సర్పంచ్ గాడి అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి క్యాంప్ లు విద్యార్థులలో సేవాగుణంతో పాటు మానవతా దృక్పథాన్ని పెంపు చేసి వ్యక్తిత్వ వికాసం మెరుగు పరుస్తుందన్నారు. రిటైర్డ్ లెక్చరర్ ఎన్.దేవుడు ముఖ్య అతిథిగా హాజరై గీతలో పేర్కొన్నట్లు సేవాభావం అలవరచుకోవాలని వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఐ.వి.వి సత్యవతి, ఎన్ఎస్ఎస్ పీవోలు రత్న భారతి, డి.మాల్యాద్రి, బి.పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే విజేతలకు అభినందనలు



గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 2.. గాజువాక అమరావతి పార్కులో యూనివర్సల్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు శరత్ ఆద్వర్యంలో కరాటే క్రీడాకారుల అభినందన సభ జరిగింది. ముఖ్య అతిథిగా బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ మరియు గాజువాక ఇంచార్జ్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబరు నెల 28 నుండి 30వ తేదీ వరకు గాజువాక ఆర్.జి.ఐ స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ ,సర్టిఫికేట్లు ,టీషర్ట్ లు అందజేసి అభినందించామని తెలిపారు. ప్రతి రోజూ కరాటే నేర్చుకోవడం ద్వారా ఆత్మ రక్షణతో పాటు ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుందని అన్నారు. క్రీడా కోటాలో ఉన్నత విద్యలో మరియు గవర్నమెంటు ఉద్యోగాలలో చేరడానికి అవకాశం ఉంటుందని అన్నారు. గత పదిహేను సంవత్సరాలుగా పలువురు క్రీడాకారులకు జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశం కల్పించిన సీనియర్ కోచ్ శరత్ కుమార్ ని అభినందించారు. కార్యక్రమంలో అమరావతి పార్కు అధ్యక్షులు వెంకటరావు, సీనియర్ కోచ్లు శ్రీహరి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### డంపింగ్ యార్డును తలపిస్తున్న
# ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణం
### పట్టించుకోని అధికారులు - దుర్వాసనతో విద్యార్థుల ఆవేదన



**హుకుంపేట నవంబర్ 2 (మనసులో మాట)..** మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరిసరాలు డంపింగ్ యార్డులను తలపించే స్థితికి చేరుకున్నాయి. పాఠశాల చుట్టూ పేరుకుపోయిన చెత్త కుప్పల నుంచి వచ్చే తీవ్రమైన దుర్వాసనతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ అనారోగ్యకర వాతావరణంలో విద్యపై ఏకాగ్రత కోల్పోయి చదువుపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి, విద్యార్థుల్లో సృజనాత్మకత, విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తుండగా, మరోవైపు ఈ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల వాతావరణం మాత్రం విద్యార్థులకు అనుకూలంగా కనిపించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థులు చదువులో రాణించాలంటే ముందుగా వారి పరిసరాలు శుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ ఇక్కడ మాత్రం చెత్తతో నిండిపోయిన పాఠశాల ప్రాంగణం ఆరోగ్యపరమైన సమస్యలకు దారితీసేలా మారుతోంది.

ఇంతటి దుర్వాసన ఉన్నప్పటికీ పాఠశాల సిబ్బంది, విద్యాశాఖ పర్యవేక్షణ సిబ్బంది, పంచాయతీ అధికారులు, అలాగే ప్రజాప్రతినిధులు ఎవరూ కూడా దీనిపై పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదన్న విమర్శలు వెలువెడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు 'ఎవరికి వారు యమునా తీరే' అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల పరిసరాల్లో ఉన్న చెత్తను తొలగించి, పరిశుభ్రత చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మార్పు ఎంత త్వరగా వస్తే, విద్యార్థులు అంత త్వరగా నిర్భయంగా చదువుపై దృష్టి సారించే అవకాశం ఏర్పడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. కావున సంబంధిత అధికారులు తక్షణం చొరవ తీసుకుని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.



## 12 పి. ఆర్.సి కమిషన్ నియమించి, తక్షణమే 30 శాతం ఐ. అర్ ప్రకటించాలి..
### - ఎస్.టి.యు

**చీడికాడ, డిసెంబర్ 2, (మనసులో మాట)..** 12 వ పి ఆర్ సి కమిషన్ ను వెంటనే నియమించి 30 శాతం ఐ ఆర్ ప్రకటించాలనీ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిల చెల్లింపుపై రాష్ట్ర ప్రభుత్వం రోడ్ మ్యాప్ ప్రకటించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కె పరదేశి డిమాండ్ చేశారు. ఎస్.టి.యు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మండలం లో చేపట్టారు . ఈ సందర్భంగా పరదేశి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలం పూర్తి అయిందని ఏ ఒక్క సమస్యపై స్పష్ట మైన హామీ ఇవ్వడం లేదన్నారు., ఒక సానుకూల వాతావరణంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఈ దశలో చర్చలకు సంఘాలను పిలిచి సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు. 10 వ తరగతి 100 రోజుల ప్రణాళికలో భాగంగా సెలవు రోజులు మినహాయించాలని డిమాండ్ చేశారు. ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నిర్వహించాలని సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని గతంలో ఇచ్చిన జీవో నెంబర్ 51 కట్టుబడి ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ రామిరెడ్డి మాట్లాడుతూ అసెస్మెంట్ పుస్తకాలు, సిలబస్ కు సంబంధం లేకుండా ప్రశ్నాపత్రాల రూపకల్పన, ఉమ్మడి సర్వీస్ రూల్స్ పరిష్కారానికి చొరవ చూపే సమయం ఆసన్నమైందని, నెలవారి పదోన్నతులు, హై స్కూల్ ప్లస్ లో ఖాళీల భర్తీ చేయడం,, వివిధ అనారోగ్య ప్రమాదాల కారణాలతో మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు సత్వరం చేపట్టడానికి వీలుగా నిబంధనలను సవరించాలని, పాఠశాల సమయాన్ని ఉపాధ్యాయుడికి పూర్తిగా బోధనా అభ్యసన ప్రక్రియలకు పరిమితం చేయాలని, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులందరికీ మెమో 57 ప్రకారం పాత పెన్షన్ విధానంలోకి తీసుకువచ్చేలా గౌరవ ముఖ్యమంత్రితో చర్చించి సత్వర న్యాయం చేసేలా జోక్యం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఐ వి రామిరెడ్డి, కోశాధికారి గంగాధర్, ఉపాధ్యక్షులు వరహాలు దొర,రామయ్యారెడ్డి, ఉమామహేశ్, నారాయణ రావు పాల్గొన్నారు.

### విద్యుత్ కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పోస్టులు
# నిబంధన ప్రకారమే భర్తీ చేయాలి
### - సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.వి శ్రీనివాసరావు



**అనకాపల్లి, డిసెంబర్ 2 (మనసు లో మాట):** ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీ ఈపీడీసీఎల్) పరిధిలో ఇప్పటికే ఖాళీల తోపాటు కొత్త 33/11 కెవి సబ్ స్టేషన్లలో ఖాళీలను భర్తీకై నిబంధనల ప్రకారం ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించి భర్తీ చేయాలని అనకాపల్లి జిల్లా సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు వి.వి శ్రీనివాసరావు, ఆర్ శంకరరావు ఒక ప్రకటన లో అన్నారు. ఈపీడీసీఎల్ పరిధిలో ఇప్పటికే ఖాళీగా ఉన్న మరియు కొత్తగా నిర్మాణం చేపట్టిన 33/11 కెవి సబ్ స్టేషన్ లో ఖాళీలను కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ పద్ధతిలో భర్తీకై నిబంధనలకు అనుగుణంగా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే రూపొందించిన నిబంధనల ప్రకారం పత్రికల ద్వారా నోటిఫికేషన్ విడుదల, దరఖాస్తులు స్వీకరణ, ఖాళీలు వివరాలు ప్రకారం ఎస్సీ, ఎస్టీ బీసీ ఇతర రిజర్వేషన్లు ఎంపిక, రోస్టర్ విధానం అమలు, మెరిట్ లిస్ట్ ఆధారంగా అభ్యర్థులు ఎంపిక పారదర్శకంగా జరిగే విధంగా విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఎటువంటి అవతవకులు జరగకుండా ఎంపికైన అభ్యర్థులకు టెండర్ స్పెసిఫికేషన్స్ ప్రకారం వేతనాలు అమలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ




**నర్సీపట్నం, డిసెంబర్ 2 (మనసులో మాట)..** నర్సీపట్నం మున్సిపాలిటీ పెద్దబొడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన సూర్యచంద్ర సొంత నిధులతో స్టడీ మెటీరియల్ ను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం జనసేన చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో చదువు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. విద్యార్థులు ఉత్తమమైన ఫలితాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. విద్యార్థులకు మంచి లక్ష్యాలు పెట్టుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతీ విద్యార్థి మంచి స్థాయికి చేరుకోవాలనే దృష్టితో జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుండి సహాయం చేస్తుందని సూర్యచంద్ర స్పష్టం చేశారు. విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, అవసరమైన పాఠ్యపుస్తకాలు, మెటీరియల్ లభిస్తే వారు పెద్ద స్థాయిలో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, అలివేలు మంగ, వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ వాసు రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కర్రి సాయికృష్ణ చేయూత

## మునిలితల్లి సంఘం చేలకు విద్యుత్ దీపాల ఏర్పాటు



**మునగపాక, నవంబర్ 2, మనసులో మాట..** మునగపాక, యలమంచిలి నియోజకవర్గం రైతులు, మహిళలు రాత్రి వేళ చేలకు వెళ్లడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణతీసుకున్న చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయి. మునగపాక లోని 12 మూల సంఘాల పరిధిలో సొంత నిధులతో వీధి దీపాలు ఏర్పాటు చేస్తానని గత నెల రైతు సంఘం సమావేశంలో ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే.

ఈ హామీ ప్రకారం ఇప్పటికే ములబందగోడి మరియు పేటకట్టు చేల్లోవిద్యుత్ దీపాల ఏర్పాటు పూర్తి అయింది. ఈ ప్రాంతాల్లో వీధిదీపాలు అందుబాటులోకి రావడంతో రైతులు మరియు మహిళలు సాయికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

తాజాగా మునిలితల్లి మూల సంఘం పరిధిలోని చేల్లో కూడా లైట్ల ఏర్పాటు పనులు చేపట్టబడ్డాయి. ఉదయం ప్రారంభమైన పనులను సాయికృష్ణ స్వయంగా పర్యవేక్షించారు. సాయంత్రానికి అన్ని స్థంబాలపై దీపాల ఏర్పాటు పూర్తవడంతో రైతుల సమక్షంలో స్విచ్ ఆన్ చేసి విద్యుత్ వెలుగులు అందుబాటులోకి తెచ్చారు.

మహిళలు, రైతులు ఈ చర్యను అభినందిస్తూ, చీకట్లో చేల నుండి రావడం వలన ఇక నుండి ఇబ్బందులు ఉండవని ఆనందాన్ని వ్యక్తం చేసారు.

అదే సమయంలో సాయికృష్ణ మాట్లాడుతూ, మిగిలిన 9 మూల సంఘాల చేలకు కూడా త్వరలోవిద్యుత్ దీపాల ఏర్పాటు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమం పూర్తయ్యాక మునగపాక లో చీకటి సమస్య పూర్తిగా తొలగిపోతుందని ఆయన అన్నారు.

కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు విల్లూరి నరసింగరావు, మునిలితల్లి మూల సంఘం అధ్యక్షులు పెంటకోట ప్రకాష్ , రైతు సంఘం అధ్యక్షుడు ఆడారి మహేష్, సభ్యులు దాడి శివ, వేగి నాగేష్, ఆడారి లక్ష్మణరావు, సూరిశెట్టి అప్పలనాయుడు, ఆడారి పరశురాం, దాడి భీము నాయుడు , సూరిశెట్టి దుర్గునాయుడు , పెన్నాడ నర్సింగరావు మరియు మునిలితల్లి మూల సంఘం రైతులు పాల్గొన్నారు.



### సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదానికై

# ముఠా కార్మికుల విరాళం

**అచ్యుతాపురం డిసెంబర్ 2 మనసులో మాట:** ఎస్ ఈ జెడ్ లోని గురుజపాలెం ముఠా కళాసి జట్టు సిఐటియు 18 భారత మహాసభలు జయప్రదానికై పదివేల రూపాయలు విరాళాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి కోటేశ్వరరావు , కార్యదర్శి రొంగలి రాముకు అందజేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న అఖిలభారత మహాసభలకు ముఠా కార్మికులు ఉదారంగా విరాళం అందించిన వారికి నాయకులు అభినందనలు తెలియజేశారు. లేబర్ కోడ్స్ రద్దు, కార్మిక హక్కులకై , అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సిఐటియు అండ కార్మిక వర్గానికి ఎల్లప్పుడూ ఉంటుందని కార్మికులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ముఠా కార్మికుల యొక్క సమగ్ర చట్టానికి ఇతర సౌకర్యాలకై కృషి చేస్తున్న సిఐటియు మరింత పురవ వృద్ధి కావాలని కార్మికుల ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గురుజపాలెం జట్టు నాయకులు రాము పైడిరాజు తదితరులు పాల్గొన్నారు .

## అనకాపల్లి వ్యవసాయదార్ల సంఘ అధ్యక్షులు గా మాజీ మంత్రి దాడి వీరభద్రరావ్ ఏకగ్రీవ ఎన్నిక



**అనకాపల్లి, డిసెంబర్ 2 (మనసు లో మాట):** జిల్లా లో పేరొందిన అనకాపల్లి వ్యవసాయదార్ల సంఘ అధ్యక్షులు గా మాజీ మంత్రి దాడి వీరభద్రరావ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా విల్లూరి పైడారావు, ఆళ్ల వెంకట నూకేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గా విల్లూరి రాము , కార్యదర్శులు గా విల్లూరి మాధవరావు, కర్రి మోది నాయుడు, కోశాధికారి గా కర్రి గుణ, సహాయ కార్యదర్శులు బుద్ధ లక్ష్మణరావు, సారిపల్లి వెంకట లోకేష్, కర్రి గణేష్, కర్రి శ్రీనువాసరావు ఎన్నికవడం జరిగింది. మెంబర్ లుగా టెక్కలి రమేష్, కాండ్రేగుల సూర్య అప్పారావు, విల్లూరి వెంకటరమణ, మద్దాల నాగశవ, ఆళ్ల మాధవ, పెంటకోట ప్రసాద్ ఎన్నికయ్యారు. కాగా ఆహ్వానితులు గా మల్ల చిన్నారావు, కొణతాల మాణిక్యాలరావు, ఆళ్ళ సత్యనారాయణ, కర్రి బలరాం, కొణతాల శ్రీనివాసరావు, కాండ్రేగుల విశ్వేశ్వరరావు, భీశెట్టి కృష్ణాప్పారావు, మద్దాల కృష్ణ ఎన్నికయ్యారు.

# గిరిజన సహకార సంస్థ (జి.సి.సి) గోడౌన్ పరిశీలించిన డా. వంపూరు

**గూడెం/సీలేరు డిసెంబర్ 02 (మనసు లో మాట)..** ఈ రోజు పాడేరు లో గలా జి.సి.సి గోడౌన్ సందర్శించి స్థానిక గిరిజన ఉత్పత్తులు వాటి వివరాలు,ధరల స్థిరీకరణ అంశాలు ఉత్పత్తి వస్తువుల నిలువ గడువు సమయం వంటి తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది.గిరిజన ఉత్పత్తులు నిర్వహిస్తున్న గిరిజన సహకార సంస్థ యొక్క వార్షిక టర్నోవర్ వివరాలు గోడౌన్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.గిరిజన ఉత్పత్తుల సామర్థ్యం పెంచి విలువ ఆధారిత ఉత్పతులకు జాతీయ స్థాయి ,అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకునే విధంగా ప్రణాళిక చేయాలని అందుకు మీరంతా కృషి చేస్తే గిరిజన ప్రాంతంలో పండే ప్రతి పంటకు, ఉత్పత్తులకు ధరలు పెరిగి మార్కెట్ వ్యవస్థ బలోపేతం అవుతుందని దాంతో గిరిజన రైతుల ఆర్థిక స్థితి మెరుగుదలకు మీ వంతు పాత్ర సమర్థవంతంగా పోసించినవారవుతారని తెలిపారు.





### దమనపల్లి పంచాయతీలో

# సర్పంచ్ ఆర్కే చొరవ

### మహిళల దాహం తీర్చిన కొత్త మోటారు

**చింతపల్లి. నవంబర్.2 (మనసులో మాట)..** నేటి ఆధునిక కాలంలో కూడా మంచినీటి కోసం మహిళలు పడుతున్న కష్టాన్ని చూసిన దమనపల్లి పంచాయతీ సర్పంచ్ కె. రామకృష్ణ (ఆర్కే) వెంటనే స్పందించి, జోడుమామిడి గ్రామంలో పాడైపోయిన మోటారు స్థానంలో కొత్త మోటారును ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరించారు.గ్రామంలో మోటారు పాడైపోవడంతో, మహిళలు సుమారు 500 మీటర్ల దూరం నుండి నీటిని మోసుకురావాల్సి వస్తోంది. వారి ఇబ్బందులను గమనించిన సర్పంచ్ ఆర్కే మానవతా దృక్పథంతో వెంటనే చర్యలు తీసుకున్నారు. అతని తక్షణ స్పందనతో గ్రామానికి తిరిగి మంచినీటి సరఫరా అందుబాటులోకి వచ్చింది.

గ్రామస్తుల ఆనంద బాష్పాలు, అభినందనలు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ముఖ్యంగా మహిళలు తమ కష్టాలు తీరినందుకు సంతోషంతో సర్పంచ్ ని అభినందించారు. కొందరు మహిళలు ఆనంద బాష్పాలతో ఆర్కే గారికి కృతజ్ఞతలు తెలిపారు. "మీలాంటి నాయకుడు మా పంచాయతీకి చాలా అవసరం. మా పంచాయతీ అభివృద్ధి పథంలో నడుస్తోంది అంటే అది కేవలం మీ కష్టం, మీ తాపత్రయం వల్లే" అని గ్రామస్తులు సర్పంచ్ ని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్కే మాట్లాడుతూ, "ప్రజలు బాగుంటేనే నేను బాగుంటాను. మీ ప్రేమాభిమానాలు ఉన్నంత వరకు మీకోసం ఏదైనా చేయడానికి నేను సిద్ధంగా ఉంటాను. మీరు అన్ని విషయాలలో అభివృద్ధి చెందడానికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి" అని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పంచాయతీ సోషల్ మీడియా అధ్యక్షులు చిట్టిబాబు, వైఎస్సార్‌సీపీ పంచాయతీ యూత్ ప్రధాన కార్యదర్శి వంతల రాజేష్ కుమార్, మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

### పాడేరు మండలం దేవాపురం గ్రామంలో సర్వశిక్షా అభియాన్

# మాజీ అధికారి జి. సింహాచలం పర్యటన

- దేవిపురం ప్రహరీ గోడను పరిశీలిస్తున్న సర్వ శిక్ష అభియాన్ మాజీ అధికారి




**పాడేరు నవంబర్ 2 (మనసులో మాట ):** అల్లూరి సీతారామరాజు జిల్లా గౌరవాధ్యక్షుడు, సర్వశిక్షా అభియాన్,మాజీ అదికారి.గుజ్జెలి సింహాచలం పాడేరు మండలం దేవాపురం పంచాయతీ గ్రామంలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో విద్యుత్ సౌకర్యం, తాగునీటి వసతి, ప్రహరీ గోడ లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఆయనను విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన సింహాచలం సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే మంజూరు చేయించి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం దేవాపురం నుండి విమాడుగుల వరకు రహదారి సౌకర్యం కల్పించాలంటూ గ్రామ మాజీ సర్పంచ్ కె. కృష్ణం నాయుడు, మాజీ వైస్ సర్పంచ్ ఎస్. చిట్టిబాబు సింహాచలం దృష్టికి తీసుకువచ్చారు. దేవాపురం నుంచి విమాడుగుల వరకు దాదాపు 8 కిలోమీటర్ల మేర రహదారి సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ రోడ్డు ద్వారా దేవాపురం, సలుగు, అయినాడా, పంటమామిడి పంచాయతీలకు చెందిన సుమారు 87 గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారని వివరించారు.ఈ సందర్భంగా జి. సింహాచలం మాట్లాడుతూ, గిరిజన ప్రాంత ప్రజల మౌలిక అవసరాలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. దేవాపురం%–%విమాడుగుల రహదారి సమస్యను సంబంధిత విభాగాల అధికారులతో చర్చించి త్వరలోనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, యువకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## శబరిమలై యాత్రకు బయలుదేరిన తిమ్మరాజుపేట అయ్యప్ప భక్తులు



**మునగపాక, డిసెంబర్ 2, మనసులో మాట..** మండలంలో గల తిమ్మరాజుపేట అయ్యప్ప భక్తులు మంగళవారం శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్లారు. 40 రోజులు పాటు ఎంతో కఠోర దీక్షతో మాలలు ధరించిన భక్తులంతా అయ్యప్ప స్వామికి ప్రత్యేకమైన పూజలు చేసి అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి స్వాములు బయలుదేరి వెళ్లారు. వీరిలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు స్వామి, మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము, బివి రమణ పలువురు భక్తులు బయలుదేరి వెళ్లారు.

### మహిళలకు సమాన హక్కులు, రక్షణ ఆవశ్యకతపై

# కె. కోడిసింగ్లో 'నయా చేతన 4.0' అవగాహన



**గూడెం/ సీలేరు డిసెంబర్ 02:(మనసు లో మాట).** అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్తవీధి మండలం లింగ వివక్షత లేని సమాన హక్కులను స్త్రీలు పొందాలని, మహిళా రక్షణ ఆవశ్యకతపై కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నవంబర్ 25 నుండి డిసెంబర్ 23 వరకు నిర్వహిస్తున్న 'నయా చేతన 4.0 – మార్పు కోసం ముందడుగు' కార్యక్రమంలో భాగంగా, వెలుగు ఆధ్వర్యంలో కె. కోడిసింగి గ్రామంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు.సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, అఘాయిత్యాల గురించి డ్వాక్రా మహిళలకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ నాయకులు బాండ్ల చిరంజీవి మాట్లాడుతూ, మహిళలకు విద్యా హక్కు, ఆస్తి హక్కు, సమాన వేతన హక్కు వంటి చట్టపరమైన రక్షణలు అవసరమని నొక్కి చెప్పారు. స్త్రీ అనే చిన్నచూపు లేదా వివక్షత లేకుండా గౌరవంగా జీవించే హక్కును, అలాగే రాజకీయ ప్రాతినిధ్యంలో అవకాశాలను కల్పించాలని సూచించారు.

ఆయన ఇంకా మాట్లాడుతూ, మతం, జాతి వంటి భేదాలు లేకుండా జీవించడం, శారీరక మరియు మానసిక ఆరోగ్యం పట్ల అత్యున్నత ప్రమాణాలను అనుభవించే హక్కు, లైంగిక హింస, వేధింపుల నుండి విముక్తి పొందే హక్కు మహిళలకు ఉన్నాయన్నారు. గృహ హింస, వరకట్నం వంటి వేధింపుల నుండి పూర్తి రక్షణ పొందే విధంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం న్యాయపరమైన హక్కు కలిగి ఉండాలని ఈ కార్యక్రమంలో వివరించడం జరిగింది.ఈ అవగాహన సదస్సులో కార్యక్రమం ఇంచార్జ్, వెలుగు సీసీ రాజబాబు, దుమంతి ఎచ్ డి నాగమణి వి ఓ ఎ, సౌజన్యతో పాటు గ్రామస్తులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

### గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఉద్యోగాల్లో

# అవినీతి ఆరోపణలు అవాస్తవం

- డైలీ వేజ్ సేల్స్‌మెన్‌లు



**చింతపల్లి.నవంబర్.2 (మనసులో మాట)..** అల్లూరి జిల్లా, చింతపల్లిలోని గిరిజన సహకార సంస్థ (జీసీసీ) రేషన్ డిపోలో డైలీ వేజ్ సేల్స్‌మెన్‌ల నియామకాలపై వస్తున్న అవినీతి ఆరోపణలను కొత్తగా నియమితులైన సిబ్బంది తీవ్రంగా ఖండించారు. లక్షలాది రూపాయలు లంచాలు తీసుకుని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారనే ఆరోపణలు నిరాధారమైనవని వారు స్పష్టం చేశారు.కొత్తగా నియమితులైన డైలీ వేజ్ సేల్స్‌మెన్‌లు, రెగ్యులర్, కాంట్రాక్టు సిబ్బంది మంగళవారం మీడియా ముందుకొచ్చి తమ వాస్తవాలను వెల్లడించారు. కొత్తగా నియమితులైన ప్రియాంక, శ్రీనివాస్, జె. అనిల్ కుమార్, ఎస్. రమణమ్మ సహా ఇతరులు మాట్లాడుతూ, తాము ఉద్యోగాల కోసం ఎవరికీ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వలేదని తేల్చి చెప్పారు."లక్షలాది రూపాయలు లంచం ఇచ్చే స్తోమత ఉంటే, నెలకు కేవలం ?5,000 వచ్చే డైలీ వేజ్ ఉద్యోగాల్లో ఎందుకు చేరుతామని" వారు ప్రశ్నించారు. ఈ ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదని వారు స్పష్టం చేశారు. కొందరు సిబ్బంది తమ వ్యక్తిగత, కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా, అలాగే నిరుద్యోగులుగా ఉండి ఉపాధి కోసం ఉన్నతాధికారులను అభ్యర్థించగా, సంస్థ నిబంధనలకు లోబడి వారికి ఈ తాత్కాలిక (డైలీ వేజ్) ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు.

ఎస్. రమణమ్మ (సేల్స్‌మెన్) మాట్లాడుతూ, తాను 10 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నానని, తన సొంత మండలం కొయ్యూరుకు బదిలీ చేయమని అభ్యర్థించగా, ఆఫీస్ సిబ్బంది సలహా మేరకు బదిలీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ బదిలీకి ఎలాంటి డబ్బులు చెల్లించలేదని ధృవీకరించారు. ఏబలం విలేజ్‌కు చెందిన ప్రియాంక మాట్లాడుతూ, చదువుకున్నా ఖాళీగా ఉన్నందున ఉపాధి కల్పించమని అధికారులను విన్నవించుకోగా, డోక్రా తరఫున అవకాశం కల్పించారని, ఇందుకోసం ఒక రూపాయి కూడా కట్టలేదని తెలిపారు. శ్రీనివాస్ తన తల్లి రిటైర్ అయిన తర్వాత, ఆమె చేస్తున్న పనిని కొనసాగించేందుకు సంస్థ డైలీ వేజ్ లేబర్‌గా అవకాశం కల్పించిందని, ఎటువంటి డబ్బులు కట్టలేదని స్పష్టం చేశారు. 2007లో కాంట్రాక్టు సేల్స్‌మెన్‌గా పనిచేసిన లమ్మసింగి రాజు మాట్లాడుతూ, ఆరోగ్యం బాగోలేనందున కొంతకాలం విధులకు దూరమయ్యానని, తరువాత కొంత డెఫిసిటీ మొత్తాన్ని చెల్లించి, తన బాధను అధికారులకు వివరించగా, తిరిగి విధుల్లోకి చేర్చుకున్నారని చెప్పారు. ఈ నియామకంలో కూడా ఎలాంటి డబ్బులు కట్టలేదని ఆయన ధృవీకరించారు.ఈ డైలీ వేజ్ నియామకాలు కేవలం నిరుద్యోగుల ఇబ్బందుల్లో ఉన్న ఉద్యోగుల అభ్యర్థన మేరకు, వారికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో సంస్థ నియమ నిబంధనలకు లోబడి జరిగాయని నూతనంగా నియమితులైన సేల్స్‌మెన్‌లు విన్నవించుకున్నారు. మీడియాలో వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని తేల్చి చెప్పారు. వాస్తవాలు తెలియకుండా ఉన్నత స్థాయిలో ఉన్నా అధికారులకు ఆరోపణలు ఆపాదించడం సరికాదని కోరారు.

## మేలుపాక శ్రీ డొంకాలమ్మను దర్శించుకున్న

# ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్





**మునగపాక, నవంబర్ 2 , మనసులో మాట..** అనకాపల్లి జిల్లా .ఎలమంచిలి నియోజకవర్గంలో మునగపాక మండలం మెల్లిపాక గ్రామంలో శ్రీ డొంకాలమ్మ తల్లి పండుగకు మహోత్సవంలో పాల్గొన్న ఎలమంచిలిఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఉత్తరాంధ్ర వ్యవహారాలు జనసేన పార్టీ సుందరపు సతీష్ కుమార్ దర్శించుకున్నారు. స్థానిక ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సతీష్ స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు కే రాజశేఖర్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరి పంటలో కెవికె కొండంపూడి శాస్త్రవేత్తల క్షేత్ర పర్యటన

**చీడికాడ, డిసెంబర్ 2, (మనసులో మాట)..** మండలంలొ సిరిజాం గ్రామంలో వరి పంటలో కె.వికె కొండెంపూడి శాస్త్రవేత్తలు పర్యటించి ప్రస్తుతం వరి పంటపై ఆశిస్తున్నటువంటి రెళ్ళ రాల్చిపురుగు మాని పండు తెగులు పై రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. మాని పండు తెగులును రాకుండా నివారించడానికి వరి పంట పొట్ట దశలో ఉన్నప్పుడే నివారణ చర్యలు చేపట్టాలని సూచించడం జరిగినది. ఈ తెగులు ఆశించడం వలన ధాన్యం నాణ్యత ప్రమాణాలు తగ్గిపోవడం జరుగుతుంది.
నివారణకు ప్రొపి కొనజోల్ 1 మిల్లీలీటరు ఒక లీటరు నీటికి చొప్పున పిచికారి చేయాలని ప్రస్తుతం ఉన్న వరి పంటలో ముఖ్యంగా ఆర్జిఎల్ 25 37 రకంలో రెళ్ళ రాల్చు పురుగు ఆశిస్తున్నందున రైతులు ముందుగానే గమనించి నివారణ చర్యలు చేపట్టాలి అని సూచించడం జరిగింది. ఉధృతి ఎక్కువైతే వరి పంట దిగుబడులు గణనీయంగా తగ్గిపోవును కాబట్టి వరి పొలంలో పురుగును గమనించిన వెంటనే నివారణ చేపట్టాలి. ఈ పురుగు నివారణకు ఫిప్రోనిల్ 2 మిల్లీలీటర్లు లేదా క్లోరిపై రి పాస్1.5 మిల్లీలీటర్లు ఒక లీటరు నీటికి చొప్పున పిచ్చిగారి చేసినట్లయితే తొలి దశలోనే ఈ పురుగు ఉధృతిని తగ్గించవచ్చు.ను అన్నారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్



డాక్టర్ ఎన్ రాజ్ కుమార్ సైంటిస్టులు డాక్టర్ ఎన్ సత్తిబాబు డాక్టర్ ఏ సౌజన్య-డాక్టర్ కిషోర్ కుమార్ మండల వ్యవసాయ అధికారి ఎ కృష్ణవేణి పాల్గొన్నారు



## జానపదుల యాస...

## అతని కవిత్వానికి శ్వాస

### తెలుగు అమెరికా సంఘం ఆధ్వర్యంలో 'నల్లనయ్య'కు పురస్కారం



విజయనగరం: (మనసులో మాట):డిసెంబర్ : 2:: నెర్రెలు విచ్చిన నేల గురించి తెలుసు...సాలుకు మూరుసార్లు చెమటచుక్కలను రంగరించి రైతన్న పడుతున్న ఆయసం తెలుసు....జానపదల పదునెక్కిన పదాలు....వారి యాసలో మాధుర్యం....ఇవన్నీ అనుభూతిచెంది....కవిత్వీకరించడం తెలుసు. వృత్తిరీత్యా పురపాలక సంఘానికి కమీషనర్ అయినా..ప్రవృత్తి రీత్యా రేపటి ఉదయం కోసం తపనపడి సాహితత్యాన్ని ఆయుధంగా మలుచుకుని ఎదురుచూస్తున్న స్వాపికుడి ఆయన . వారి పేరే వల్లి నల్లనయ్య. తన రచనల్లో పల్లెపడుచు అందం....ప్రకృతిమాత సౌందర్యం..వాటితో పాటు సామాజిక ఇతివృత్తాల సమూహం. ఒకవైపు ప్రభుత్వ పథకాలపై కూడా అనేక పాటలు రాశారు. వాటికికంటే మిన్నగా జానపదుల యాసతో జీవనవైవిధ్యాలని....ఆర్థిక వైరుధ్యాలని మలిచి....చిక్కని కవితలను...పాటలను రాసి..వాటిని ఆ ప్రజల మధ్యే విన్పించి ప్రజల కవిగా మన్నలను పొందారు. అందుకకకే వారికి గిడుగు రామ్మూర్తి పంతుల స్మారక కళాపీఠ ఉత్తమ కవిగా పురస్కారం అందిచింది.అలాగే మన తెలుగు అమెరికా సంఘం ఆధ్వర్యంలో ఐడల్ గంధర్వ జాతీయ, అంతర్జాతీయ పురస్కారం అందుకున్నారు. ఉత్తరాంధ్ర వాడుక భాష, పౌరాణిక పద్య,నాటక ప్రాభవానికి విశేష సేవలు అందిస్తున్న నల్లనయ్యను విశాఖపట్నం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో మన తెలుగు అమెరికా సంఘం రథసారథి దామి గేదెల, న్యూజెర్సీ సాయి దత్త పీఠం నిర్వాహకుడు రఘు శర్మ, ప్రవీణ్ గూడూరి ఘనంగా సత్కరించారు. తెలుగు సాహిత్యం, న్యూజెర్సీలోని సాయి దత్త పీఠంపై,తెలుగు కళాసమితి న్యూజెర్సీ దీపావళి సంబరాలపై నల్లనయ్య రాసిన ప్రత్యేక గీతాలను ఈ నిర్వాహకులు కొనియాడారు. శ్రీకాకుళం జిల్లా రామదాసుపేటలో పల్లి అప్పయ్య,లక్ష్మీనారాయణమ్మ దంపతులు పుత్రుడైన నల్లనయ్య ప్రసిద్ధ దేవాలయాల స్థల పురాణాలు, పౌరాణిక పద్య నాటక ప్రాభవం, కళాకారుల ఔన్నత్యం గురించి ఎన్నో పాటలు రాశారు. ఉత్తరాంధ్ర యాస భాషలో చిరస్థాయిగా నిలిచిపోయేలా రచనలు చేసిన నల్లనయ్య సాహిత్య అభిమానుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.

## పింఛను సొమ్ము రూ. 2లక్షల 88 వేల రూపాయలతో

# వెటర్నరీ అసిస్టెంట్ పరార్

- పింఛన్ కోసం ఫించను దారులు ఎదురు చూపు.
- ఫోన్ చేసినా లిఫ్ట్ చేయడం లేదని పంచాయతీ సెక్రటరీ వివరణ.
- ఎంపీడీవో కు, పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు.



కొయ్యూరు డిసెంబర్ 2 (మనసులో మాట): అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం లోని ఎం.మాకవరం సచివాలయంలో పింఛన్ల పంపిణీకి ఇచ్చిన సొమ్ముతో వెటర్నరీ అసిస్టెంట్ పరారైన సంఘటన కలకలం సృష్టించింది. చింతలపూడి పంచాయితీ లోని లొద్దిపాకలు,లుబ్బర్తి గ్రామంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పంపిణీ చేయాల్సిన ఎన్టీఆర్ భరోసా పింఛను సొమ్ము రూ. 2లక్షల 88 వేల రూపాయలతో గ్రామ సచివాలయానికి చెందిన వెటర్నరీ అసిస్టెంట్ చైతన్య అదృశ్యమయ్యాడు.కానీ ఫించన్ కోసం మాత్రం పింఛను దారులు ఎదురు చూస్తున్నారు. సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సుమిత్ర ఈ మొత్తాన్ని డ్రా చేసి వెటర్నరీ అసిస్టెంట్ కి అప్పగించారు. ప్రస్తుతం వెటర్నరీ అసిస్టెంట్ చైతన్య విధులకు హాజరు కాకుండా, పింఛన్లను పంపిణీ చేయకుండా, తన సెల్ఫోన్ రింగ్ అవుతున్నా అందుబాటులో లేకుండా పోయాడు. ఈ విషయంపై కొయ్యూరు ఎంపీడీఓ ప్రసాద్ కు, కొయ్యూరు పోలీస్ స్టేషన్ కు ఈరోజు చింతలపూడి పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, ఎం.మాకవరం పంచాయితీ కార్యదర్శి శివశంకర్ ఫిర్యాదు చేశారు.ఈ విషయంపై ఎంపీడీవో కు వివరణ అడగగా ఈ విషయం తన దృష్టికి వచ్చిందని తమ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన అన్నారు. మరి వెటర్నరీ అసిస్టెంట్ పై ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో చూడాలి మరి.

# విజయనగరం కళాకారులకు పుట్టినిల్లు

### - జెడ్పీ చైర్ పర్సన్ చిన్న శ్రీను ప్రశంస



**విజయనగరం (మనసులో మాట) డిసెంబర్ 2:** రంగస్థల రారాజు ఆచంట వెంకట రత్నం నాయుడు దశమ వర్ధంతి,అచంట ఆర్ట్స్ అకాడమి రావి నాంచారయ్యట్రస్ట్ వారి సంయుక్త నిర్వహణలో దుర్యోధన మయ సభ ఏక పాత్రాభినయ పోటీలు గుంటూరులో నిర్వహించారు . సుమారు25మంది ఈపోటీలలో పాల్గొనగా మన విజయనగరంనకు చెందిన మండా రమేష్ పోటీలలో పాల్గొని ప్రథమ విజేతగా నిలిచారు . దీనికి దినవాహి మురళీధర్ దర్శకత్వం మరియు సంగీతం వహించారు . ఈ సందర్భంగా ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ , వై.యస్సార్.సీ.పి.జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త జడ్పీ చెయిర్మెన్ మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) చేతుల మీదుగా మేమెంటోను స్వీకరించారు మరియు శ్రీ హర్ష కళానికేతన్ విజయనగరంలో తే 9.12.2025 దీన జరుగ బోవు ఆర్.టి. నాయుడు (తవిటినాయుడు) 86 జయంతి సందర్భంగా మయసభ, శ్రీ కృష్ణ రాయబారం , సత్య హరిశ్చంద్రనాటకం (వారణాశి కాటి శీను )వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కళాకారులకు విజయనగరం పుట్టినిల్లు వంటిదని వారిని ప్రోత్సహించవలసిన బాధ్యత అందరి పైన ఉందన్నారు.కళారంగానికి విజయనగరంలో మంచి గుర్తింపు ఉందని దానిని కొనసాగించాలన్నారు.



# సిఐటియు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

### - పాల్గొన్న ఆశా కార్యకర్తలు

**మునగపాక, నవంబర్ 2, మనసులో మాట..** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) అఖిలభారత 18వ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం మునగపాక పి హెచ్ సి వద్ద ఆశా కార్యకర్తలు, సిఐటియు నాయకులు మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగ కార్మికుల సమస్యలపై సమరశీల పోరాటాల నిర్వహిస్తున్న సిఐటియు అఖిలభారత మహాసభలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం లో మొట్టమొదటిసారి ఈనెల 31 నుంచి జనవరి 4వ తారీఖు వరకు జరుగుతున్నాయని ఈ మహాసభలు జయప్రద ఉద్యోగులు, కార్మికులు అందరూ సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, స్కీం వర్కర్స్ కు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని తదితర డిమాండ్లపై ఈ మహాసభల్లో చర్చించనున్నట్లు తెలియజేశారు. చారిత్రాత్మకంగా జరుగుతున్న మహాసభలు జయప్రదానికై అందరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఎస్ బ్రహ్మాజీ, ఆశా యూనియన్ జిల్లా కోశాధికారి పార్వతి, కుమారి, లక్ష్మి, పద్మ ,ఉమా, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తోటాడ పశు వైద్య కేంద్రంలో పర్మినెంట్

# పశు వైద్యాధికారి నియమిస్తాం

### జిల్లా పశు వైద్యాధికారి రామ్మోహన్ రావు హామీ



**మునగపాక, నవంబర్ 2, మనసులో మాట..** మండలంలోని తోటాడ పంచాయతీలో గత నాలుగు నెలలుగా పశు వైద్యాధికారులు లేక పశువులు మృత్యువాత పడుతున్నాయని సోమవారం కొందరు పాడి రైతులు కోరుబిల్లి చంద్రశేఖర్, కోరుబిల్లి వెంకట్, బొడ్డెడ కొండయ్య పలువు రైతులు స్పందనలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్పందించిన అధికారులు మంగళవారం తోటాడ పశువైద్యశాలకు అధికారులు ఎంక్వైరీ నిమిత్తం వచ్చారు. రైతులు తమ సమస్యలు అడిగి తెలుసుకున్న అధికారులు పర్మినెంట్గా పశువైద్యాధికారి నియమిస్తామని డిస్టిక్ హెచ్ ఓ రామ్మోహన్ అన్నారు. ఆయన వెంట ఏడి గణేష్, నాగులపల్లి వెటర్నరీ డాక్టర్ మౌనిక, శిరసపల్లి వెటర్నరీ అసిస్టెంట్ రమేష్, మరియు సిపిఎం నాయకులు ఆళ్ల మహేశ్వరరావు, విశాఖ డైరీ ప్రెసిడెంట్ మల్ల బాపూజీ, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, ఆడారి జగన్నాథరావు, కర్రి శీను, కోరుబిల్లి శ్రీనివాసరావు, రాపేటి పరమేశ్వరరావు, కొయ్యలా అది కోరుబిల్లి విష్ణు, కొయిలాడ రాము ,ఆళ్ల సూరిబాబు, బుద్ధ విష్ణు, బొడ్డేడ సూరి అప్పారావు మరియు అధిక సంఖ్యలో పాడి రైతులు పాల్గొన్నారు.

## మునగపాక లో ఈ నెల 7న స్వర్గీయ మొతికా సాంబశివరావు మాస్టారు సంస్మరణ సభ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు



**మునగపాక, నవంబర్ 2, మనసులో మాట..** మునగపాక గ్రామానికి చెందిన కీర్తిశేషులు మోతికా సాంబశివ మాస్టారు పదవ జ్ఞాపకాల పునఃచరణ సంస్మరణ సభ ఈ నెల 7న శ్రీ నందీశ్వర కళా ప్రాంగణం ఆవరణలో నిర్మించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. అదే రోజు రాత్రి 8 గంటలకు మిత్ర కళా నాట్యమండలి మునగపాక వారిచే సిరిగంధం అను నాటిక ప్రదర్శించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్నియోజకవర్గం వైయస్సార్సీపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, ఏ ఎన్ వి మహేష్, మల్ల సంజీవరావు, కాంగ్రేగుల సన్యాసిరావు, మల్ల రామ జోగి, టెక్కలి సూరి అప్పారావు, ఆడారి కాశి బాబు, బూడిద శ్రీనివాసరావు, ఆడారి గోపీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**కోటవురట్ల(మనసులో మాట) డిసెంబర్ 2:** వైద్యారోగ్య సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీపీఎంఓ డాక్టర్ ప్రశాంతి ఆదేశించారు. మంగళవారం కోటవురట్ల హెల్త్ వెల్నెస్ సెంటరు తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులపై సర్వే నిర్వహించాలన్నారు. క్యాన్సర్, ఎయిడ్స్, కిడ్నీ తదితర వ్యాధి లక్షణాలను ప్రజలకు వివరించి చైతన్యవంతులను చేయాలన్నారు. సకాలంలో వ్యాధులను గుర్తించి చికిత్స అందించాలన్నారు. వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఐ బుల్లిబాబు, హెచ్.వీ. జయమ్మ పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
బుధవారం 3 డిసెంబర్ 2025


### డిప్యూటీ సీ.ఎం నియోజకవర్గ విద్యాలయాల్లో

# కుల వివక్షత సిగ్గు సిగ్గు

- ▸▸ యండపల్లి హై స్కూల్ హెచ్.ఎం, ఇంగ్లీష్ టీచర్ ను తక్షణమే సస్పెండ్ చేయాలి
- ▸▸ పి.డి.ఎస్.యు విజృంభన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్

**జగ్గంపేట(మనసులోమాట) డిసెంబరు 2..** పిఠాపురం నియోజకవర్గం, యు కొత్తపల్లి మండలం ఎండపల్లి గ్రామ హై స్కూల్ లో జరిగిన సంఘటనపై పిడిఎస్యు (వి) రాష్ట్ర కమిటీ స్పందిస్తూ విద్యాలయాల్లో కుల వివక్షతను తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్ మాట్లాడుతూ డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా గెలిచి నేతృత్వం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో కులవక్షత విపరీతంగా పెరిగిపోయిందని, దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని విమర్శించారు. ఈ దేశానికి మంచి పౌరులుగా తీర్చిదిద్దవలసిన విద్యాలయాల్లోనే కుల వివక్షత ఉండడం,అందులో విద్యార్థులకు దిశ,నిర్దేశం చేయవలసిన ఉపాధ్యా యులే కులం పేరుతో దూషించడం దుర్మార్గమ న్నారు. రాజ్యాంగం అమలు చేయవలసిన ప్రభుత్వ ఉపాధ్యాయులై ఉండి రాజ్యాంగంలో ఉండే చట్టాలను ఉల్లంఘించడం గర్హనీ యమన్నారు. ఈ సంఘటనపై జిల్లా ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకుని, విచారణ చేపట్టి విద్యార్థుల మనోభావాల్ని దెబ్బతీసి, కులం పేరుతో దూషించి, హేలన చేసి, విద్యార్థులను వారి తల్లిదండ్రులను క్షోభ కు గురిచేసిన ఉపాధ్యాయులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, హెచ్ఎం సురేష్ భూషణం, ఇంగ్లీష్ టీచర్ శ్రీను బాబును తక్షణమే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో పి డి ఎస్ యు (విజృంభన) ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

### ప్రతిపక్షాల సభ్యులతో సహా అందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం

# నగర అభివృద్ధికి ఏజెండా





**ఏలూరు,డిసెంబరు 02 (మనసులో మాట)..** ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లోని మంగళవారం కౌన్సిల్ సమావేశ మందిరంలో మేయర్ నూర్జహాన్ పెదబాబు అధ్యక్షతన కౌన్సిల్ సర్వసభ్య సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ నగర అభివృద్ధి కోసం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇటువంటి చక్కటి సాంప్రదాయ పద్ధతిలో కౌన్సిల్ సమావేశం జరగడం సంతోష దాయకమని అభివృద్ధికి సూచిక అని అన్నారు. 18 అంశాలతో రూపొందించిన ఏజెండా మున్సిపల్ కార్మికులు జీవితాలకు భద్రత కల్పించే అంశాలు ఉన్నాయన్నారు. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ 27 డివిజన్ కొంత ప్రాంతం దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గంలో కలిసి ఉండడం కారణంగా సచివాలయ సేవలు వారికి వారికి ఇబ్బందికరంగా మారడంతో వారిని కార్పొరేషన్ నుంచి తొలగించి ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసుకునుటకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు. షెడ్యూల్ కులాలు నివాసితి ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించుటకు కోటి రూపాయలు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. నిబంధనలు లోబడి స్టాండింగు కౌన్సిల్ సభ్యుడిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. నిబంధనల ప్రకారం ట్రేడ్ లైసెన్స్ రుసుము ప్రస్తుత రేట్లపై 33% పెంచు విషయమే కౌన్సిల్ ఆమోదం తెలిపింది అన్నారు. నగర పాలక సంస్థలో ఏడు పంచాయతీలు కలవకముందే ఏర్పడ్డ కరెంటు బిల్లు బకాయిలు అపరాధ రుసుము కలిపి 34 కోట్ల రూపాయలకు చేరిందని. బిల్లులు బకాయిలు చెల్లించడానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుటకు సమావేశం తీర్మానించిందని మేయర్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు. కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలలు కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య ( చంటి), నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు నగర పాలక సంస్థ పాలకవర్గం, కమీషనరు ఏ.భాను ప్రతాప్ అందరం కలిసికట్టుగా చేసిన కృషి ఫలితంగా కార్పొరేషన్ కు వచ్చిన రూ 453 కోట్ల రూపాయల నిధులతో నగరాన్ని సుందరీకరిస్తూ ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని కో–ఆప్షన్ సభ్యులు ఎస్ ఎన్ ఆర్ పెదబాబు అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్స్,ఇతర గ్రాంట్లు 49 కోట్ల రూపాయలతో శాసనసభ్యులు వారి ఆదేశాలతో రోడ్లు, డ్రైనేజీలు,కల్వర్టులు, ఫౌంటెన్లు నిర్మించడం జరిగిందని అన్నారు. అమృత్ 2.1 నిధులు 291 కోట్ల రూపాయలతో నగరపాలక సంస్థలో కలిసిన ఏడు పంచాయతీ లను కలుపుకొని అండర్ గ్రౌండు డ్రైనేజీ, ట్రీట్మెంట్ ప్లాంట్, త్రాగునీటి కోసం 66 కిలోమీటర్ల పైపులైను, 5.రిజర్వాయర్లు, 1సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, 20 ఎంఎల్ డి ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మిస్తున్నామనీ ఎస్. ఎం. ఆర్. పెదబాబు తెలిపారు. రూ 5 కోట్ల 50 లక్షలు రూపాయల తో దెందులూరు వద్ద ఉన్న గోదావరి జలాలు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లీకేజీ పూర్తిస్థాయిలో శాశ్వత పరిష్కార పనులు ప్రారంభించామన్నారు . కార్పొరేషన్ పరిధిలో 4 వందల కిలోమీటర్ల మేర రూ 100 కోట్ల రూపాయల అంచనాలతో స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ సిస్టం పనులు త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. రూ 3 కోట్ల రూపాయలతో హెల్త్ సెంటర్ల నిర్మాణాలు చేపడు తున్నామనీ, ఎన్ క్యాప్ నిధులు రూ 6 కోట్ల 57 లక్షల రూపాయలతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారు సూచనలకు అనుగుణంగా పొల్యూషన్ అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని పెదబాబు అన్నారు. వీటిలో కొన్ని పనులు ప్రారంభించగా కొన్ని పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని,మరికొన్ని పనులు టెండర్ దశలో ఉన్నాయన్నారు. వందల కోట్ల రూపాయల నిధులు ఉపయోగించి ఏలూరు నగరం దిశ,దశ మార్చ బోతున్నామని ఎస్ ఎం ఆర్ పెదబాబు తెలిపారు. డిప్యూటీ మేయర్ పప్పు ఉమా మహేశ్వరరావు, కో–ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం మాట్లాడుతూ ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు తో ఉన్న అనుబంధం తో నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువస్తున్నారు. నిరంతరం ప్రజా సేవకై అంకితం అవుతూ అన్ని వర్గాల ప్రజలు అవసరాలను తీరుస్తున్నారని అన్నారు.



### అత్యవసర వైద్య సహాయానికి

# సీఎంఆర్ఎఫ్ అందజేత

**- 5 గురికి రూ.9,33,066 లు విలువైన చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 2:** పేద ప్రజలను తక్షణం ఆదుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అత్యవసర వైద్య సహాయాన్ని అందజేస్తున్నట్లు రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. మంగళవారం స్థానిక గోరంట్ల కార్యాలయంలో అత్యవసర వైద్య చికిత్సకు అవసరమైన మొత్తం 5 గురు లబ్ధిదారులకు రూ. 9,33,066 లు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు. కొంతమూరు గ్రామానికి చెందిన సయ్యద్ బషీరమ్మ (బేబీ)కు రూ. 2 లక్షలు, మాధవరాయుడు పాలెం గ్రామానికి చెందిన లావేటి ఐలకు రూ. 2 లక్షలు, కాతేరు గ్రామానికి చెందిన కూచిపూడి శారదకు రూ. 3,21,700లు హుకుంపేట గ్రామానికి చెందిన బండి శ్రీలక్ష్మికు రూ. 1,86,200లు, పొట్టిలంక గ్రామానికి చెందిన పట్టపగలు విజయకుమార్ కు రూ. 25,166లు విలువైన చెక్కులను ఎమ్మెల్యే గోరంట్ల అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్య భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ముఖ్యంగా అత్యవసర వైద్య సేవలు అవసరమయ్యే వారికి ఎల్ఓసీ రూపంలో తక్షణ సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే వైద్య ఖర్చులు ముందుగానే భరించి చికిత్స పొందిన వారికి రీయింబర్స్మెంట్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధి అందజేస్తున్నట్లు తెలిపారు. పేదల ఆరోగ్య రక్షణ కోసం కోట్లాది రూపాయలను అభివృద్ధి చర్యలలో భాగంగా కేటాయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం చర్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, నున్న కృష్ణ, షేక్ ఖాసిం, కలిదిండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



### కొనసాగుతున్న

# ఎఫ్ఎల్ఎన్ సర్వే

**– ఎంఈఓ –2 రమా రజని**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 2:** ప్రాథమిక స్థాయి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల మదింపు నిమిత్తం చేపట్టిన ఎఫ్ఎల్ఎన్ సర్వే చురుగ్గా కొనసాగుతోందని అర్బన్ ఎంఈఓ –2 రమా రజని తెలిపారు. క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో సీఆర్ఎంటీ, ఒక డైట్ విద్యార్థికి ఈ సర్వే బాధ్యతలు అప్పగించడమైనదని, ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల అభ్యాసన స్థాయిని మదింపు చేసి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు. ఆపై ప్రాథమిక స్థాయి విద్యార్థులకు కూడా నూరు రోజుల ప్రత్యేక ప్రణాళికను అమలు చేయనున్నారని తెలిపారు. స్థానిక తుమ్మగుంట ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ సర్వేను తాను పరిశీలించినట్లు రమా రజని తెలిపారు.

# ప్రజలకు ఉపయోగపడే పనులే మాకు ముఖ్యం

- ▸▸ మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేయటం కూటమి ధ్యేయం
- ▸▸ గత వైసీపీ ప్రభుత్వంలో మాదిరి ప్రచారం కోసం కాదు
- ▸▸ ఎలాంటి సౌకర్యాలు లేకుండా టిడ్కో ఇళ్ళు ఇచ్చేసి ఫొటోలు దిగారు
- ▸▸ లీకేజీలు సరిచేయించాం.. రూ. 9 లక్షలతో డ్రైయినేజీ నిర్మాణం చేపడతాం
- ▸▸ ఆరోగ్య రాజమండ్రిలో భాగంగా డ్రెయిన్స్ అన్నీ డీసిల్టింగ్ చేయిస్తున్నాం
- ▸▸ రూ.42.5 లక్షలతో సింహాచల నగర్ లో పార్కు అభివృద్ధికి ఎమ్మెల్యే వాసు శంకుస్థాపన




**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 2:** ప్రజలకు ఉపయోగపడే పనులు చేయటం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేయాలన్నది కూటమి ప్రభుత్వ ఆలోచన అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఆ దిశగానే మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేస్తున్నామన్నారు. స్థానిక 49వ డివిజన్ సింహాచల నగర్ లో రూ. 42.5 లక్షలతో చేపట్టనున్న పార్కు అభివృద్ధి పనులకు మంగళవారం ఉదయం ఆయన కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అధ్వాన్నంగా ఉన్న పార్కును ఆరోగ్య రాజమండ్రిలో భాగంగా పేర్కొని తీర్చిదిద్దుతున్నా మని వివరించారు. అసాంఘిక శక్తులు రాకుండా, పక్కాగా పార్కు రూపు రేఖలు మారుస్తామని ఆయన తెలిపారు. తాము ఎందుకు అభివృద్ధి చేయలేకపోయామా అని వైసీపీ వాళ్ళు భావించే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే వాసు తెలిపారు. ప్రచారం కోసమో, హంగామా కోసమో కాకుండా స్థానిక ప్రజలు అవసరమను కున్న చోట అభివృద్ధి చేపడుతున్నామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. పార్కు నిర్వహణ రెండేళ్ల పాటు చూసుకునేలా టెండర్లు పిలిచే బాధ్యత కూడా తీసుకుంటామని తెలిపారు. దీంతో పాటు 50వ డివిజన్ లో 4 పార్కులు, 1వ డివిజన్ లో రెండు పార్కులు కూడా అభివృద్ధి ప్రస్తావిస్తూ, మొత్తం ఐదు దశల్లో నగరంలో 30 పార్కులు అభివృద్ధి చేస్తున్నామని ఆయన వివరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆలోచన లేకుండా వ్యవహరిం చారని, పేదలు నివసించే ప్రాంతాల అభివృద్ధిపై ఏ మాత్రం దృష్టి పెట్టలేదని ఎమ్మెల్యే వాసు విమర్శించారు. ఏవీ అప్పారావు రోడ్డు, జేఎన్ రోడ్డు వంటి రోడ్లు, కంబాల చెరువు పార్క్ అభివృద్ధి చేసి, ఇదే అభివృద్ధి అనడం కాదని ఆయన వ్యాఖ్యానించారు. సింహాచల నగర్ ప్రవేశించే ప్రాంతంలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా టిడ్కో ఇళ్ళు ఇచ్చేసి ఫొటోలు దిగారని, డ్రెయినేజీ వ్యవస్థ లేదని, పైన స్లాబులు లీకవుతున్నాయని ఎమ్మెల్యే వాసు వాపోయారు. కాంట్రాక్టర్ తో చెప్పి లీకేజీలు సరిచేయించామని, రూ. 9 లక్షలు వెచ్చించి, డ్రెయినేజీ కూడా నిర్మాణం చేయబోతున్నామని ఆయన తెలిపారు. మోటారు కూడా అవసరమనుకుంటే అది కూడా చేసిపెట్టామని ఆయన తెలిపారు. ఆరోగ్య రాజమండ్రిలో భాగంగా క్రమం తప్పకుండ ప్రతి రెండు నెలలకొకసారి డ్రెయిన్స్ అన్నీ డీసిల్టింగ్ చేయిస్తున్నామని ఎమ్మెల్యే వాసు తెలిపారు. డ్రెయిన్ బ్లాక్ అయితే ప్రజలకు వచ్చే ఇబ్బంది ఏమిటో తెలుసు కనుక ఈ విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డ్రెయిన్ నిర్మాణం చేయడమే కాదు, దాని నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయ కులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరిట భారీ మోసం

## ఎనిమిది మంది అరెస్ట్..

- ఒక్కో అభ్యర్థి నుండి 13000 నుండి 24 వేల వరకు వసూళ్లు.
- నిరుద్యోగులకు కుచ్చుటోపి పెట్టి 75 లక్షల పైనే దండుకున్న ముఠాను ను అరెస్టు చేసిన పిఠాపురం పోలీసులు
- ఉద్యోగాల పేరిట ఎవరికి ఆన్లైన్ లో నగదు చెల్లించొద్దు అంటూ నిరుద్యోగులకు పోలీసుల సూచన



**పిఠాపురం, ( మనసులో మాట) డిసెంబరు 2:** పిఠాపురం పోలీసులు భారీ కుంభకోణాన్ని బయటపెట్టారు . నిరుద్యోగులను ఉద్యోగాల పేరుతో మోసం చేస్తున్న ఎనిమిది మంది ముఠాను మంగళవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో కాకినాడ అడిషనల్ ఎస్పీ పాటి ల్ దేవరాజు మనీష్ వివరాలు వెల్లడించారు. పలు ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయంటూ గోడపత్రికల ముద్రించి ఈ ముఠా తన కార్యకలాపాలను ప్రారంభించింది. సదరు ప్రకటనలలో ఉన్న ఫోన్ నెంబర్లకు నిరుద్యోగులు ఫోన్ చేసినప్పుడు వారికి ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికారు. ముందుగా ప్రాసెసింగ్ ఫీజు ఆ తర్వాత లాప్ టాప్ ఫీజుల పేరుతో ఒక్కొక్క బాధితులు వద్ద నుండి 13000 నుండి 25 వేల వరకు వసూలు చేశారు. డబ్బులు వసూలు చేసిన తర్వాత ట్రాన్స్ ఇండియా కార్పొరేట్ నెట్వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో రాజమండ్రి కేంద్రంగా నడుపుతున్న కంపెనీ కార్యాలయాన్ని మూసివేసి నిర్వాహకులు పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పిఠాపురం పోలీసులు మూడు దర్యాప్తు బృందాలుగా విడిపోయి వివిధ రాష్ట్రాలలో గల 8 మంది వ్యక్తులను అరెస్టు చేశారు. నిందితులు వివరాలు ఇలా ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్యసాయి జిల్లాకు చెందిన గుండుమల్ల గ్రామవాసి మేకల మంజునాథ్, కర్ణాటక రాష్ట్రం తుముకూరు జిల్లాకు చెందినవాసి సిద్దేసు శ్రీధర్, అదే రాష్ట్రానికి చెందిన సిద్దేశ్ సుదీప్, నంద్యాల జిల్లా కి చెందిన వడ్డీ యశ్వంత్ కుమార్, అనంతపురం జిల్లా మార్తాడు గ్రామానికి చెందిన వడ్డే జయరాం, పార్వతీపురం జిల్లాకు చెందిన దేశరి సౌజన్య , అనంతపురం జిల్లాకు చెందిన నాగప్ప కావ్య, ఎస్ యానం ఉప్పలగుప్తం మండలం కు చెందిన రేవు మహాలక్ష్మి లను అరెస్టు చేసి పిఠాపురం కోర్టులో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. వారి వద్ద నుండి లాప్టాప్ లు 20 గ్రాముల బంగారం సహా అకౌంట్ బుక్స్, ఏటీఎం కార్డులు, మొబైల్ ఫోన్లు వివిధ నెట్వర్క్ చెందిన సిమ్ కార్డులు 53000 నగదు టీ షర్ట్స్, ట్రాన్స్ ఇండియా కంపెనీ ప్రకటనలకు సంబంధించిన పలు సామాగ్రిని స్వాధీన పరుచుకున్నట్లు తెలియజేశారు. నిరుద్యోగ యువతీ యువకులు ఇలాంటి ఆకర్షణీయ ఉద్యోగ ప్రకటనలపై నమ్మకంతో ముందుకు వెళుతూ మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని పిఠాపురం సర్కిల్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నట్లు సీఐ జి శ్రీనివాస్ తెలిపారు . ఎస్సైలు మణికుమార్, రామకృష్ణ, జానీ భాష, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

### యూటీఎఫ్ రూపొందించిన

# టెన్త్ స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 2:** యూటీఎఫ్ రాష్ట్ర సంఘం నిష్ణాతులతో తయారు చేయించి ముద్రించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ జిల్లా విద్యాశాఖ అధికారి కే వాసుదేవరావు, ఏడీ వెంకట్రాజు ఆవిష్కరించారు. తూర్పు గోదావరి జిల్లా యూటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పీ జయకర్, ఏ షరీఫ్ నేతృత్వంలో రాజమండ్రి డీఈవో కార్యాలయంలో ఈ పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఈవీవీఎస్ఆర్ ప్రసాద్, కార్యదర్శులు కే రమేష్, ప్రకాష్ దయానిధి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రూపస్ రావు తదితరులు పాల్గొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు మార్కుల శాతం ఈ మెటీరియల్ ఎంతో ఉపయోగపడిందని ఉపాధ్యాయులు కితాబు నిచ్చారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## క్యాన్సర్ రోగికి చాంబర్ ట్రస్టు రూ.25 వేలు ఆర్థిక సహాయం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 2:** స్థానిక గౌతమీ ఘాట్ రాజమహేంద్రవరం వర్తకుల సేవా సంస్థ తమ ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం రవి శ్రీకాంత్ అనే క్యాన్సర్ రోగికి వైద్యం నిమిత్తం రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సాయి కృష్ణా నగర్ ఆరవ వీధిలో నివాసం ఉంటున్న శ్రీకాంత్ చాంబర్ ట్రస్టు ఆర్థిక సహాయం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ట్రస్ట్ గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా, ఉపాధ్యక్షుడు మద్దుల మురళీకృష్ణ చేతుల మీదుగా ఈ సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పనతో పాటు వైద్యానికి కూడా సహాయం అందిస్తున్నట్టు గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా తెలిపారు.

## రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వితరణ



**అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 2 :** దేవులూరి వీర వెంకట సత్యనారాయణ వరప్రసాద్ జ్ఞాపకార్థం కుమారుడు అజయ్ సహకారంతో, రైసింగ్ హాండ్స్ ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా, అనపర్తి లో ఉన్న శ్రీ తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ మహిళా వృద్ధాశ్రమం లో వృద్ధులకు రస్కులు, బిస్కెట్లు ఇతర నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం, మరియు కాపవరం గ్రామములో ఉన్న నిరుపేద దివ్యాంగుడి, కుటుంబానికి 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి, రాంజీ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సునీల్ కుమార్ మాటలు సమంజసం కాదు



**ముమ్మిడివరం (మనసులో మాట ) డిసెంబరు 2:** కాపులకు సీఎం పదవి, దళితులకు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని వివాదస్పద వ్యాఖ్యలు చేయడం సునీల్ కుమార్ కి సమంజసం కాదని ముమ్మిడివరం మాజీ మార్కెటింగ్ చైర్మన్ గోలకోటి దొరబాబు పేర్కొన్నారు. దొరబాబు మాట్లాడుతూ సర్వీస్ రూల్స్ కు విరుద్ధంగా ఒక రాజకీయ నాయకుడి లా మాట్లాడారని దొరబాబు విమర్శించారు. ఒక ఉన్నత స్థాయి లో పనిచేసిన అధికారి పదవిలో లేకపోయినా ప్రభుత్వ సర్వీస్ కు సంబందించిన నిబంధనలు పాటించాలని హితవు పలికారు. గతం లో దళిత డాక్టర్ సుధాకర్ ని కరోనా సమయంలో మాస్క్ అడిగిన పాపానికి అతనిని చిత్ర హింసలకు గురిచేసి చావు కు కారణమైన అప్పటి ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని మీరు కూడా సలహాలు ఇస్తున్నారని దొరబాబు ఎద్దేవా చేశారు.

## హిందీ టీచర్ పోస్ట్ కి దరఖాస్తు చేసుకోండి

**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 2:** ముమ్మిడివరం జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో 5 నెలలు హిందీ బోధించేందుకు (ఒక పోస్టు) అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారులు గౌరి శంకర్, ఉదయ్ భాస్కర్ లు తెలిపారు. ఈ నెల 3,4,5 తేదీలలో సాయంత్రం 5 గంటల లోపు సంబంధిత ధ్రువ పత్రాలను మండల విద్యా శాఖదికారి కార్యాలయం లో సమర్పించాలన్నారు.

# 'నన్నయ'కు ఐదు ఐఎస్ఓ సర్టిఫికెట్స్

### - త్వరలో ఫైవ్ స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫికెట్ - వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 2:** విద్యార్థులకు ఉన్నత విద్యలో శ్రేష్ఠతను, నాణ్యతను అందించడానికి విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ తగిన వనరులను అందిస్తున్న ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయానికి ఐదు ఐఎస్ఓ సర్టిఫికెట్లు లభించాయని, త్వరలో ఫైవ్ స్టార్ రేటింగ్ సర్టిఫికెట్ దక్కుతుందని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ తెలిపారు. మంగళవారం యూనివర్సిటీ ఈసీ హాల్ లో ఐఎస్ఓ ఎగ్జిట్ సమావేశాన్ని ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ వీ పెర్సిస్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో 'హిమ్' ఇంటర్నేషనల్ సర్టిఫికెషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధిపతి ఆలపాటి శివయ్య వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ కి ఐదు ఐఎస్ఓ సర్టిఫికెషన్స్ అందించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఐఎస్ఓ 50001:2018 అవసరాలకు అనుగుణం గా ఎనర్జీ నిర్వహణా వ్యవస్థను అమలు చేసిన కారణంగా ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సర్టిఫికేషన్, ఐఎస్ఓ 14001:2015 అవసరాల కు అనుగుణంగా పర్యావరణ నిర్వహణ వ్యవస్థను అమలు చేసిన కారణంగా ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సర్టిఫికేషన్, ఐఎస్ఓ 9001:2015 చక్కని విద్యా సేవలను అందిస్తున్నందుకు, జెండర్ సెన్సిటైజేషన్ ఆడిట్ ను అమలు చేసిన కారణంగా జెండర్ సెన్సిటైజేషన్ ఆడిట్ సర్టిఫికేషన్, అకడమిక్ అడ్మినిస్ట్రేటివ్ ఆడిట్ సర్టిఫికేషన్స్ లభించడం అభినందనీయమన్నారు. ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సర్టిఫికేషన్ సంస్థలకు తమ శక్తి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి ఎనర్జీ మేనేజ్, వారి కార్బన్ ఫుట్ ప్రింట్స్ తగ్గించుకోవడానికి సహాయపడుతుం దన్నారు. ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సర్టిఫికేషన్ సంస్థలకు తమ పర్యావరణ ప్రభావాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి, వారి పర్యావరణ పనితీరును మెరుగుపరచడానికి సహాయపడుతుందన్నారు. జెండర్ సెన్సిటైజేషన్ ఆడిట్ సర్టిఫికేషన్ సమస్యలను గుర్తించడం, పరిష్కరించడం ద్వారా మహిళలకు సురక్షితమైన, సమగ్ర వాతావర ణాన్ని సృష్టించడానికి సంస్థలకు సహాయపడుతుందని, చక్కని విద్యా సేవలను అందిస్తున్నందుకు, అకడ మిక్ అడ్మినిస్ట్రేటివ్ సమర్థవంత మైన నిర్వహణకు ఈ సర్టిఫికెట్లు ప్రతీకగా ఉంటాయని తెలియజేశా రు. హిమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికె షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధిపతి ఆలపాటి శివయ్య మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో రెండు రోజులు పాటు నిర్వహించిన ఆడిట్ ప్రక్రియకు సంతృప్తి చెందామని, దానికి నిదర్శనంగా ఫైవ్ స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫికెట్ అందిస్తామని ప్రకటించారు. తమ సంస్థ ద్వారా ఫైవ్ స్టార్ రేటింగ్ సర్టిఫికెట్ తొలి సారిగా విశ్వ విద్యాలయానికి ప్రదానం చేస్తున్నామని, త్వరలో ఫైవ్ స్టార్ రేటింగ్ సర్టిఫికెట్ ప్రదానోత్సవం జరుగుతుందని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయానికి ఐదు ఐఎస్ఓ లు లభించడం హర్షనీయమన్నారు. ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ వీ పెర్సిస్, ఫ్యాకల్టీ అసోసియేట్ డాక్టర్ ఎస్ మురళీ మోహన్, విశ్వ విద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు



**పెద్దాపురం (మనసులో మాట) డిసెంబర్ 2..** సామర్లకోట పంచరామ క్షేత్రం భీమేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం హుండీల లెక్కింపు నిర్వహించారు. ఆలయ ఈవో బల్ల నీలకంఠం, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో అధికారులు, పాలకవర్గ సభ్యులు, పోలీస్ బందోబస్తు మధ్య ఉండిల లెక్కింపు నిర్వహించారు. అక్టోబర్ 9 నుండి డిసెంబర్ 2 వరకు 53 రోజులకు గాను దేవదేశ క ఇన్స్పెక్టర్ వడ్డీ ఫణి కుమార్ పర్యవేక్షణలో హుండీల లెక్కింపు నిర్వహించారు. ఉండి ల ద్వారా స్వామివారికి 22 లక్షల 37వేల942 రూపాయల ఆదాయంలో లభించినట్లు ఈవో బల్ల నీలకంఠం తెలిపారు. ఏడాది స్వామివారి దర్శనాల ద్వారా 36 లక్షల 29వేల398 రూపాయలు, కానుకల ద్వారా 38వేల015 రూపాయలు, ప్రసాదాల అమ్మకం ద్వారా 1286 వేల 855 రూపాయలు, స్వామి వారి ఆర్జిత సేవల ద్వారా 3 లక్షల 20వేలు, స్వామివారి ఫోటోలు అమ్మకం ద్వారా 11వేల540 రూపాయలు ఆన్లైన్ విరాళాల ద్వారా 7 లక్షల 94వేల876 రూపాయలు, అన్నదానం విరాళాల ద్వారా 22 లక్షల 29వేల398 రూపాయలు హుండీల ద్వారా 22 లక్షల 37వేల942 వెరసి మొత్తం ఒక కోటి,5 ఐదు లక్షల 75వేల051 రూపాయల ఆదాయం లభించినట్లు ఈవో నీలకంఠం తెలిపారు. ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చీమల కొండ వీరభద్ర ప్రసాద్, తాటిపూడి సత్య అరుణ వంశీ, గోల్టి సత్యనారాయణ, అలోక్ చంద్ర జాన్, కంచర్ల సుష్మా మోహిని, కొండపల్లి సత్యవాణి, మందపల్లి భాను వెంకట పద్మ, గోనిపాటి బుల్లెమ్మ, ఆలయ సూపర్డెంట్ ఈశ్వరరావు, పర్యవేక్షిక ఈవో సూర్యనారాయణ, అర్చకులు రాంబాబు శర్మ, వెంకన్న శర్మ సత్య దుర్గా హరిహర సంఘం జగ్గంపేట సేవాసమి, ఆర్యవైశ్య సేవా సంఘం, సామర్లకోట శ్రీ రామ సేవా సంఘం, పిఠాపురం సేవా సంఘం సభ్యులు హుండీల లెక్కింపులో పాల్గొన్నారు

# స్వమిత్వ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి


### - నాలుగు గ్రామాల్లో 100% పూర్తి, మండలంలో 53 % మాత్రమే : ఎంపీడీవో జే. రాంబాబు



**కాజులూరు (మనసులో మాట) డిసెంబరు 2..** మండలంలో జరుగుతున్న స్వమిత్వ సర్వే పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో జే. రాంబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో తాహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ , డిప్యూటీ ఎంపీడీవోలు చక్రపాణిరావు , ముద్రగడ సత్యనారాయణమూర్తి లతో పంచాయతీ కార్యదర్శులు , గ్రామ రెవెన్యూ అధికారులు, ఇంజనీరింగ్ సహాయకులు ,సర్వే సహాయకు లతో స్వమిత్వ పథకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ స్వమిత్వ పథకం ద్వారా గ్రామాల్లో భూస్వామ్య హక్కులను స్పష్టంగా నిర్ధారించడంతో పాటు ప్రజలకు శాశ్వత హక్కు పత్రాలు అందించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు మండల పరిధిలో మొత్తం సర్వే పనుల్లో కేవలం 53% మాత్రమే పూర్తి అయినట్లు సమీక్షలో వెల్లడైంది. అయితే కొన్ని గ్రామాల్లో అధికారులు, సిబ్బంది చురుకుదనంతో కోలంక పెదలంక నామవానిపాలెం పెనుమళ్ల గ్రామాల్లో సర్వే పనులు, ఆన్లైన్ ప్రక్రియ 100% పూర్తయ్యాయన్నారు . ఈ గ్రామాలను ఇతర పంచాయతీలకు ఆదర్శంగా తీసుకుని, మిగతా ప్రాంతాల్లో కూడా అదే ఉత్సాహం తో పనులను ముందుకు తీసుకె ళ్లాలని ఎంపీడీవో సూచించారు. స్వమిత్వ సర్వే ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్‌లో భూవివాదాలను నిర్మూలించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. గ్రామస్థులు సర్వేలో సహకరించాలని, ఇంటింటికీ చేరుకుని సమాచారాన్ని ఖచ్చితంగా సేకరించి నమోదు చేయాలని ఫీల్డ్ సిబ్బందిని ఆదేశించారు. రేపటినుంచి ప్రతి గ్రామంలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి సర్వే పురోగతిని రోజువారీగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో తెలిపారు.

# కాకినాడ కార్పొరేషన్ ఆదాయం పెంపుపై దృష్టి

### - కలెక్టర్ శాన్మోహన్ వెల్లడి



**కాకినాడ(మనసులో మాట), డిసెంబర్ 2:** కాకినాడ నగరపాలక సంస్థ ఆదాయాన్ని గణనీయంగా పెంచేందుకు త్వరలోనే కఠినమైన చర్యలు తీసుకోనున్నట్టు జిల్లా కలెక్టర్ , కాకినాడ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి శాన్మోహన్ సగిలి వెల్లడించారు. మంగళవారం శారదమ్మ గుడి సమీపంలోని మున్సిపల్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తో కలిసి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ, హెల్త్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ వంటి విభాగాల ఆదాయంపై వివరణాత్మక వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్, రాష్ట్రంలోని ఇతర మున్సిపల్ కార్పొరేషన్లతో పోలిస్తే కాకినాడలో ఆదాయం తక్కువగా ఉండటం ఆందోళన కలిగించిందని అన్నారు. ప్రత్యేకంగా కుళాయిల పన్ను బకాయిలు భారీగా పెరిగిన నేపథ్యంలో వెంటనే వసూళ్లపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. కాకినాడ నగరంలో అనాథరైజ్డ్ గా ఉన్న కుళాయిలు అధికంగా ఉన్నాయని వాటిని ఈనెల 10వ తేదీలోగా రెగ్యులరైజ్ చేసుకుని పన్నులను చెల్లించాలని, వారికి ఈ నెల 10వ తేదీ వరకు కుళాయిల పన్ను చెల్లించేందుకు గడువు ఇవ్వగా, 11వ తేదీ నుండి బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే త్రాగునీటి కుళాయిలను తొలగించడానికీ వెనుకాడవద్దని స్పష్టం చేశారు. అదనంగా ట్రేడ్ లైసెన్స్ రుసుముల్లో స్వల్ప పెంపు ప్రతిపాదన అమలుకు దిశానిర్దేశం చేశారు. ఇక పార్కులు, ఉద్యానవనాల, ఎన్టీఆర్ బీచ్ అభివృద్ధి కోసం పలు సంస్థలు సమర్పించిన ఆధునిక సదుపాయాల ప్రణాళికలు కూడా సమావేశంలో చర్చించబడ్డాయి. . పార్కుల్లో ఫుడ్ కోర్టులు, ఎగ్జిబిషన్ ప్రాంగణాలు, నెట్ క్రికెట్, గో–కార్ట్ ట్రాక్‌లు, ఎమ్యూజ్‌మెంట్ రైడ్లు వంటి సౌకర్యాలను ఏర్పాటుచేయడం ద్వారా ప్రజలకు వినోదం %–% కార్పొరేషన్‌కు ఆదాయం రెండూ పెరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. జనవరి నెలలో సంక్రాంతి ఉత్సవాలు భాగంగా కాకినాడ అన్నాకరంలో బోట్ల పోటీలను నిర్వహించేందుకు ముందుకు వచ్చిన నిర్వాహకుల ప్రతిపాదనను ఆయన పరిశీలించారు. అలాగే ఎన్టీఆర్ బీచ్ లో ఇప్పటికే నిర్వహిస్తున్న గోకర్టింగ్ సంస్థ ప్రతినిధి ఆనంద్ కూడా ఈ సమావేశంలో పాల్గొని నగరంలో పార్కుల అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ టెండర్ విధానం ద్వారా పార్కుల అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకు వచ్చే వారికే పార్కులు నిర్వహణ బాధ్యతలను అప్పగించడం జరుగుతుందని, ప్రజలకు పార్కుల్లో యధావిధిగా అనుమతులు ఇవ్వడం జరుగుతుందని వారికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే దిశగా ఈ పార్కులను నిర్వహణ బాధ్యతను బయట వ్యక్తులకు అప్పగించడం జరుగుతుంది తప్ప పార్కులను ప్రైవేటుకరణం చేయడం లేదని కలెక్టర్ శాన్మోహన్ సగిలి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాస్, ఎస్ ఈ పి వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, డిసిపి కృష్ణారావు, అకౌంటెంట్ రామశాస్త్రి, టిపిఆర్ఓ శైలజ, తదితరులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ వ్యాధిపట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

### -బీఎంపీల ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 2:** ఎయిడ్స్ వ్యాధి పట్ల నేటి యువత అప్రమత్తంగా ఉండాలని వక్తలు పిలుపునిచ్చారు. ది ఏపీ స్టేట్ బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాజమహేంద్రవరం నగర శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు లంక సత్యనారాయణ, రాష్ట్ర గౌరవ సలహాదారుడు ఆకాశం గౌరీష్ బాబు విచ్చేసి ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని వివరించారు. ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల సానుభూతి చూపిద్దాం అనే నినాదాలతో వారు చక్కని సందేశాన్ని ప్రజలకు తెలియజేస్తూ నేటి యువత ఈ వ్యాధి పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర శాఖ ఉపాధ్యక్షుడు భోగి శ్రీనివాస్, సీనియర్ ప్రాక్టీషనర్ వీ రామకృష్ణ, బీ ప్రవీణ్, కుమార్, బీఎస్వీయూ మహేష్, కే రామచంద్రరావు, ఎన్ వెంకటేశ్వరరావు, పీ రామలక్ష్మి రత్నకుమారి, నగర శాఖ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి వీ బాలకృష్ణ, వీవీ ప్రసాద్ బాబు, వీ శివశంకర్ (జగదీష్) పాల్గొన్నారు.

## సామర్లకోటలో వైయస్సార్ కాంగ్రెస్ కోటి సంతకాల సేకరణ



**పెద్దాపురం (మనసులో మాట) డిసెంబర్ 2:** కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించడం పట్ల నిరసనగా పెద్దాపురం నియోజకవర్గంలో సామర్లకోటలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు కోటి సంతకాల సేకరణ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పెద్దాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు, సామర్లకోట టౌన్ అధ్యక్షులు పాగా సురేష్ కుమార్, ఉపాధ్యక్షులు ఇరుసుమల్ల సాయి సత్యనారాయణ ఆధ్వర్యంలో నేతలు కార్యకర్తలు మంగళవారం ఇంటింటా కోటి సంతకాల సేకరణ చేశారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ నేతలు మన్యం చందర్రావు, మేక శ్రీనివాసరావు, షేపెని సురేష్, గోలి ప్రసాద్, మిరియాల పద్మశ్రీ, బాలిక కుసుమ చంటిబాబు,, పుట్టా సూరిబాబు, షేపేని రూపా దేవి, వారా సుధాకర్, మాగాపు గోపి, భాస్కర్, ఫరూక్ ఖాన్ తదితర నేతలు పాల్గొన్నారు. ప్రజా సహకారంతో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ రద్దు చేసే వరకు పోరాటాన్ని సాగిస్తామని పార్టీ నేతలు ప్రకటించారు.

## నేడే యార్లగడ్డచే శీలా వీర్రాజు పుస్తకాల బహూకరణ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 2:** ప్రముఖ కవి, చిత్రకారుడు శీలా వీర్రాజు సేకరించిన జాతీయ అంతర్జాతీయ చిత్రకళా పుస్తకాలను తెలుగు విశ్వ విద్యాలయానికి, పద్మశ్రీ, పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ ద్వారా బుధవారం బహూకరించనున్నట్లు మాదేటి రాజాజీ మెమోరియల్ ఆర్ట్ అకాడమి, సీపీ బ్రౌన్ మందిరం సంస్థలు సంయుక్తంగా ప్రకటించాయి. నేటి ఉదయం పది గంటలకు దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీలో తెలుగు యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య డీ మునిరత్నం నాయుడు పుస్తకాలను స్వీకరించే ఈ సభకు ప్రాణహిత కవి సన్నిధానం నరసింహ శర్మ అధ్యక్షత వహిస్తారని, ఆర్ట్ అకాడమి వ్యవస్థాపక కార్యదర్శి మాదేటి రవి ప్రకాష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మ భగవాన్ శిష్యురాలు, భగవత్ ధర్మ మార్గ దర్శకురాలు సౌజన్య దాసాజీ, ఆంధ్ర విశ్వ విద్యాలయం విశ్రాంత ఆచార్యుడు పర్వతనేని సుబ్బారావు అభినందన ప్రసంగం చేస్తారని రవిప్రకాష్ తెలిపారు. సభలో భగీరథి ఆర్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి ఎన్వీపీఎస్ఎస్ లక్ష్మి, బ్రౌన్ మందిరం నిర్వాహకుడు సన్నిధానం శాస్త్రి ప్రసంగిస్తారని రవిప్రకాష్ తెలిపారు.

## సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం, పేదలకు వస్త్ర దానం



**గోకవరం (మనసులో మాట), డిసెంబర్ 2 :** గీతా జయంతి సందర్భంగా గోకవరం గీతామందిరం వద్ద మంగళవారం సూర్య పీఠం ట్రస్టు ఫౌండర్ తోట సాయిబాబా ఆధ్వర్యంలో అన్నదానం, వస్త్ర దానం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ గీతామందిరం వద్ద దీర్ఘకాలంగా పాంచమాస్య వ్రతాన్ని నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా ఆషాడశుద్ధ ఏకాదశి మొదలుకొని మార్గశిర శుద్ధ ఏకాదశి వరకు ప్రతిరోజు పేదలకు అన్నదానం చేస్తున్నామన్నారు. పూర్ణాహుతితో ఈ వ్రతం పరిసమాప్తి అయిందన్నారు. అన్నదానం నిమిత్తం స్వర్గీయ మేడా వసుంధర జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు 15000/విరాళమిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో గంటా రఘుపతి, గండి వాణి, తోట త్రిమూర్తులు, ఇనకోటి బాపన్నదొర, పిల్లంగోరు పాపారావు, మద్దాల బ్రదర్స్, కోన సురేష్, మహిపాల పాండు, చింతల రామకృష్ణ, ఉంగరాల ఆదివిష్ణు, నంగినీడి రాంబాబు, సుంకర త్రిమూర్తులు, సిద్ధా వాసు, కామిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## టీఎన్‌టియూసీ పిఠాపురం అధ్యక్షుడిగా మట్టా గణేష్

**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 2:** తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ (టీ ఎన్ టి యూ సీ) పిఠాపురం నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమితులైన మట్టా గణేష్ మంగళవారం పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. తన నియమకం సందర్భంగా వర్మను సత్కరించి,ఆశీస్సులు తీసుకున్నారు.

ఈ సందర్భంగా మట్ట గణేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎంతటి కీలకమైన బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని పార్టీ ఆశయాలకు అనుగుణంగా ట్రేడ్ యూనియన్ ను బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. వర్మ మార్గదర్శకత్వంలో ముందుకు సాగి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ట్రేడ్ యూనియన్ సభ్యులు పాల్గొని గణేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## వారధిపై చెత్తా, చెదారాన్ని తొలగిస్తున్న స్వచ్ఛ వారధి సంస్థ




**ఐ. పోలవరం,( మనసులో మాట) డిసెంబర్ 2..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లోని 216 నేషనల్ హైవే రోడ్ల ప్రక్కన ఉన్న వంతెనలు, చిన్న వారధులు ప్రక్కన ఉన్న చెత్త ,చెదారం, మట్టి, ఇసుక, కంకర, తుప్పలను రాయవరం మండలం పసలపూడి గ్రామానికి చెందిన హై స్కూల్ తెలుగు అధ్యాపకుడు చామర్తి శ్రీనివాస గోపాలరావు తన స్వచ్ఛంద్ర సంస్థ ద్వారా పరిశుభ్ర పరుస్తున్నారు. దేశభక్తి నీ చాటుకుంటూ... దేశ సేవకు తమ సంస్థ ధ్యేయమని ఆయన నిరూపిస్తున్నారు. పరిసరాలను పరిశుభ్రతతో పాటు నేషనల్ హైవేలు ఆర్ అండ్ బి రోడ్లు పంచాయతీ రోజు రోడ్ల ప్రక్కన ఉన్న గుట్టలు మట్టి చెత్తాచెదారాలను తొలగించి వాహనదారులకు ప్రయాణికులకు వెసులుబాటు గా ప్రయాణం చేసుకునే వీలుగా తాము ఈ చర్యలు చేపడుతున్నట్లు తెలుగు పండిట్ గోపాలరావు ఆంధ్రప్రభ కు తెలిపారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలోని యానం.... ఎదురులంక (బాలయోగి) వారధి పై చెత్తా,చెదారాలను తీసుకుని పేరుకుపోయిన మట్టిని స్వచ్ఛ వారధి సంస్థ ద్వారా కొంతమంది సేవకులను పెట్టి తొలగించారు. అంతేకాదు మురమళ్ళ రాఘవేంద్ర వారధిపై ఇరువైపులా గల మట్టి ఇసుక చెత్తాచెదారాలను పరిశుభ్రపరిచారు. రామచంద్రపురం కుమ్మరి సావరానికి చెందిన స్వచ్ఛ వారధి సంస్థను నెలకొల్పి వంతెనలు ప్రక్కన ఉన్న దస్టును శ్రామికుల ద్వారా తొలగించే చర్యలు చేపట్టారు. వీరి కృషిని మురమళ్ళ గ్రామ కార్యదర్శి పంతగడ రవిరాజ్ అభినందించారు. తెలుగు పండిట్ చామర్తి శ్రీనివాస గోపాలరావు చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమాన్ని ఆయన ప్రశంసించారు. దేశభక్తితో పాటు దేశ సేవ చేయాలనే సంకల్పం తెలుగు పండిట్ గోపాలరావు ఉండడం నిజమైన సేవకు సేవా తత్పరతకు నిదర్శనం అన్నారు.

## తిరగబడ్డ లారీ



**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 2:** ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో మహిపాల చెరువు సమీపంలో మంగళవారం కాంక్రీట్ మిక్సింగ్ లారీ అదుపు తప్పి పక్కనే ఉన్న తోటలోకి తిరగబడింది. ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. స్థానికులు సహాయం తో హైడ్రాలిక్ తో లారీ ని రోడ్డు పైకి తీసుకొని వచ్చారు.

### సందిగ్ధంలో కాజులూరు మండలం - 26 గ్రామాల ప్రజలు

# ప్రభుత్వ నిర్ణయంతో కార్యాచరణ

## ఉద్యమ కార్యాచరణ దిశగా గ్రామాల నిర్ణయం




**కాజులూరు (మనసులో మాట) డిసెంబరు 2..** నియోజకవర్గం పరంగా అమలాపురం జిల్లాలో ఉన్న , రెవెన్యూ పరంగా కాకినాడ జిల్లాలో ఉన్న కాజులూరు మండలం కాజులూరు మండలం ప్రస్తుతం తీవ్ర అసంతృప్తి మేఘాలను చుట్టుముడుచుకున్నదని చెప్పాలి. ప్రభుత్వ తాజా నిర్ణయాల ప్రభావంతో మండలంలోని 26 గ్రామాల ప్రజలు తీవ్ర అయోమయంలో, భవిష్యత్తుపై అనిశ్చితిలో, తమ హక్కుల కోసం ఉద్యమం ప్రారంభించాల్సిన పరిస్థితుల్లో నిలబడ్డారు.

**ప్రభుత్వ నిర్ణయం – ప్రజల్లో అనిశ్చితి**

ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయం వల్ల గ్రామస్తుల రోజువారీ జీవనం, సంప్రదాయ వ్యవసాయ పద్ధతులు, నీటి వనరులపై ఆధారపడిన జీవనాధారం తీవ్రంగా ప్రభావితమవుతుందని ప్రజలు భావిస్తున్నారు.

అసలు నిర్ణయం ఏమిటి, దాని ప్రయోజనాలు ఏమిటి, దుష్ప్రభావాలు ఏమిటి అనే విషయాలపై అధికారులనుంచి స్పష్టమైన వివరణ లేకపోవడం ప్రజల్లో మరింత ఆందోళనకు కారణమైంది.

**26 గ్రామాల ఐక్యత – ప్రజల స్వరమే శక్తి**

కాజులూరు మండలంలోని 26 గ్రామాలు ఒకే వేదికపైకి వచ్చి సంయుక్తంగా చర్చలు ప్రారంభించనున్నాయి గ్రామ పెద్దలు, రైతు సంఘాలు, మహిళా సంఘాలు, యువజన సమితులు కలిసి పరిస్థితిని విశ్లేషిస్తూ:

ప్రభుత్వ నిర్ణయంపై స్పష్టమైన వివరణ ఇవ్వాలి

ప్రజల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలి

గ్రామాలకు నష్టం కలిగించే చర్యలు తీసుకోరాదని హామీ ఇవ్వాలి

అనే మూడు ప్రధాన డిమాండ్లను పెట్టుకోవడానికి సిద్ధమయ్యారు.

ప్రజలు చెప్పేది ఒక్కటే – "మా జీవితాలపై నిర్ణయం మాతో చెప్పకుండా ఎలా?"

గ్రామాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఇలా అంటున్నారు

మా భూములు, మా వనరులు, మా జీవితం. నిర్ణయాలు మా అభిప్రాయాన్ని తీసుకోకుండా ఎలా తీసుకుంటారు?"

అధికారులు వస్తామని చెప్తారు కానీ స్పష్టమైన సమాధానం ఇవ్వరు,ఇలాగే కొనసాగితే పెద్ద స్థాయి ఉద్యమం తప్పదు అంటున్నారు.

ఇలా ప్రతి గ్రామంలో చర్చలు ఉధృతంగా సాగే పరిస్థితులు కనబడుతున్నాయి.

**ఉద్యమ కార్యాచరణ దిశగా అడుగులు**

ప్రభుత్వం కాజులూరు మండలం పై స్పష్టమైన పట్టించుకోకపోతే, గ్రామాల ప్రజలు దశల వారీగా ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని నిర్ణయిస్తున్నారు.

ఉన్న కార్యాచరణలో భాగంగా:

**మండల కేంద్రంలో పెద్ద స్థాయి సమావేశం**

గ్రామాల నుంచి ప్రతినిధులతో ర్యాలీలు

జిల్లా కేంద్రానికి వినతిపత్రాలు

అవసరమైతే నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.

అన్ని గ్రామాలు కలిసి ఒకే ధోరణితో ఉద్యమ పంథాను నిర్ణయించుకోనున్నాయి.

ప్రజల స్వరం వినాల్సిన సమయం ప్రభుత్వం ముందు ఉంది.

కాజులూరు మండలంలోని 26 గ్రామాల ప్రజలు కోరుకునేది పెద్దది కాదువారి జీవితాలను ప్రభావితం చేసే నిర్ణయాలను వారికి తెలియజేయడం, వారి మాట వినడం.

అధికారాలు, ప్రజలు కలిసి మాట్లాడితే సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయి. కానీ ప్రజలు చెబుతున్నట్లుగా, "స్పష్టత లేకపోతే, మా హక్కుల కోసం రోడ్లపై దిగడమే మార్గం" అనే పరిస్థితి ఏర్పడుతోంది.

కాజులూరు మండలంలో జరుగుతున్న ఈ పరిణామం ప్రభుత్వం, అధికార యంత్రాంగం ప్రజలతో మమేకమై పనిచేయకపోతే ఎంత త్వరగా పరిస్థితులు ఉద్రిక్తత దిశగా వెళ్లవచ్చో స్పష్టంగా చూపిస్తోంది. 26 గ్రామాల ప్రజలు ఒక్క మాటతో చెబుతున్నారు. "మా జీవనాధారాన్ని కాపాడుకోవడమే మా ఉద్యమం.

# నేటి నుంచి హనుమద్వ్రత మహోత్సవాలు

### - తాళ్ళరేవు, పిల్లంక లలో ప్రత్యేక ఏర్పాట్లు



**తాళ్ళరేవు (మనసులో మాట), డిసెంబరు 2:** పవిత్ర హనుమత్ వ్రత మహోత్సవాలు ఈనెల మూడవ తేదీ నుంచి ఏడో తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు మండలంలోని ప్రముఖ హనుమాన్ ఆలయాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. మండల కేంద్రమైన తాళ్ళరేవు ప్రధాన రహదారిలో వేంచేసియున్న శ్రీ సువర్చలా సమేత దాసాంజనేయ స్వామి వారి ఆలయంలో ఐదు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. బ్రహ్మశ్రీ కొండవీటి సుబ్రహ్మణ్య శర్మ, శివరామకృష్ణ, శ్రీరామశర్మల నేతృత్వంలో స్వామివారికి ఉదయం సాయంత్రం విశేష పూజలు నిర్వహించనున్నారు అదేవిధంగా ఈనెల 7వ తేదీన స్వామివారికి లక్ష తమలపాకుల పూజ ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అదే రోజు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించినట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించాల్సిందిగా కోరుతున్నారు.

**పిల్లంకలో 33వ హనుమద్వ్రత వార్షికోత్సవములు**

అవధూత యోగి శ్రీ సీతారామ బాబా ఆధ్వర్యంలో పిల్లంక గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల మూడవ తేదీ బుధవారం నుంచి ఏడవ తేదీ ఆదివారం వరకు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు శ్రీ బాల భక్త ఆంజనేయ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వీటిలో భాగంగా మూడో తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు సహస్ర నామ తమలపాత్రాల పూజ, నాలుగో తేదీ గురువారం 9 గంటలకు సహస్ర తులసీదల పూజ, ఐదో తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు సహస్ర నామ చామంతి పుష్పార్చన,



ఆరో తేదీ శనివారం ఉదయం 9 గంటలకు రుద్రాభిషేకం, ఏడవ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి పల్లకి సేవ, ఉదయం 9 గంటలకు సహస్ర నిమ్మఫల పూజ, అనంతరం అన్నదాన%శీ%, తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు ఆయా పూజ కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా కోరుతున్నారు.

# నగరంలో సేవల మెరుగుదలకు కఠిన ఆదేశాల

### - ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ

**కాకినాడ(మనసులో మాట), డిసెంబర్ 2 :** కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రజా సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది కఠినంగా పనిచేయాలంటూ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సచివాలయ సిబ్బంది మరియు ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన వివిధ అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు.నగరంలో ఉన్న అనధికారిక నీటి కనెక్షన్లను ఈ నెల 10వ తేదీ లోపు తప్పనిసరిగా రెగ్యులరైజ్ చేసుకోవాలని అధికారులకు కమిషనర్ ఆదేశించారు. గడువు తీరిన తర్వాత కూడా రెగ్యులరైజేషన్ చేయని కనెక్షన్లకు నీటి సరఫరా నిలిపివేయాలన్నారు. ఈ చర్యల్లో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. అలాగే ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్ ట్యాక్స్ కలెక్షన్‌ను వేగవంతం చేయడానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ పన్నులు వసూలు చేయాలని, అదేవిధంగా పట్టణంలో ఉన్న ఖాళీ భూములను గుర్తించి సంబంధిత పన్నులు తప్పనిసరిగా వసూలు చేయాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు.



అంతేకాకుండా ప్రజల నుండి వచ్చే PGRS ఫిర్యాదులను సీరియస్‌గా పరిగణించి, సమస్యల పరిష్కారాన్ని స్వయంగా ప్రత్యక్షంగా తనిఖీ చేసి నివేదికలను ఉన్నతాధికారులకు అందించాల న్నారు. ప్రతి వార్డులో సచివాలయ సిబ్బంది స్వచ్ఛత మరియు పచ్చదనం కార్యక్రమాలను చురుకుగా అమలు చేయాలని ఇంచార్జ్ కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ పిలుపునిచ్చారు. నగర పరిశుభ్రతలో ఎవరు నిర్లక్ష్యం చూపిన కూడా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పురమిత్ర యాప్ మరియు సేవలను సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రజలు ఇచ్చే ప్రతి ఫిర్యాదును సమయానుకూలంగా పరిష్కరించేలా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. సేవల నాణ్యత పెంపు, పన్నుల వసూళ్ల బలోపేతం మరియు ప్రజా సౌకర్యాల మెరుగుదలే తమ లక్ష్యమని ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పలువురు విభాగాధిపతులు, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.





## రామచంద్రపురంలో కోలాహలంగా షష్ఠి వేడుకలు

### తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**కిర్లంపూడి (మనసులోమాట) డిసెంబర్ 02..** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి మహోత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయం వద్ద తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో మరియు సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ పర్యవేక్షణలో మంగళవారం మహా అన్న సమారాధన నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల ప్రజలు సుబ్రమణ్యేశ్వర స్వామి భక్తులు ఈ తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. జనసేన పార్టీ స్టేట్ ప్రోగ్రామింగ్ కమిటీ కోఆర్డినేటర్ తుమ్మలపల్లి సాయి చందు ఏర్పాట్లను పర్యవేక్షించారు.జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం షష్ఠి మహోత్సవాలు అనంతరం ఈ మహా అన్న సమారాదన ఏటా నిర్వహిస్తున్నామన్నారు.అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి దాదాపు 20వేల మంది పైగా భక్తులు హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ తోట సుధీర్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, కాకినాడ పార్లమెంట్ ఎలక్షన్ ఇంచార్జ్ తోట నవీన్, ఏలేరు ప్రాజెక్టు చైర్మన్ బస్వా వీరబాబు, మాజీ జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, ఎంపీపీ తోట రవి, జడ్పీటీసీ తోట గాంధీ,తామరాడ ఎంపీటీసీ గోకేడ రాజా, మాజీ ఎంపీపీ మారిశెట్టి బద్రం,రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, దాసరి తమ్మన్న దొర, వరుపుల తమ్మయ్యబాబు, సూరంపాలెం బాలు, మేడిబోయిన శ్రీను,పాఠంశెట్టి రమేష్, దాడి చిన్న బుజ్జి, గంధం ప్రభాకర్,ఎల్లపు దొరబాబు,మాదారపు వీరబాబు, మరిసే రామకృష్ణ,గవర సుధాకర్, గోనశివ, మురళి కృష్ణ, తేజ, నాని, దోసపాటి సుబ్బారావు, కాయల మణికంఠ, పాలెం బాబీ పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు జిల్లా కార్యదర్శులు, వీర మహిళలు తదితర ప్రముఖులు హాజరై సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం

# తొలి ప్రాధాన్యత

### - ప్రజా సమస్యలు పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి
### - ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి సుభాష్




**రామచంద్రపురం(మనసులో మాట) డిసెంబర్ 02..** ప్రజా సమస్యలు పరిష్కారం లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మంగళ వారం రామచంద్రపురం మంత్రి క్యాంపు కార్యాలయంలో కూటమి పార్టీ నాయకుడు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజాదర్బార్ లో పలు గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని మంత్రి సుభాష్ కు అర్జీలు సమర్పించారు. స్వీకరించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలోని సమస్యలన్నీ ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అలాగే అధికారులు దృష్టికి వచ్చిన ఏ సమస్య అయినా త్వరగా తిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఏ సమస్యఅయిన నా దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నామని ఎలాంటి సమస్యలను నా దృష్టి తీసుకురావాలని కార్యకర్తలకు ప్రజలకు సూచించారు. నన్ను గెలిపించిన ప్రతి కార్యకర్తకు ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఉండవల్లి శివ, కంచుమర్తి బాబురావు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ లో జగన్మాత శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న కంబాల వారి అనుచరులు









**గోకవరం (మనసులో మాట), డిసెంబర్ 2 :** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు తన అనుచరులతో కలిసి మంగళవారం విజయవాడ శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. గోకవరం సీఎండీ లే అవుట్ నుంచి సోమవారం రాత్రి కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సన్నిహితులు విజయవాడ బయలుదేరి వెళ్లారు. అనంతరం మంగళవారం ఉదయం అమ్మవారి ఆలయం వద్ద సిబ్బంది కంబాల శ్రీనివాసరావు వారి అనుచరులు ప్రత్యేక అంతరాలయ దర్శనం కల్పించారు. అనంతరం పండితులు వేద ఆశీర్వాదాలు అందించారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## ఈ నెల 5 న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0

**పల్నాడు, డిసెంబర్ 2 (మనసులో మాట):** ఈ నెల 5 న మెగా పేరెంట్స్ టీచర్స్ 3.0 సమావేశం నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేస్తున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించారు. పాపాయపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరుగు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 కు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పాల్గొనున్నారని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు అన్ని పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ 3.0 సమావేశ నిర్వహణపై పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన షెడ్యూల్ నిర్వహించవలసిన విధివిధానాలను ఉపాధ్యాయులకు తెలియజేశారు. దీనిలో భాగంగా దాతలు పూర్వ విద్యార్థులు ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయడం జరుగుతుందని, ముఖ్యంగా అన్ని తరగతుల విద్యార్థులకు హెచ్పిసి కార్డులు అసెస్మెంట్ బుక్ లెట్స్ అందజేయడం, వాటిని తల్లిదండ్రులకు తరగతి ఉపాధ్యాయుల ద్వారా చూపించి వ్యక్తిగతంగా వారితో మాట్లాడటం తద్వారా వారి పిల్లల యొక్క విద్యాభ్యాసంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అన్ని తరగతిలో సి డి గ్రేడ్ ల పాఠశాలకు సక్రమంగా హాజరుకాని విద్యార్థుల తల్లిదండ్రులను తప్పనిసరిగా ఈ యొక్క సమావేశానికి హాజరుకావాలని తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల మెనూతోపాటు హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులు, ఆహ్వానితులందరికీ భోజన వసతి కల్పించడం జరుగుతుందని విద్యాశాఖ అధికారులు 1,2 తెలిపారు..

## శ్రీనివాస్ మృతి పత్రికా రంగానికి తీరనిలోటు

### - యూటీఎఫ్ అధ్యక్షుడు దాడి గోవింద్



**కోటనందూరు (మనసులో మాట) డిసెంబర్ 2..** కోటనందూరు సీనియర్ జర్నలిస్ట్ ఎల్వి ఎస్ త్రిమూర్తులు అలియాస్ శ్రీనివాస్ అకాల మరణం పట్ల యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు దాడి గోవిందరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు.నాలుగు రోజుల క్రితం తునిలో ప్రమాదానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతూ అకాల మరణం చెందిన జగన్నాధపురం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు శ్రీనివాస్ మరణం బాధాకారం అని అని ఆయన అన్నారు. పెన్ పవర్,అక్షర,విజేత వంటి పత్రికలలో పాత్రికేయునిగా ఎన్నో సామాజిక సమస్యలను అంకిత భావంతో ప్రభుత్వం దృష్టికి పత్రికల ద్వారా చేర వేసి పత్రికా విలువలను కాపాడారని ఆయన తెలిపారు.యూటీఫ్ పరంగా ఏ విద్యారంగ సమస్య తెలియచేసినా వెంటనే ఆయన తమ పత్రిక ద్వారా స్పందన తెలియచేసే వారు అని ఆయన అన్నారు.శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.సంతాపం తెలియచేసిన వారిలో ప్రముఖ చలన చిత్ర నటుడు మహర్షి రమణ, అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు లక్కాకుల బాబ్జి,స్థానిక వ్యాపారులు ముత్యాల విజయ్,కె సూరిబాబు, ఉపాధ్యాయులు పి అర్జునరావు,డి శివ కుమార్,ఎస్ తాజుద్దీన్ బాబా ఉన్నారు.

## పిటిఎం లను రాజకీయ ప్రచార వేదికలుగా మార్చవద్దు

### - సిపిఎం పార్టీ విజ్ఞప్తి

**తాళ్ళరేవు (మనసులో మాట), డిసెంబరు 2:** ఈ నెల 5న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో జరగనున్న మెగా పేరెంట్, టీచర్ సమావేశాలలో పాల్గొనమని తెలుగుదేశం కార్యకర్తలకు ముఖ్యమంత్రి పిలుపునివ్వడం తీవ్ర అభ్యంతరకరమని, అధికారిక కార్యక్రమాల్లో తమ పార్టీ కార్యకర్తలను పాల్గొనమని చెప్పడం పార్టీ, ప్రభుత్వ కార్యకలాపాలకు తేడా లేకుండా చేయడమేనని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు ఒక ప్రకటన లో ప్రభుత్వాన్ని విమర్శించారు. పాఠశాల అకడమిక్ కార్యకలాపాలను అధికార పార్టీ రాజకీయ ప్రచారానికి వినియోగించుకోవడం సరైనది కాదని, విద్యా కమిటీలు, తల్లిదండ్రులు ,విద్యార్థి ,ఉపాధ్యాయ సంఘాలను మాత్రమే వీటికి అనుమతించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. బయట వ్యక్తులు విద్యార్థి సంఘాలు, విద్యాసంస్థల్లోకి ప్రవేశించరాదని ఒక ప్రక్క జీవో ఇచ్చి మరో ప్రక్కన తమ పార్టీ కార్యకర్తలను మాత్రం విద్యాసంస్థల్లో జరిగే సమావేశాలలో పాల్గొనమని చెప్పడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనం అని అన్నారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా గతంలో ఇచ్చిన జీవోను వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ బడులు బలోపేతానికి కసరత్తు

### - డిసెంబర్ 5న మెగా పి.టీ.ఎం ఏర్పాట్ల లో విద్యాశాఖ




**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 2:** ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల బలోపేతం, విద్యార్థుల నమోదు లక్ష్యంగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించేందుకు రాష్ట్ర విద్యాశాఖ చర్యలు చేపట్టింది. దీనికి మెగా పీటీఎం 3.0గా నామకరణం చేశారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ఆందోళనకరంగా ఉంది. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించేందుకు, సమాజ భాగస్వామ్యం పెంచేందుకు, విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు తెలియజేసేందుకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేసేలా అవసరమైన సూచనలను తల్లిదండ్రుల నుంచి సేకరించడం, పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అర్థించడం వంటి అంశాల ప్రాతిపదికగా ఈ సమావేశాలు నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈ నెల 5వ తేదీ ఈ సమావేశాన్ని జిల్లా వ్యాప్తంగా 1271 ప్రాథమిక పాఠశాల లు, 72 ప్రాథమికొన్నత పాఠశాలలు, 237 ఉన్నత పాఠశాలలు, 13 జూనియర్ కళాశాలలు కలిపి మొత్తం జిల్లాలో 1.50 లక్షలు మంది విద్యార్థుల తో నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సమావేశాలను ఉప విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్షా సెక్టోరల్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ చేయనున్నారు.

**విద్యార్థుల ప్రగతి నివేదికలు:**

ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇప్పటికే రెండు ఫార్మేటివ్, సమ్మేటివ్-1 పరీక్షలు నిర్వహించారు. వీటిలో విద్యార్థులు సాధించిన మార్కులను ప్రగతి నివేదికల్లో పొందుపర్చి తల్లిదండ్రులకు అందించనున్నారు. ఈ ప్రగతి నివేదికల్లోనే విద్యార్థుల హాజరు, క్రీడా ప్రగతి, వ్యక్తిగత ఆరోగ్యాంశాలు పొందుపరచనున్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్ అధికంగా వినియోగించకుండా తల్లిదండ్రులకు ఈ సమావేశాల వేదికగా అవగాహన కల్పించనున్నారు. సైబర్ నేరాలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు మహిళా పోలీసుల ద్వారా అవగాహన కల్పిస్తారు. ఇదే సందర్భంలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తారు. విద్యార్థులతో పాటుగా మెగా పి.టీఎం రోజు తల్లులకు రంగవల్లులు పోటీలు, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించనున్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పూర్వ విద్యార్థులను ఆహ్వానించి వారు సాధించిన విజయాలను తెలియజెప్పేలా చర్యలు తీసుకుంటారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశాలు మధ్యాహ్నం ఒంటిగంటకు సహ ఫంక్తి భోజనంతో ముగియనున్నాయి. ఈ సమావేశాలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలను మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.

# బెస్ట్ ల్యాబ్ టెక్నీషియన్ అవార్డు అందుకున్న షమ్మి



**కోటనందూరు (మనసులో మాట) డిసెంబర్ 2..** కాకినాడ జిల్లా, కోటనందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న షేక్ షమ్మీ ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ అవార్డు అందుకున్నారు. ఈ నెల డిసెంబర్ 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని కాకినాడలో జరిగిన ఒక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మనీషా మరియు జిల్లా వైద్యాధికారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కోటనందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ యామిని కావ్య, డాక్టర్ సుధాకర్ ల ఆధ్వర్యంలో షమ్మీ ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఎక్కువ రక్త పరీక్షలు కోటనందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగాయని అందువలన షమ్మీ కి ఈ అవార్డు రావడం జరిగిందని, పనిచేసే వారికి ఇటువంటి గుర్తింపు లభిస్తుందని, ఈమెను అందరూ ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ కెవి నర్సమ్మ ,హెచ్ వి మేరీ, హెచ్ఎస్ విజయకుమార్, షేక్ షమ్మీ తండ్రి అహ్మద్ షా, ఏఎన్ఎంలు, ఆశాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 2006 లో శంకరగుప్తం మేజర్ డ్రైయిన్ లో జరిగిన

# అభివృద్ధి పనులపై నివేదిక సమర్పించాలి

### - డ్రైనేజీ ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన కలెక్టర్



**అమలాపురం (మనసులోమాట) డిశంబరు 2 :** మలికిపురం మండలం శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ 2006 లో నిర్వహించిన ఆరుగురు సభ్యుల కమిటీ నివేదిక అనంతరం ఆ ప్రకారం జరిగిన అభివృద్ధి పనులను గూర్చి నివేదిక రూపొందిం చి సమర్పించాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ డ్రైనేజీ విభాగ ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డ్రైనేజీ జలవనరుల శాఖ ఇంజ నీర్లతో శంకర గుప్తం మేజర్ డ్రెయిన్ చింతల మోరీ నుండి 23 కిలోమీటర్ల పొడవునా వైనతేయ నదివరకు ఆరుగురు సభ్యులకు కమిటీ అధ్యయన నివేది కలపై ఇంజనీర్లతో సమీక్షించారు. మేజర్ డ్రెయిన్ పూడిక తీతకు నోచుకోని కారణంగా సంభవిస్తున్న నష్టాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. డ్రెయిన్ కుసంబంధి జరిగిన పనులపై ఇంజనీర్ల ద్వారా ఆరా తీశారు. డ్రైనేజీ దిగువ భాగం నుండి సముద్రపు ఆటుపోట్ల వల్ల ఏ మేరకు సముద్రపు నీరు కలుషితం కాబడి వరి పంటలు ముం పు కొబ్బరి తోటలు చనిపో వడానికి గల కారణాలను అన్వేషించేందుకు %ాxణూ=% సర్వే బృందంతో మరొక దపా సమావేశం ఈనెల 11వ తేదీన నిర్వహించడం జరుగు తుందని తదనుగుణంగా టైడల్ బ్యాంక్ పర్యావరణ కాలుష్యం డ్రెడ్జింగ్ తదితర అంశా లపై మరింత స్పష్టత రానున్నదన్నారు. నరేగా అనుసంధానంతో అటవీ శాఖ టైడల్ బ్యాంక్ పై మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టిం దన్నారు కుండలేశ్వరం నుండి బీచ్ వెంబడి ఓడరేవరకు టైడల్ బ్యాంకు రోడ్డు నిర్మాణానికి సాధ్యసాధ్యాలపై అధ్యయ నం చేయాలని సూచించా రు. త్వరలో శంకర్ గుప్తం మేజర్ డ్రెయిన్ అభివృద్ధి అంశాల పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు ఈ కార్యక్రమంలో డ్రైనేజీ విభాగం కార్యనిర్వా కహక ఇంజనీర్ ఎం వి వి కిషోర్, జల వనరుల శాఖ పర్య వేక్షకు ఇంజనీర్ గోపీనాథ్ ఈఈ వెంకటేశ్వరరావు డీఈలు ఏఈలు పాల్గొన్నారు.

# దివ్యాంగులు అన్నిరంగాల్లో రాణించాలి



**కాకినాడ (మనసులో మాట), డిసెంబరు 2:** ది వ్యాంగులు సామాజికంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ అన్నారు. మంగళవారం కాకినాడ పి ఆర్ కాలేజీ లో. రాష్ట్ర సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డిస్టిక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ సి డబ్ల్యూ ఎస్ ఐ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ముఖ్యఅతిథి ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దివ్యాంగులు అందరితో సమానంగా అన్ని క్రీడల్లో రాణించాలని అన్నారు. .దివ్యాంగ విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు. బిజెపి పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సాలిగ్రామ లక్ష్మీప్రసన్న , జిల్లా సహిత విద్య జిల్లా కోఆర్డినేటర్ గిరిప్రసాద్ మాట్లాడారు. జిల్లాస్థాయిలో గెలుపొం దిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని, వారికి కావాల్సిన శిక్షణ కూడా ఇప్పిస్తామని చెప్పారు. అనంతరం జాతియస్థాయి క్రీడ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. దివ్యాంగులు ప్రతిరోజు ఆటలు ఆడడం ద్వారా మానసిక ఉల్లాసం తో పాటు శారీరక సామర్థ్యం ఆత్మ స్థైర్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, ఎంఇఓ1 కాకినాడ అర్బన్ టి సుబ్బారావు, ఎంఇఓ2 కాకినాడ అర్బన్ సిహెచ్ రవి, కోరమాండల్ సిఎస్ఆర్ ఏజీఎం వంశీకృష్ణ, గిరి ప్రసాద్, దుర్గా ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ వంకాయల రాజకుమార్ స్వాతి, పాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.



### జగ్గంపేట పాస్టర్స్ రివైవల్ ఫెలోషిప్

# ఫ్యామిలీ క్రిస్మస్ సెలబ్రేషన్స్

**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 2...** జగ్గంపేట స్థానిక పాస్టర్ జి శామ్యూల్ జాషువ చర్చ్ నందు అత్యంత ఘనంగా జగ్గంపేట పాస్టర్ రివైవల్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్స్ ఫ్యామిలీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జగ్గంపేట పాస్టర్స్ రివైవల్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షుడు పాస్టర్ వెలిశెట్టి రాంబాబు మాట్లాడుతూ ఈ క్రిస్మస్ సెలబ్రేషన్ కు జగ్గంపేట మండలంలో ఉన్న పాస్టర్స్ అందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి దేవుని ఆరాధన పరిచారని ఈ క్రిస్మస్ సెలబ్రేషన్ ముఖ్య అతిథులుగా వాక్య సందేశము తెలుపుటకు పాస్టర్ ప్రవీణ్ విచ్చేసి అనేక క్రైస్తవ విషయాలపై వచ్చిన వారందరికీ వివరిస్తూ క్రిస్మస్ సందేశాన్ని అందరికీ వివరించారని, మరియు ఈ క్రిస్మస్ లో ప్రముఖులు దైవ సేవకుడు అయినటువంటి కాకినాడ జిల్లా పాస్టర్ ఫెలోషిప్ సెక్రటరీ ఐ.సుదర్శన్ రావు మరియు కాకినాడ జిల్లా ట్రెజరర్ పి సురేంద్ర కుమార్, జిల్లా నాయకుడు జాన్ డానియల్ , మరియు పాస్టర్స్ బి క్రిస్టఫర్ ,శామ్యూల్ జాషువా ,మోర్త డేవిడ్ రాజ్ , సిహెచ్ దేవదాస్ రాజేష్ ఇలా అనేకమంది దైవ సేవకులు ఈ కార్యక్రమానికి హాజరై దేవుని ఘనపరచారని తెలిపారు.ఈ యొక్క క్రిస్మస్ ను రివైవల్ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు చింతారపు యోహాను అధ్యక్షతన చాలా ఘనంగా నిర్వహించారని అతనికి వారి కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.మరియు క్రీస్తు లోకానికి వచ్చి ఉన్నారని ఆయన నీతి సూర్యుడు వలే వేల్చాడని ఆయనకు సువార్తను ఈ లోకానికి పంచాలని ప్రపంచమంతా శాంతిగా ఉండాలని ప్రతి కుటుంబం లో క్రిస్మస్ వెలుగులు కలగాలని ఈ క్రిస్మస్ ద్వారా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.


## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబర్ 2..** తిరుమల శ్రీవారిని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, కోటనందూరు మండలం యూత్ కమిటీల పరిశీలకుడు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ఉదయం దర్శించుకున్నారు. వీఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వారికి వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ టీటీడీ బోర్డు చైర్మన్ బి ఆర్ నాయుడు ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ బోర్డు సభ్యుడుగా తిరుమలలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారని ముఖ్యంగా వైకుంఠం నుండి భక్తులకు దర్శనం కల్పించడం, నాణ్యమైన నిత్యవసర వస్తువులతో అన్నదానం, ప్రసాదం తయారీ వంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఆ కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు జగ్గంపేట నియోజకవర్గ ప్రజలందరి పైన ఉండాలని కోరుకున్నానని అన్నారు.

## ప్రార్థించే పెదవుల కన్నా - సాయం చేసే చేతులుమిన్న

### - పాటంశెట్టి సూర్యచంద్ర



**కిర్లంపూడి (మనసులోమాట) డిసెంబరు 2..** ఎలక్ట్రికల్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో చాతి భాగం క్రింద నుండి శరీరం అంతా నిస్సత్తువుగా మారడంతో జీవించడానికి అవకాశం లేని పరిస్థితుల్లో జీవితం మీద విరక్తి చెందిన కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామస్తుడు పీతల వీర వెంకటసత్యనారాయణ కు మందులు, వైద్యంతో పాటు కుటుంబ పోషణ కష్టంగా ఉందని ఆదుకోవాలని కోరడంతో ప్రభుత్వం ద్వారా పింఛన్ పెరిగేలా ఏర్పాటు చేయడంతో పాటు కుటుంబ పోషణకు ఉపాధి కల్పించడం జరిగిందని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు.భవన నిర్మాణాలకు అద్దెకు తీసుకుని వెళ్లే అవసరమైన పిల్లర్ బాక్సులు, గెడెంచీలు, వాటర్ డ్రమ్ములు, ఐరన్ తడికలు,గమేలాలు, పారలు మొదలగు సామాగ్రి మిత్రుల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని సూర్యచంద్ర తెలిపారు.

### వాడపల్లి వెంకన్న ఆలయ అభివృద్ధికి

## రూ. 1 లక్ష 60వేలు విరాళం

**కొత్తపేట (మనసులోమాట) డిసెంబరు 2..** ఏడు శనివారాల వెంకన్నగా పేరుపొందిన వాడపల్లి వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి నిడదవోలు మండలం పురుషోత్తపల్లి గ్రామానికి చెందిన సిరాపురపు కాశీ విశ్వనాథ్,శేషగిరి శ్రావణ్ కుమార్ కుటుంబ సభ్యులు 1 లక్ష, 61వెయ్యి, 123,ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు కు అందజేశారు. దాతల కు స్వామి ప్రత్యేక దర్శనం చేయించి వేద ఆశీర్వచనం, స్వామి చిత్రపటాన్ని, అందజేశారు





## జనావాసాల మధ్య పెట్రోల్ బంక్ కు అనుమతి ఎలా ఇచ్చారు

- పాడా పిడికి సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ ఫిర్యాదు
- అగ్ని ప్రమాదం సంభవిస్తే తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన
- ఆర్టీసీ కాంప్లెక్స్ అవుట్ గేటు నుండి వచ్చే బస్సులు బంకునుండి బయటకు వచ్చే వాహనాలతో ప్రమాదాలు జరిగే అవకాశం
- ఏ నియమాల ప్రకారం అధికారులు అనుమతి ఇచ్చారంటూ పాడా కార్యాలయంలో ఫిర్యాదు చేసిన వైనం

**పిఠాపురం,( మనసులో మాట) డిసెంబరు 1:** పిఠాపురం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో జనావాసాల మధ్య నూతన పెట్రోల్ బంక్ నిర్మాణం చేయడం ప్రమాదకరమని సిపిఐ నాయకులు పాడా కార్యాలయంలో సోమవారం ఫిర్యాదు చేశారు. సిపిఐ నాయకులు సాక రామకృష్ణ పాడా ఇన్చార్జి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావుకు పెట్రోల్ బంక్ అనుమతులు రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగితే పరిసర ప్రాంతాలలో తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. పెట్రోల్ బంకు పరిసర ప్రాంతాలలో షాపింగ్ మాల్స్,కాంప్లెక్స్ తో నిత్యం రద్దీగా ఉంటుందన్నారు. బస్టాండ్ అవుట్ గేటు నుండి బయటకు వచ్చే బస్సులకు బంకులో నుండి వచ్చే ట్రాఫిక్ వలన తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. ఎదురెదురుగా వాహనాలు రావడం వలన తరచూ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. అధికారులు ఇవేమీ పట్టించుకోకుండా ఏ విధంగా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. ఎదురుగా ఉన్న బీబీసీ చర్చ్ భక్తులకు తీవ్ర ఆటంకంగా ఉంటుందని తెలిపారు. సదరు సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మున్సిపల్,రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు అందించిన స్పందించకపోవడం పట్ల పలు అనుమానాలకు తావుతీస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బల్ల సురేష్,సత్యనారాయణ, ఖండవల్లి సుబ్బారావు, ఎం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు బాసటగా ఎన్టీఆర్ భరోసా

- పార్టీలకు అతీతంగా పింఛన్లు, సంక్షేమం
- అన్ని వర్గాల అభివద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సుభాష్



**రామచంద్రపురం(మనసులో మాట)డిశంబరు 01..** ఎన్టీఆర్ భరోసా నిరుపేదల బతుకుల్లో ఆసరాగా, అండగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం రాజీలేకుండా పనిచేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురం పురపాలక సంఘం పరిధిలోని 5, 6 వార్డుల్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ వారిని ఆప్యాయంగా పలకరిస్తూ.. వారి క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 17 నెలల కాలంలోనే రూ. 50,763 కోట్లు ఎన్టీఆర్ భరోసా పింఛన్లుగా అందించామన్నారు. ఇది దేశంలోనే అతిపెద్ద నగదు బదిలీ కార్యక్రమంగా అభి వర్ణించారు. పార్టీలకు అతీతంగా పింఛన్లు, సంక్షేమం అందిస్తున్నామని, పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛను అందిస్తూ దేశంలోనే ఎక్కువ పెన్షన్ అందించే రాష్ట్రంగా నిలిచామన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ సంపూర్ణంగా అమలు చేసామన్నారు. స్త్రీ శక్తి , తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారు. అలాగే పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల కడుపు నింపుతున్నామన్నారు. జీఎస్టీ రేట్లు భారీగా తగ్గించి ప్రజలకు మేలు జరిగేలా చేసామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చామన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా కూటమి

# అనపర్తిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'ప్రజా దర్బార్'

### - ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 2:** అనపర్తి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం వేదిక "ప్రజా దర్బార్" కార్యక్రమంలో, ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీక రించిన అనపర్తి ఎమ్మెల్యేనల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టిడిపి యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఈరోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, అనపర్తి ఎంపీడీఓ కార్యాలయంలో "ప్రజా దర్బార్" నిర్వహించడం జరిగిందని, ఉదయం 10 గంటలకు ప్రారంభించడం, రెండు గంటల వ్యవధిలో దాదాపుగా 75 పిర్యాదులు ప్రజల నుండి స్వికరించడం జరిగిందని, అనపర్తి జిబిఆర్ కాలేజ్ యాజమాన్యానికి, ఆర్ అండ్ బి మరియు పంచాయతీ రాజ్ శాఖలకు సంబంధించిన భూమి ఆక్రమణ గురిమైందని, అధికారులు నాలుగు నెలలు క్రితం నోటీసులు ఇవ్వడం జరిగిందని, యాజమాన్యం అధికారులకు ఏదో ఒక సాకు చెబుతూ తాత్సారం చేస్తున్నారని, నాలుగు నెలలుగా వ్యవధి అడుగుతూ వచ్చారని, అధికారులు కూడా వ్యవధి ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఈ ప్రజా దర్బార్ లో పిర్యాదు అందిందని, ఈ విషయాన్ని ఆర్డీవో దృష్టికి, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళడం జరుగుతుందని, అదే విధంగా,అనపర్తి గాంధీ బొమ్మ నుండి ఐ ఎల్ టి డి రోడ్డు వరకు రోడ్డు ఆక్రమణలుపైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. గత వైఎస్ఆర్సిపి గవర్నమెంట్ లో ఏ విధంగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని, ఇవాల్టికి వాటిని ప్రభుత్వ పరం చేయడం కోసం ఎందుకు సందేహిస్తున్నారని, ఇవాళ ఏదైతే ఇక్కడికి వచ్చిన సమస్యలపై, ఏదైతే ఫిర్యాదులు వచ్చినాయో వీటన్నిటిని దశలవారీగా వాటిని పరిష్కారం చేసి, సంబంధిత ఫిర్యాదుదారునికి మరల సక్రమంగా వాటికి సమాచారం అందించడం జరిగే విధంగా, చర్యలు తీసుకోవడం జరుగుతుంది అదే విధంగా ముఖ్యమంత్రి కార్యాలయంతో కూడా అనుసంధానం చేయడానికి అధికారులు ఉన్నారు, ఇక్కడ అన్ని ఫిర్యాదులు ముఖ్యమంత్రి కార్యాలయానికి రిపోర్ట్ చేయడం జరుగుతుంది. అక్కడ పరిష్కారం చేయాల్సిన విషయాల్ని అక్కడ పరిష్కారం చేసి, తొందరలోనే వీటన్నిటిని పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తామని, ఈ కార్యక్రమంలో అత్యద్భుతమైన స్పందన ఉందని తప్పనిసరిగా వచ్చిన అందరికీ వారి ఫిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు,నాలుగు మండలాల కూటమి నాయకులు,నాలుగు మండలాల అధికారులు పాల్గొన్నారు.

# చేబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విషాదం

### అర్ధరాత్రి తాళం వేసి, వైద్యులు లేకపోవడంతో వ్యక్తి మృతి



**గొల్లప్రోలు (మనసులో మాట) డిసెంబరు 2:** గొల్లప్రోలు మండలం పరిధి చేబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద తాళాలు వేసి వైద్యులు అందుబాటులో లేకపోవడం వలన ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ విషయం పై టిఫిన్ హొటల్ యజమాని తాటికొండ నాగబాబు మాట్లాడుతూ శరభవరం గ్రామానికి చెందిన మాణిక్యం (45) స్థానికంగా తన వద్ద టిఫిన్ సెంటర్లో పని చేసే వ్యక్తి అని, సోమవారం అర్ధరాత్రి ఆరోగ్యం క్షీణించడంతో అతడిని వెంటనే స్థానిక చేబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావడం జరిగిందని, అయితే ఆసుపత్రికి చేరుకున్నప్పటికీ గేటుకు తాళం వేసి ఉండటం, అక్కడ వైద్య సిబ్బంది ఎవరూ అందుబాటులో లేకపోవడం వలన, ఏమి చేయాలో అర్ధం కాక వెంటనే అత్యవసర పరిస్థితి కావడంతో వెంటనే 108 అంబులెన్స్ సేవలకు కాల్ చేశాం అని. కానీ గంటన్నర దాటినా అంబులెన్స్ రాలేదు అని వాపోయాడు. చికిత్స అందకపోవడంతో మాణిక్యం ఆసుపత్రి గేటు వద్దే చివరి శ్వాస విడిచాడు అని కన్నీటి తో ఆవేదన వ్యక్తం చేసారు.

ఈ విషాద ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో రాత్రి సమయాల్లో కూడా వైద్యులు విధుల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అలాంటి నిర్లక్ష్యం మరలా పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర క్యాన్సర్ చికిత్సకు కొత్త దిశ

### ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నపై కేంద్రం కీలక సమాధానం



**కాకినాడ మనసులో మాట డిసెంబర్ 2..** ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర క్యాన్సర్ చికిత్స సేవలను విస్తరించేందుకు అవసరమైన కేంద్ర సహకారం పై దృష్టి సారిస్తూ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మంగళవారం సభలో ప్రశ్న లేవనెత్తారు. ఆయన ప్రశ్నకు స్పందించిన కేంద్ర ఆయుష్ శాఖ రాష్ట్ర మంత్రి (స్వతంత్ర హెూదా) ప్రతాప్ రావ్ జాధవ్, దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న సమగ్ర క్యాన్సర్ కేర్ కార్యక్రమాలు మరియు ఆంధ్రప్రదేశ్‌కు వాటి ద్వారా లభిస్తున్న ప్రయోజనాలను వివరించారు.

ఆధునిక వైద్యం మరియు ఆయుష్ చికిత్సలను కలిపి రోగులకు సమగ్ర సహాయం అందించే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం బలంగా ప్రోత్సహిస్తున్నదని. ఇందుకోసం కొట్టక్కల్ ఆర్య వైద్యశాల, ముంబై టాటా మెమోరియల్‌లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయబడగా, ఏఐఐఏ- ఏఐఎంఎస్ ఝజ్జర్ మరియు గోవా మెడికల్ కాలేజ్‌లలో సంయుక్త పరిశోధన యూనిట్లు పనిచేస్తున్నాయని వివరించారు.

ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశంతో ఆరోగ్యరంగంలో సమగ్ర వైద్య విధానాలపై రాష్ట్రం తీసుకుంటున్న చర్యలకు అనుకూలంగా, కేంద్రం ఇచ్చిన సమాధానం రాష్ట్రానికి మరింత బలాన్నిచ్చేలా ఉంది. కృష్ణా జిల్లాలో సి సి ఆర్ హెచ్ , డి జి హెచ్ ఎస్ సంయుక్తంగా 2017%-%2020 మధ్య అమలు చేసిన పైలట్ ప్రాజెక్ట్‌లో హెూమియోపతి, యోగా పద్ధతులను ఎన్ పి సి డి సి ఎస్ ప్రభుత్వ కార్యక్రమంతో కలిపి క్యాన్సర్ రోగులకు సాయం అందించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రంలో సమగ్ర చికిత్సకు మంచి పునాది వేసిందని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా తిరుపతిలో కొనసాగుతున్న సిద్ధ వైద్య పరిశోధన విభాగం %-% స్విమ్స్ సంయుక్త కార్యక్రమం ద్వారా క్యాన్సర్ రోగులకు అందుతున్న సమగ్ర వైద్య సహాయాన్ని కూడా కేంద్రం ప్రశంసించింది.

ఎంపీ సానా సతీష్ బాబు ఈ సమాధానంపై స్పందిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని జిల్లాలకు సమగ్ర క్యాన్సర్ చికిత్స సౌకర్యాలను విస్తరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. సమగ్ర వైద్యం రోగుల ఆరోగ్యానికి మాత్రమే కాదు కుటుంబాలకు ధైర్యాన్ని ఇస్తుంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో సమన్వయం కొనసాగిస్తాను అని వెల్లడించారు.పార్లమెంట్ లో చర్చ వల్ల ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర క్యాన్సర్ చికిత్స సేవలను వేగంగా విస్తరించే మార్గాన్ని సృష్టిస్తోందని ఆరోగ్య నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

## పాఠశాల కుల వివక్ష ఘటనపై చర్యలు తీసుకోవాలి

### - ఎస్ఎఫ్ఐ డిమాండ్



**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 2 :** యు కొత్తపల్లి మండలంలోని యండపల్లి ప్రభుత్వ పాఠశాలలో డిసెంబర్ 1న చోటుచేసుకున్న కుల వివక్ష ఘటనను భారత విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సిహెచ్ లోవరాజు తీవ్రంగా ఖండించారు. సమాచారం అందుకున్న ఎస్ఎఫ్ఐ బృందం మంగళవారం ఎండపల్లి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి బాధితులైన విద్యార్థులతో మాట్లాడారు. కుల వివక్ష పై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ లోవరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ప్రకారం ఏ వ్యక్తి పట్ల కులమత ప్రాంతలింగ వివక్ష చూపకూడదని స్పష్టం చేశారు. పాఠశాలలను విద్యార్థులకు ఎలాంటి కుల వివక్ష లేకుండా విద్యను అందించాలని డిమాండ్ చేశారు . ఈ ఘటనపై సంబంధిత ఉపాధ్యాయులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంఈఓ బుర్ర వేణుగోపాల్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ ఇప్పటికే ఉపాధ్యాయులను మందమించామని భవిష్యత్తులో ఎలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వడ్డీ కాసులు సహా ఇతర సభ్యులు పాల్గొన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఘటనలు జరగకుండా చూడాలని లోవరాజు విజ్ఞప్తి చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగిస్తామని విద్యార్థుల హక్కుల కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎస్ఎఫ్ఐ నాయకులు పునరుద్ఘాటించారు.





## ఉద్యోగ కల్పనే లక్ష్యం

**కాకినాడ(మనసులో మాట), డిసెంబరు 2:** వికాస ఆధ్వర్యంలో టాటా ఎలక్ట్రానిక్స్, హెూసూర్ (బెంగళూర్) కంపెనీలో మొబైల్ ఆపరేటర్ ఉద్యోగానికి ఎంపికైన సుమారు 150 మంది అభ్యర్థులను బస్సుల్లో మంగళవారం కలెక్టరేట్ నుండి కంపెనీకి పంపించారు. ఈ కార్యక్రమానికి డీఆర్వో శ్రీ వెంకటరావుగారు ముఖ్య అతిథిగా పాల్గొని అభ్యర్థులు బయల్దేరే బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికి ఉచిత రవాణా సౌకర్యం ఏర్పాటు చేసినందుకు వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. లచ్చారావుగారిని అభినందించారు. ఈ సందర్భంగా పి.డి లచ్చారావుగారు మాట్లాడుతూ టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఇప్పటివరకు బ్యాచ్ల వారీగా సుమారు 500 మంది అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో వికాస మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట ఆశా కిరణం

### - సీ.ఎం రిలీఫ్ ఫండ్... విప్ దాట్ల సుబ్బరాజు



**ఐ. పోలవరం,( మనసులో మాట) డిసెంబర్ 2..** సమాజంలో పేదల పాలిట ఆశా కిరణం సీఎం రిలీఫ్ ఫండ్ అని ప్రభుత్వ శాసనసభ విప్ ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ( బుచ్చిబాబు) అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ నుండిఆపదలో అండగా %-% 80 కుటుంబాలకు 43.41 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయము మంజూరు అయింది. ముమ్మిడివరం నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా దాదాపు కోట్లాది రూపాయలు నిధులు ఎంతోమంది అనారోగ్యం బారిన పడిన వారికి తీసుకువచ్చి వారి ఆరోగ్యాలు బాగు చేస్తున్నామని ఎమ్మెల్యే బుచ్చిబాబు తెలిపారు. ప్రజాసేవ తన ధ్యేయమన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 80 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 43.41 లక్షల సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయాన్ని ఆయన కూటమి నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు "ప్రజలకు అత్యవసర వైద్య పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణ సహాయం అందించేందుకు సీఎంఆర్ఎఫ్ కీలకమైన పథకం. ఆపదలో ఉన్న కుటుంబాలకు ఇది ఆశాకిరణంలా నిలుస్తోంది. మరెవరైనా ఇబ్బందుల్లో ఉన్నా మా కార్యాలయాన్ని సంప్రదించాలని కోరుతున్నాను" అని అన్నారు. రాష్ట్ర తెలుగు యువత సీనియర్ ప్రతినిధి దాట్ల పృథ్వీరాజ్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి గుత్తుల సాయి, మండల టిడిపి అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు, టిడిపి నాయకులు జంపన భీమరాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు దూలిపూడి రాంబాబు, ఆకుల సత్తిబాబు, ఉద్దిస బుజ్జి, గోడి శేఖర్, గంజా శ్రీను, నడింపల్లి సుబ్బరాజు, కట్ట సత్తిబాబు, ఏలూరు మూర్తి, సంఘాని వెంకటేష్, కూటమి సీనియర్ నేతలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర క్యాన్సర్ చికిత్సకు కొత్త దిశ

### ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నపై కేంద్రం కీలక సమాధానం



**కాకినాడ మనసులో మాట డిసెంబర్ 2..** ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర క్యాన్సర్ చికిత్స సేవలను విస్తరించేందుకు అవసరమైన కేంద్ర సహకారం పై దృష్టి సారిస్తూ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మంగళవారం సభలో ప్రశ్న లేవనెత్తారు. ఆయన ప్రశ్నకు స్పందించిన కేంద్ర ఆయుష్ శాఖ రాష్ట్ర మంత్రి (స్వతంత్ర హెూదా) ప్రతాప్ రావ్ జాధవ్, దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న సమగ్ర క్యాన్సర్ కేర్ కార్యక్రమాలు మరియు ఆంధ్రప్రదేశ్‌కు వాటి ద్వారా లభిస్తున్న ప్రయోజనాలను వివరించారు. ఆధునిక వైద్యం మరియు ఆయుష్ చికిత్సలను కలిపి రోగులకు సమగ్ర సహాయం అందించే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం బలంగా ప్రోత్సహిస్తున్నదని. ఇందుకోసం కొట్టక్కల్ ఆర్య వైద్యశాల, ముంబై టాటా మెమోరియల్‌లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయబడగా, ఏఐఐఏ- ఏఐఎంఎస్ ఝజ్జర్ మరియు గోవా మెడికల్ కాలేజ్‌లలో సంయుక్త పరిశోధన యూనిట్లు పనిచేస్తున్నాయని వివరించారు.

ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశంతో ఆరోగ్యరంగంలో సమగ్ర వైద్య విధానాలపై రాష్ట్రం తీసుకుంటున్న చర్యలకు అనుకూలంగా, కేంద్రం ఇచ్చిన సమాధానం రాష్ట్రానికి మరింత బలాన్నిచ్చేలా ఉంది.

కృష్ణా జిల్లాలో సి సి ఆర్ హెచ్ , డి జి హెచ్ ఎస్ సంయుక్తంగా 2017%-%2020 మధ్య అమలు చేసిన పైలట్ ప్రాజెక్ట్‌లో హెూమియోపతి, యోగా పద్ధతులను ఎన్ పి సి డి సి ఎస్ ప్రభుత్వ కార్యక్రమంతో కలిపి క్యాన్సర్ రోగులకు సాయం అందించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రంలో సమగ్ర చికిత్సకు మంచి పునాది వేసిందని ఆయన అభిప్రాయపడ్డారు.

అదేవిధంగా తిరుపతిలో కొనసాగుతున్న సిద్ధ వైద్య పరిశోధన విభాగం – స్విమ్స్ సంయుక్త కార్యక్రమం ద్వారా క్యాన్సర్ రోగులకు అందుతున్న సమగ్ర వైద్య సహాయాన్ని కూడా కేంద్రం ప్రశంసించింది.

ఎంపీ సానా సతీష్ బాబు ఈ సమాధానంపై స్పందిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని జిల్లాలకు సమగ్ర క్యాన్సర్ చికిత్స సౌకర్యాలను విస్తరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. సమగ్ర వైద్యం రోగుల ఆరోగ్యానికి మాత్రమే కాదు కుటుంబాలకు ధైర్యాన్ని ఇస్తుంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో సమన్వయం కొనసాగిస్తాను అని వెల్లడించారు.పార్లమెంట్ లో చర్చ వల్ల ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర క్యాన్సర్ చికిత్స సేవలను వేగంగా విస్తరించే మార్గాన్ని సృష్టిస్తోందని ఆరోగ్య నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.




## రాష్ట్ర సీఎం చంద్రబాబు వలనే
# అభివృద్ధి సాధ్యం

**ఉంగుటూరు/ ఏలూరు, డిసెంబర్ 2 (మనసులో మాట)..** కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళుతున్న ముఖ్యమంత్రికి ప్రజలంతా మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. సోమవారం ఉంగుటూరు మండలంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ, పీ4 సభల్లో ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గొల్లగూడెం ప్రజావేదిక సభలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు, ఉద్యోగులు, యువత సహా అన్ని వర్గాల ప్రజలూ స్వేచ్ఛ, సంతోషాలతో ఊపిరి పీల్చుకుంటున్నారనటంలో సందేహం లేదన్నారు. తాను ఎంతో అభిమానించే నేత చంద్రబాబు అన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఈ ఏడాది పొగాకు, పామాయిల్, ఆక్వా రైతులకు మంచి ధర ఇప్పించగలిగామన్నారు. పొగాకు రైతులకు అత్యధికంగా కేజీకి రూ. 460, ఆయిల్ పామ్ కు క్వింటాలుకు 19,000 పైగా ధర లభించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుంటున్న చర్యలే కారణమన్నారు. అలాగే కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఆక్వా రైతులు సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపుతున్న ముఖ్యమంత్రికి, మంత్రి నారా లోకేష్ కి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏలూరు పార్లమెంటు పరిధిలోని కొన్ని ప్రధాన సమస్యలను, ప్రజల కోరికలను, సమస్యలను ముఖ్యమంత్రి ముందు ప్రస్తావించారు. ముఖ్యంగా చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేయాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పిన ఎంపీ, ఏలూరు-జంగారెడ్డిగూడెం రోడ్డు జాతీయ రహదారిగా విస్తరించవలసిన అవసరాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఏలూరు పట్టణ ప్రజల చిరకాల కోరికగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు డిమాండ్ ను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఏలూరు జిల్లాకు పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నూజివీడులో ఇప్పటికే ఒక ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ వచ్చిందని, మరికొన్ని పరిశ్రమలకు కూడా త్వరలోనే శంకుస్థాపన చేయబోతున్నామన్నారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలో 13 ఆర్వోబీలకు అనుమతులు తీసుకువచ్చామన్నారు. పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీను గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయగా, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 1,900 కోట్లు చెల్లించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే అన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని నిరంతరాయంగా కనీసం మరో 20 ఏళ్లు కొనసాగిస్తే మన రాష్ట్రం దేశంలోనే నెంబర్ 1 గా మారుతుందన్న ఎంపీ, ఇతరుల చేతికి అధికారం ఇచ్చి రాష్ట్రం కష్టాల్లో పడిన తర్వాత ప్రజలకు చంద్రబాబు గుర్తుకు వస్తారని, ఇది కరెక్టు కాదని, రాష్ట్ర అభివృద్ధి కోసం, వచ్చే తరాల గురించి కూడా ఆలోచిస్తూ నిరంతరం కష్టపడుతున్న చంద్రబాబుకి ప్రజలంతా మద్దతుగా ఉండాలని పిలుపునిచ్చారు. నెత్తిపై ముద్దులు పెట్టి మోసపు మాటలు చెప్పే పార్టీల ఉచ్చులో పడకుండా, చంద్రబాబు కి మద్దతుగా నిలిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగి మన పిల్లల భవిష్యత్తు బంగారుమయం అవుతుందని, ఇది అందరూ గుర్తుపెట్టుకోవాలని కోరారు. గుజరాత్ రాష్ట్రాన్ని ఉదాహరణగా చెప్పిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ 27 ఏళ్లుగా ఒకే ప్రభుత్వం ఉండటం వల్ల అక్కడ అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన రాష్ట్ర సీఎం

**ఏలూరు జిల్లా, ఉంగటూరు డిసెంబర్ 1 (మనసులో మాట)..** ఉంగుటూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సోమవారం పాల్గొన్నారు. గోపీనాథపట్నం గ్రామంలో కిడ్నీ బాధిత మహిళ గుడ్ల నాగలక్ష్మీకి పింఛను అందించారు. తమ ఇంటికి ముఖ్యమంత్రి వస్తున్నారన్న సమాచారంతో నాగలక్ష్మీ కొడుకు, కుమార్తె నాగపవన్,



వాసవి చంద్రబాబుకు ఎదురెళ్లి స్వాగతం పలికారు. నాగపవన్, వాసవి చదువు వివరాలను గురించి ముఖ్యమంత్రి ఆరా తీశారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతోన్న నాగలక్ష్మీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న సీఎం...ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌కు సూచించారు. నాగలక్ష్మీ కుటుంబానికి అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.






## ఏ.పీ.ఎం వేదకుమారి ఆధ్వర్యంలో
## ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ నమోదు



**కిర్లంపూడి (మనసులోమాట) డిసెంబరు 2..** మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు ఉద్యమ ఆధార్ ఎంతగానో ఉపయోగపడుతుందని డిఆర్డిఎ డిపిఎం బాబురావు,నాన్ ఫామ్ ఏపీఎం విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ అధికారి సందీప్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కిర్లంపూడి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం వేదకుమారి ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ,పరిశ్రమల శాఖ సంయుక్తంగా ఉచిత ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ డీపీఎం, బాబురావునాన్ ఫామ్ ఏపీఎం విజయలక్ష్మి,పరిశ్రమల శాఖ అధికారి సందీప్ పాల్గొని చిరు వ్యాపారులకు ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. మహిళలు బ్యాంకు రుణాలు తీసుకుని వివిధ వ్యాపారాలు నిర్వహించి,మహిళా ఆర్థిక సాధికారత సాధించడమే కాకుండా మహిళా వ్యాపారవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసీసీలు ఎన్ బుల్లియ్య,వైలోవరాజు,ఎన్ శాంతా,ఎంఎస్ఓబిలు ప్రేమ జ్యోతి, నాగలక్ష్మిలు,అకౌంటెంట్ సంధ్య, వివోఏలు,లబ్ధిదారులతో పాటు, పరిశ్రమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కడియంలో వైభవంగా
## గీతా జయంతి వేడుకలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 2:** మానవాళికి జీవన విధానాన్ని ప్రబోధించే శ్రీమద్ భగవద్గీత జయంతి పర్వదినమైన మోక్షద ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం శ్రీ భ్రమరాంబిక సమేత మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల గోసాల గోసాల సంరక్షణ సమితి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ మందిరం నందు గీతా జయంతి సందర్భంగా "గీతా పారాయణం" గీతా జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఉదయం నుండి సాయంత్రం వరకు మహిళలు సామూహిక గీతా పారాయణం చేశారు. అనంతరం గోసాల సంరక్షణ సమితి అధ్యక్షుడు గిరజాల వీర్రాజు (బాబు) రామకృష్ణ తులసీ దంపతులు శ్రీకృష్ణునికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు భగవద్గీత పుస్తకాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కడియం గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



## సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో
# గీతా జ్ఞాన యజ్ఞాం
### తోట త్రిమూర్తులు రాణి దంపతులతో హెూమం

**గోకవరం (మనసులో మాట), డిసెంబర్ 1:** సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక గీతా మందిరం వద్ద అత్యంత భక్తిశ్రద్ధలతో గీత జయంతి వేడుకలో గీతా జ్ఞాన యజ్ఞాన్ని నిర్వహించారు. సూర్య పీఠం ట్రస్టు ఫౌండర్ తోట సాయిబాబు ఆధ్వర్యంలో గీతా మందిరం వద్ద గీత జయంతి వేడుకలో గీతా జ్ఞాన యజ్ఞాన్ని ( హెూమం) తోట త్రిమూర్తులు రాణి దంపతులతో నిర్వహించారు. అలాగే గీతా సత్సంగ మహిళా భక్తులు శ్రీకృష్ణునికి పాలాభిషేకం, ప్రత్యేక పూజలు చేసి, భగవద్గీత 18 అధ్యాయాలు పారాయణ చేశారు. ఈ సందర్భంగా తోట సాయిబాబు మాట్లాడుతూ మత విద్వేషాలతో, ఆధిపత్య పోరులతో, అణు యుద్ధాలతో అట్టుడుకుతున్న అశాంతిమయ మానవ ప్రపంచం పునః శాంతిని పొందాలంటే అది కేవలం భగవద్గీత ద్వారా మాత్రమే సాధ్యమన్నారు, భగవద్గీత లోకానికి శాంతిని చేకూర్చే దివ్య ఔషధమని, ప్రతివారు నిష్పక్షపాతంగా భగవద్గీతను అధ్యయనం చేసి అనుష్టించి లోక శాంతికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో గంటా రఘుపతి, గండి వాణి, తటవర్తి సత్యవతి, చవ్వాకుల గౌరీ, గొల్లపల్లి పోషిరత్నం, గండి వేనమ్మ, తోట పోసికుమారి, తోట చక్ర దేవి, గోకరకొండ సుభద్ర, కొప్పిశెట్టి సుజాత, గెద్దం వేనమ్మ, పదిలం నాగు, వానపల్లి సూర్యావతి, కోమటి ప్రభ, చింతల సూర్యావతి, సిద్ధ రాణి, సప్పా జ్యోతి తదితరులు పాల్గొన్నారు



## రవ్వ భాస్కరరావును పరామర్శించిన పెండెం దొరబాబు




**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 2:** పట్టణంలోని డ్రైవర్స్ కాలనీకి చెందిన సీనియర్ జనసేన నాయకుడు రవ్వ భాస్కరరావు ఇటీవల కంటికి శస్త్ర చికిత్స చేయించుకుని కోలు కుంటున్న నేపథ్యంలో, పిఠాపురం మాజీ శాసనసభ్యులు పెండెం దొరబాబు మంగళవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు.
ఈ సందర్భంగా దొరబాబు భాస్కర్ రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కంటి శాస్త్ర చికిత్స తర్వాత సరైన విశ్రాంతి తీసుకుని త్వరగా కోలుకోవాలని మనోధైర్యంతో ఉండాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో దొరబాబు తో పాటు పాదగయ మాజీ చైర్మన్ ఆగంటి ప్రభాకర్ రావు, శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానం మాజీ చైర్మన్ రెడ్డం జనార్ధన రావు, కో-ఆపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ బాలిపల్లి రాంబాబు, విరవ గ్రామ సర్పంచ్ నడిగట్ల చింతలరావు, ప్రభుత్వాసుపత్రి మాజీ డైరెక్టర్ బొజ్జ దొరబాబు, ఇతర నాయకులు మాదేపల్లి శ్రీనివాసు, గుండు వీరభద్ర రావు కర్రీ ప్రసాదు , ఓరుగంటి పెద్ద కాపు, బుజ్జి, పాలిక ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల చిరునవ్వులే కూటమి ప్రభుత్వానికి దీవెనలు
**- పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కాశి నవీన్ కుమార్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 1:** కూటమి ప్రభుత్వం ప్రతి నెల 1న అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ పాల్గొన్నారు. పార్టీ సంక్షేమ కార్యక్రమాల వివరాలను, కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతి ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందజేస్తూ ప్రభుత్వ సంక్షేమ పని తీరును లబ్ధిదారులకు కాశి నవీన్ కుమార్ వివరించారు. ఉగాది నాటికి అర్హులందరికీ ఇళ్ళు ఇవ్వాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని తెలిపారు. పేదల చిరునవ్వులే కూటమి ప్రభుత్వానికి దీవెనలు అన్నారు. 50వ వార్డులో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రవి యాదవ్, చింతపల్లి నాని, మల్లిశెట్టి చంద్రశేఖర్, రౌతుల నాగేంద్ర మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చక్రద్వారా బంధం గ్రామంలో
## వాటర్ ట్యాంక్ నిర్మాణానికి కంబాల లక్ష విరాళం



**గోకవరం (మనసులో మాట), డిసెంబర్ 1:** రాజానగరం మండలం శ్రీచక్రద్వారా బంధం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భవాని సమేత చంద్రమౌళీశ్వర స్వామి ఆలయం వద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళాన్ని సోమవారం అందజేశారు. ఇటీవల శ్రీచక్రద్వార బంధం గ్రామంలో చంద్రమౌళీశ్వర స్వామి ఆలయం వద్ద జరిగిన లక్ష దీపోత్సవం కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, గ్రామస్తులు అలయం వద్ద తాగు నీటి సమస్య ఉందని, వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సహాయం చేయాలనీ కంబాల శ్రీనివాసరావును కోరారు. తక్షణమే స్పందించిన ఆయన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళాన్ని అక్కడే ప్రకటించారు. దీనిలో భాగంగా సోమవారం లక్ష రూపాయలు విరాళం చెక్ ను రాజానగరం బీజేపీ మండల అధ్యక్షుడు ఆళ్ల శివ నాగరాజు సమక్షంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులకు గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద అందజేసారు

## పెన్షన్ పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ

**ఏలేశ్వరం (మనసులో మాట) డిసెంబర్1..** ఏలేశ్వరం నగర పంచాయతీ లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ జనసేన నాయకులు మేడిశెట్టి బాబి సోమవారం పాల్గొన్నాని వివిధ పెన్షన్లను పంపిణీ చేశారు. స్థానిక 5 వ వార్డ్ లో కూటమి శ్రేణులతో ఎమ్మెల్యే సత్యప్రభ లబ్ధిదారులకు ఫెన్షన్ పంపిణీ చేపట్టారు. నూతనంగా మంజూరైన ఫెన్షన్లను కూడా ఆయా లబ్ధిదారులకు ఎమ్మెల్యే సత్యప్రభ, మేడిశెట్టి బాబీ చేతుల మీదుగా సోమవారం అందించారు. ఇటీవల మృతి చెందిన పసుపులేటి బాబ్జి, భార్యను కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. దయనీయ స్థితిలో ఉన్న ఆమెకు




50 కేజీలు బియ్యం ఎమ్మెల్యే అందించారు. ఆ కుటుంబానికి అండగా ప్రభుత్వం ఉంటుందని ఆమె భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ నాయకులు బోధిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, వైస్ చైర్మన్ మురిసరపు బుజ్జి, కాన్సిలర్లు పెంద్ర శ్రీను,ఎండగుడి నాగబాబు, కోణాల వెంకట రమణ,మండల టీ డి పి అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు, లింగంపర్తి సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్, గట్టిం వెంకట రమణ,రెడ్డి రాజు, వాగు రాజేష్,జొన్నాడ వీరబాబు, రుచి రమేష్, కరణం సుబ్రమణ్యం, గాబు సుభాష్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఏబీసీ చర్చిలో ఘనంగా
## నియోజకవర్గ క్రిస్మస్ వేడుకలు




**పిఠాపురం,(మనసులో మాట) డిసెంబరు 1:** పిఠాపురం ఆంధ్ర బాప్టిస్ట్ సెంటినరీ చర్చి నందు మూడవ నియోజకవర్గ క్రిస్మస్ సోమవారం ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా క్రీస్తు సువార్త పాటలతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం వాఖ్యాపదేశకులు క్రీస్తు జననం ఇతర విషయాలపై ప్రసంగం చేశారు. చిన్నారులు ప్రత్యేక నృత్యాలతో ఆకట్టుకున్నారు. ముగింపు ప్రార్థనతో క్రిస్మస్ ఆరాధన ఘనంగా ముగిసింది. కార్యక్రమంలో ట్రినిటీ లూథరన్ చర్చ్ విశ్వాసకులు, యూనిటెడ్ పాస్టర్ ఫెలోషిప్ సభ్యులు, పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గొల్లప్రోలు సభ్యులు, పిఠాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ సంఘం సభ్యులు, బెతస్థ బాప్టిస్ట్ చర్చ్ సభ్యులు, గిడియన్స్ ఆర్మీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ బాధితుల పట్ల
## సానుభూతి సహనం కలిగి ఉండాలి




**పిఠాపురం,(మనసులో మాట) డిసెంబరు 1:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని పిఠాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు వైద్య సిబ్బంది సంయుక్తంగా అవగాహన ర్యాలీ సోమవారం నిర్వహించారు. పిఠాపురం పట్టణంలో ఎయిడ్స్ అవగాహనపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కేశవరావు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై సానుభూతి కలిగి ఉండాలన్నారు. ఎయిడ్స్ రోగులపై వివక్ష చూపకూడదని వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో పిఠాపురం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెంట్ కీర్తి డాక్టర్లు మాధురి, విక్టోరియా, సత్యభాస్కర్,కన్యాకుమారి, ఇందిరా ప్రియదర్శిని, చందన ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ బొజ్జా కుమార్, వేణుం సురేష్ ఆర్ఆర్బీ హెచ్ ఆర్ కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్

**ధర్మవరం డిసెంబర్ 2 (మనసులో మాట)..** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై 2.0) పథకం కింద జియో టాకింగ్ చేయని వారికి డిసెంబర్ 14 వరకు అవకాశం ఉందని.. దీనిని సద్వినియోగం చేసుకోవాలని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఇదే అంశానికి సంబంధించి ధర్మవరం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పీఎం ఆవాస్ యోజన కింద గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసినవారికి, ఇంకా దరఖాస్తు చేయని అర్హులైన లబ్ధిదారులకు డిసెంబర్ 14 వరకు గడువు పొడిగించినట్లు శ్రీరామ్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు తమ పరిధిలోని సచివాలయాల్లో గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. హౌసింగ్ ఇంజినీరింగ్ సిబ్బంది ద్వారా తమ స్థలాల్లో జియో ట్యాగింగ్ చేయించుకోవడం తప్పనిసరి అన్నది ప్రజలకు అవగాహన కల్పించాలని నాయకులకు సూచించారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఇళ్లకు జియో ట్యాగింగ్ అన్నది తప్పనిసరిగా అవసరమని జియో ట్యాగింగ్ చేయించుకోకపోతే



లబ్ధిదారులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. వీటిపై నాయకులు, కార్యకర్తలు నేటి నుంచే ప్రజాక్షేత్రంలోకి వెళ్లి అవగాహన కల్పించాలని తెలిపారు. దరఖాస్తుకు ఎలాంటి పత్రాలు అవసరం అలాగే జియో ట్యాగింగ్ కు ఏమి ఉండాలన్నది వారికి తెలియజేయాలన్నారు. సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రజలకు అవగాహన కల్పించి ఎవరు నష్టపోకుండా చూడాలని తెలిపారు. 14వ తేదీ వరకు నాయకులు, కార్యకర్తలు ప్రజాక్షేత్రంలో ఉండి ఈ పథకం పై దృష్టి సారించాలని ఆదేశించారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ ...**

ధర్మవరం నియోజకవర్గ పరిధిలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్సలు పొందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరిటాల శ్రీరామ్ అందజేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన 7మందికి రూ. 4.77 లక్షల రూపాయల విలువైన చెక్కులను పార్టీ కార్యాలయంలో అందజేశారు. లబ్ధిదారులు పరిటాల శ్రీరామ్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవలు కొన్ని సందర్భాల్లో అందక చాలామంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి వారిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఉదారంగా సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిస్తున్నారన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో ఎప్పుడు లేని విధంగా చాలామందికి ఈ సాయం అందిందని తెలిపారు. పార్టీలకు అతీతంగా ఈ సాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గంజాయి స్వాధీనం
# ఇద్దరు అరెస్ట్

**పలమనేరు డిసెంబర్ 2 (మనసులో మాట):** పెద్ద పంజాణి మండలం, రామాపురం గ్రామ సమీపంలోని బసాపురం క్రాస్ వద్ద గంజాయి తరలిస్తూ పట్టుబడిన ఇద్దరు నిందితులను పంజాణి పోలీసులు అరెస్టు చేశారు. పలమనేరు డీఎస్పీ ప్రభాకర్ కథనం మేరకు వివరాలిలా.... పంజాణి మండలం, శంకర్రాయల పేట కు చెందిన మస్తాన్, పుంగనూరు టౌన్ కు చెందిన శ్యామల విజయవాడలో గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర నుంచి 2.1కేజీల గంజాయి కొనుగోలు చేసి పంజాని మండలంలో విక్రయించేందుకు తరలిస్తుండగా పెద్దపంజాణి సీఐ పరశురాముడు, ఎస్సై మరెప్ప సిబ్బందితో కలిసి వారిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 31,500 ఉంటుందని అంచనా వేశారు. రిమాండ్ నిమిత్తం ముద్దాయిలను కోర్టుకు తరలించారు.

అదేవిధంగా బైరెడ్డిపల్లి మండలంలో పాత గంజాయి కేసులో పరారీలో ఉన్న ఫైరోజ్ అనే వ్యక్తిని కూడా ఈరోజు ఉదయం బైరెడ్డిపల్లి మండలం జాలారిపల్లి బస్ స్టాప్ వద్ద అరెస్ట్ చేసినట్లు సీఐ పరశురాముడు తెలిపారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి ప్రభాకర్ పలమనేరు అర్బన్ సీఐ మురళి మోహన్, సి ఐ పరశు రాముడు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలు అనిచివేయాలి..
## నిబద్ధతతో విధులు నిర్వర్తించండి.. జిల్లా ఎస్పీ. సతీష్ కుమార్

**ధర్మవరం డిసెంబర్ 2 (మనసులో మాట)..** అసాంఘిక కార్యకలాపాలు అనిచివేయాలని, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు.

ఈ సందర్భంగా ధర్మవరం సబ్ డివిజన్ లోని టూ టౌన్ సర్కిల్ పోలీస్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ వార్షిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పోలీసు స్టేషన్ , లాకప్ గది, రిసెప్షన్ కౌంటర్ పరిసరాలను సందర్శించి పోలీసుస్టేషన్ నిర్వహణ,లాంగ్ పెండింగ్ , ఎన్ డి పి ఎస్ కేసులు, రికార్డుల నిర్వహణపై లోతుగా పరిశీలించారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మహిళ డెస్క్ ను పరిశీలించి, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మహిళల నుంచి వస్తున్న ఫిర్యాదులు వాటి యొక్క వివరాలను అడిగి తెలుసుకుని వెంటనే వాటిని పరిష్కరించే దిశగా అధికారులు చూడాలని ఆదేశించడం జరిగిందన్నారు. పట్టుబడిన వాహనాలు వాటి



యొక్క కేసుల పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే ప్రతీ రికార్డును సమీక్షించారు. అనంతరం టూ టౌన్ సర్కిల్ పరిధిలో ఉన్న గ్రామాల్లోని ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని సూచించారు. స్థానిక ఎన్నికల రాబోతున్న తరుణంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ ఫ్యాక్షన్ గ్రామాల్లో ప్రత్యేక నిఘా వేయాలన్నారు. అక్రమ మద్యం, ఇసుక... మట్కా, గుట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ , తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పనిచేయాలని సూచించారు. మహిళా పోలీసులు గ్రామాలకు వెళ్లాలి అక్కడ సమస్యలను తెలుసుకొని పై అధికారులకు తెలియజేయాలని సూచించారు. బాల్య వివాహాలు, గంజాయి, సైబర్ మోసాలు, పోక్సో కేసులు , నూతన చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. నేరస్తులు, రౌడీ షీటర్లు కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. విజిబుల్ పోలీసింగ్,రాత్రి వేళల్లో గస్తీలు పెంచాలన్నారు. చోరీలు నియంత్రించాలని సూచించారు. అవినీతికి తావులేకుండా అంకితబావంతో ప్రజలకు సేవ చేయాలన్నారు. సిబ్బంది విధులు వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలు ఏమున్నా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానన్నారు. ఈ వార్షిక తనిఖీలో జిల్లా ఎస్పీతో పాటు ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ టూ టౌన్ సిఐ రెడ్డప్ప, సీసీ చిరంజీవి , ఎస్ఐ వెంకటరాముడు సిబ్బంది ఉన్నారు.



40 వార్డులలో ఉన్న ప్రజా సమస్యలను
# పరిష్కరించాలి
## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు

**ధర్మవరం డిసెంబర్ 2 (మనసులో మాట)..** పట్టణంలోని 40 వార్డులలో ఉన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలో ఎన్జీవో హెూంనందు నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ పట్టణంలో 40 వార్డులో ఉన్న సమస్యలను అధికారులకు తెలియజేసే విధంగా ప్రతి వార్డు వెళ్లి ప్రజల సమస్యలు, వీధిలైట్లు కానీ, డ్రైనేజీ సమస్యలు గానీ, రోడ్ల సమస్యలు గానీ , మరి ముఖ్యంగా చేనేత కార్మికుల సమస్యలు గురించి కార్మికుల ఆత్మహత్యల గురించి , నేతన్న భరోసా వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని వారి సమస్యలు తీర్చే విదంగా ప్రజల కోసం నిరంతరం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరాటం చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం అధ్యక్ష,కార్యదర్శులు, వెంకటనారాయణ, వెంకటస్వామి, ఆదినారాయణ, శ్రీనివాసులు, తాజుద్దీన్ మహిళా సమాఖ్య లీడర్స్ లలితమ్మ లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని
# గోడ పోస్టర్లు విడుదల

**ధర్మవరం డిసెంబర్ 2 (మనసులో మాట)** సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని ఈరోజు స్థానిక టిఆర్టి వీధిలోని వాటర్ ట్యాంక్ వద్ద జరిగిన,మున్సిపల్ కార్మికసంఘం జనరల్ బాడీ సమావేశంలో గోడ పోస్టులను విడుదల చేశారు.



ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ నాగభూషణం, జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్, అనంతపురం జిల్లా మున్సిపల్ కార్మిక సంఘం కోశాధికారి ఆదినారాయణ, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారం మాట్లాడుతూ విశాఖపట్నం లో ఈనెల 31 నుండి జనవరి 4 వరకు, జరిగే ఆల్ఇండియా సిఐటియు. మహాసభలను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వల్ల భవిష్యత్తులో కార్మికులు ఎదుర్కొనే సమస్యలగురించి చర్చించిన అనంతరం, స్థానిక సమస్యల పైన చర్చించడం జరిగింది అని తెలిపారు. ఇక్కడ కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పైన, స్థానిక మున్సిపల్ కమిషనర్ను కలిసి, పారిశుద్ధ్యం ,ఇంజనీరింగ్ కార్మికులకు తల్లికి వందనంతో సహా అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని, జీవో నెంబర్ 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని వారి డిమాండ్ చేశారు. గతరెండు నెలలుగా ఏపీ సి ఓ ఎస్ , కోవిడ్ అడిషనల్ కార్మికులకు జీతాలు రాలేదని, శ్రీసత్య సాయి జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో కార్మికులకు ఎక్కడ జీతాలు పెండింగ్లో లేవని, ఒక్క ధర్మవరం మున్సిపాలిటీలోనే జీతాలు పెండింగ్లో ఉన్నాయని, ఈనెల.10 వ తేదీ, లోపు కార్మికులకు జీతాలు రాకుంటే ఈనెల,11 వ తేదీన సమ్మె నోటీసు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ నాయకురాలు పెద్దక్క, రెగ్యులర్ కార్మిక సంఘం నాయకులు పుల్లన్న, మున్సిపల్ పట్టణ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.బాబు, ముకుంద, బొగ్గు నాగరాజు,అనిల్, దస్తగిరి, కోవిడ్ అడిషనల్ కార్మికులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో అటల్ బిహారీ వాజ్పేయి
# విగ్రహా స్థాపనకు భూమి పూజ



**ధర్మవరం డిసెంబర్ 2 (మనసులో మాట) ఆరోగ్య శాఖామంత్రి** సత్యకుమార్ యాదవ్ ఆదేశాలపై ధర్మవరంలో వాజ్పేయి విగ్రహం కొరకు భూమి పూజ లు మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు లు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం ప్రజలు గౌరవంగా స్మరించుకునేలా, ఈ నెల 11వ తేదీన కాలేజీ సర్కిల్ వద్ద అటల్ బిహారీ వాజ్పేయి గారి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు వారు తెలిపారు. అటల్ బిహారీ వాజ్పేయి గారు దేశ అభివృద్ధికి, ప్రజాస్వామ్యం బలపరచడానికి చూపిన అసాధారణ సేవలను గుర్తు చేసుకోవడంలో భాగంగా ఈ విగ్రహ స్థాపన చేపడుతున్నామని తెలిపారు. ధర్మవరం పట్టణ అభివృద్ధిలో భాగంగా, ప్రజలు ఆదర్శంగా చూసే నేతల స్మారక నిర్మాణాలకు ఎల్లప్పుడూ సాయపడుతున్నామని కూడా తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.



# సచివాలయాలను సందర్శించిన కమిషనర్ రమణారెడ్డి

**పలమనేరు డిసెంబర్ 2 (మనసులో మాట) :** పలమనేరు పట్టణంలోని సచివాలయాల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం రంగాపురం, గంటా ఊరు, పాతపేట సచివాలయం ఓల్డ్ పేట సచివాలయం1 సచివాలయాలను మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి సందర్శించడం జరిగింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పలు సర్వేల పురోగతి సచివాలయాల కార్యదర్శులతో సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. సదరు సర్వేలను నిర్దేశించిన కాల పరిమితి లోపల పూర్తిచేయాలని ఆదేశించారు. వర్క్ ఫ్రమ్ హెూం కార్యక్రమంలో భాగంగా ప్రతి సచివాలయం పరిధిలో అర్హులైన నిరుద్యోగులకు ప్రభుత్వం నిర్వహిస్తున్న వర్క్ ఫ్రం హెూమ్ అసిస్టెంట్ పరీక్షలను పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్క సచివాలయ కార్యదర్శి పని వేళలను కచ్చితంగా పాటించవలెను. అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలని వాట్సాప్ గవర్నెన్స్, పురమిత్ర యాప్ల గురించి ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బస్సు సేఫ్టీ మెజర్మెంట్స్ తప్పనిసరిగా ఉండాలి..
## - ఆర్టీవో రాణి

**ధర్మవరం డిసెంబర్ 2 (మనసులో మాట)** ప్రతి బస్సుకు సేఫ్టీ మెజర్మెంట్స్ తప్పనిసరిగా ఉండాలని, అప్పుడే ప్రమాదాలకు తావు లేకుండా పోతుందని ఆర్టీవో రాణి తెలిపారు. ఈ సందర్భంగా వారు నవంబర్ 28 నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు నిర్వహించే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల బస్సులను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పాఠశాల కళాశాల లు నిర్వహించే యాజమాన్యం వారికి అవగాహన కొరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. తప్పనిసరిగా తాము తెలిపిన ప్రతి విషయాన్ని అమలుపరిచే దిశలో బస్సుల యాజమాన్యం వారు విధిగా పాటించాలని తెలిపారు. ఇందులో ఎమర్జెన్సీ డోర్స్ ఫైర్ ఎగ్జిట్ విశర్ , స్పీడ్ లిమిట్ కంట్రోలింగ్, ఫైర్ అలారం, సేఫ్టీ మెజర్మెంట్స్ ఉండేటట్లు చూడాలని తెలిపారు. ఇందులో ఏమాత్రం ఏ ఒక్కటి లేకున్నా సంబంధిత బస్సు యాజమాన్యముకు నోటీసు ఇచ్చి ,ఒక వారం లోపల వాటిని చేయించి తిరిగి మాకు సమాచారాన్ని ఇవ్వాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ బస్సు కూడా ప్రమాదాలకు గురి కాకుండా తగిన సలహాలు, సూచనలు, శిక్షణలు ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. కావున పట్టణంలోని పాఠశాల కళాశాలల బస్సుల యాజమాన్యం వారు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో తెలుపబడునటువంటి ప్రతి అంశాన్ని తప్పక అమలుపరచి మాతో సహకరించాలని తెలిపారు. ధర్మవరం డివిజన్ పరిధిలోని ధర్మవరం, చెన్నై కొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి, బత్తలపల్లి, తాడిమర్రి మండలాల పాఠశాల కళాశాల బస్సుల యాజమాన్యాలు తప్పనిసరిగా తమ తమ బస్సులలో సేఫ్టీ మెజర్మెంట్స్ తప్పనిసరిగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# మూడు రూములకు వేలం పాట



పలమనేరు డిసెంబర్ 2( మనసులో మాట ) :శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం సంబంధించి సర్వేనెంబర్ 467 లో 16 సెంట్లు ఖాళీ స్థలమునకు 11 సంవత్సరంలకు, రెండు సెంట్లు గల మూడు షాపు రూములకు మూడు సంవత్సరములకు బహిరంగబలం నిర్వహించగా సంవత్సరం ఒకటికి ఎనిమిది లక్షల 81 వేల రూపాయలు ఆదాయం వచ్చినది. సదరు బహిరంగ వేలం పి గురు ప్రసాద్ ఉప కమిషనర్ దేవాదాయశాఖ కర్నూలువారి పర్యవేక్షణలో కే చిట్టెమ్మ సహాయ కమిషనర్ దేవాదాయశాఖ చిత్తూరు వారు, పి శశి కుమార్ తనిఖీదారు దేవాదాయ శాఖ మదనపల్లి డివిజన్ దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కే కమలాకర్ దేవస్థాన పాలక మండలి చైర్మన్ ఆర్ మురళి కృష్ణ, కమిటీ సభ్యులు. దేవస్థాన అర్చకులు, సిబ్బంది. ఈ టెండర్ నందు డిపాజిట్ చెల్లించిన వారు వేలంపాటలో పాడి రూములను పొందగలరు. హెచ్చు పాట పాడిన వారికి అధికారుల సమక్షంలో రూముకు సంబంధించిన విధివిధానాలు భూమికి సంబంధించిన విధివిధానాలు తెలియజేస్తారు. ఈ కార్యక్రమంలో వేలంపాటలో పాడడానికి వచ్చిన వ్యక్తులు స్వామివారి భక్తాదులు తదితరులుపాల్గొన్నారు




## ఎయిడ్స్ నియంత్రణ
# ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలి
## - సీనియర్ సివిల్ కోర్టు జడ్జ్ టి. వెంకటేశ్వర్లు

**ధర్మవరం డిసెంబర్ 2 (మనసులో మాట)..** ఎయిడ్స్ నియంత్రణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని సీనియర్ సివిల్ కోర్టు జడ్జ్ టి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా వైద్యులకు సిబ్బందికి పలు విషయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించాలని, ఎయిడ్స్ మహమ్మారిని తరిమివేయాలని వారు తెలిపారు. అనేక అవగాహన కార్యక్రమాలతోనే ఎయిడ్స్ నియంత్రణ కొనసాగుతుందని తెలిపారు. యువతి, యువకులకు హెచ్ఐవి పట్ల అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలో కళాశాలల్లో ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బాలసుందరి, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

తెలంగాణ

| | | | | |
|---|---|---|---|---|
| హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ |
| నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం |

బుధవారం 3 డిసెంబర్ 2025


# గద్వాల ఎస్సీ హాస్టల్‌లో ఫుడ్‌పాయిజన్

- 15 మంది విద్యార్థులకు అస్వస్థత



**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 2:** గద్వాల పట్టణంలోని ఎస్సీ విద్యార్థుల వసతిగృహంలో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఉదయం అల్పాహారంగా ఇచ్చిన ఉప్మా తిన్న తర్వాత సుమారు 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు సమాచారం. వెంటనే వారిని గద్వాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, ఒక విద్యార్థి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సాక్షుల ప్రకారం.. ఉదయం వంటశాలలో తయారైన ఉప్మాలో పురుగులు ఉన్నాయని కొందరు విద్యార్థులు గమనించినప్పటికీ, వార్డెన్ దానిని పెద్దగా పట్టించుకోలేదని వారు చెబుతున్నారు. అనంతరం విద్యార్థులు అరటిపళ్లు, బిస్కెట్లు తీసుకుని పాఠశాలకు వెళ్లిన కొద్ది సేపటికే వాంతులు, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపించాయి. విషయం తెలిసిన వెంటనే విద్యా శాఖ అధికారులు వసతిగృహాన్ని సందర్శించి, ఆహార నమూనాలను సేకరించారు. వంటశాల పరిశుభ్రత, నీటి నాణ్యతపై కూడా విచారణ జరుగుతోంది. జిల్లా అధికారులు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తూ, నిర్లక్ష్యం కారణంగా ఉంటే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని తెలిపారు. ఈ ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్‌లో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై క్రమం తప్పకుండా తనిఖీలు జరపాల్సిందిగా వారు డిమాండ్ చేస్తున్నారు.

# త్వరితగతిన గ్లోబల్ సమ్మిట్ వేదిక పనులు



**అవసరమైతే 3 షిఫ్టుల్లో పనులు చేయండి**

**అధికారులను ఆదేశించిన మంత్రి శ్రీధర్‌బాబు**

**వేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి**

**హైదరాబాద్,డిసెంబర్ 2:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ వేదిక వద్ద పనులు చురుకుగా సాగాలని, అవసరమైతే 3 షిఫ్టుల్లో పనులు చేపట్టి పూ ర్తి చేయాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. . మరికొద్ది రోజుల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ వేదికగా జరగనుంది. ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా.. తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా ఈ సమ్మిట్ ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి డి.శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న ఈ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా పరిశీలించారు. ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా అన్ని విభాగాల సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన స్పష్టం చేశారు. విభాగాల వారీగా అప్పగించిన బాధ్యతలు, వాటి పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు సమీక్షించారు. పలు దేశాలతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే డెలిగేట్స్, అతిథులు ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని సూచించారు. పార్కింగ్, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సమ్మిట్ వేదిక వద్ద నుంచే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు ఇతర విభాగాల ఉన్నతాధికారులతో మంత్రి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. డిసెంబర్ 5వ తేదీ లోపు పనులన్నీ పూర్తి చేసి.. 6వ తేదీన డ్రై రన్ కండక్ట్ చేయాలని ఉన్నతాధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2047 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి భారీగా ప్రతినిధులు హైదరాబాద్ తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా.. ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. అలాగే భద్రతను సైతం కట్టుదిట్టం చేస్తుంది. అందుకోసం డీజీపీ శివధర్ రెడ్డి పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే.




# మంచోళ్లు సర్పంచులుగా ఉంటేనే గ్రామాల అభివృద్ధి

## రాజకీయ కక్షలు మాని పదేళ్లు అండగా నిలబడండి



**మంత్రులతో కలిసి పనిచేసే వారినే ఆదరించండి**

**రాజకీయ కక్షలు మాని పదేళ్లు అండగా నిలబడండి**

**రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడదాం**

**ఖమ్మం జిల్లా అభివృద్ధి బాధ్యత నాది**

**తెలంగాణ ఇచ్చిన మన్మోహన్ పేరుతో ఎర్త్ వర్సిటీ**

**కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ వర్సిటీకి సీఎం రేవంత్ శంకుస్థాపన**

**కొత్తగూడెం, డిసెంబర్ 2 (మనసులో మాట):**

ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ వర్సిటీని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 60 ఏళ్ల స్వరాష్ట్ర కలను తీర్చింది ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్.. అందుకే దేశంలో ఉన్న ఏకైక ఎర్త్ సైన్స్ వర్సిటీకి ఆయన పేరు పెట్టామని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి పునాది రాయి పడింది కూడా పాల్వలంచోలనే అని అన్నారు. రాష్ట్ర ప్రజల చిరాకాల వాంఛ నెరవేర్చిన మన్మోహన్‌సింగ్ పేరుతో ఎర్త్ సైన్స్ వర్సిటీ ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం అన్నారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలే ప్రపంచపటంలో తెలంగాణను నిలబెడుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. భద్రాచలం రాముల వారి సాక్షిగా చెబుతున్నా.. అన్ని జిల్లాలతో పాటు ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత నాది. పాలనకు ఆయువుపట్టయిన శాఖలన్నీ ఖమ్మం జిల్లా మంత్రుల చేతుల్లోనే ఉన్నాయి. రెండేళ్ల క్రితం మీరంతా ఓట్లేసి గెలిపిస్తేనే.. ప్రజలకు మంచి పాలన అందిస్తున్నాం అన్నారు. మంచి ప్రభుత్వం ఉంటేనే ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, ఉచిత కరెంట్, రేషన్ కార్డులు వస్తాయి. గ్రామాల్లో సర్పంచ్‌లు కూడా మంచోళ్లు ఉండా లి. మంత్రులతో కలిసి పనిచేసే మంచి సర్పంచి మీ ఊ ళ్లో లేకపోతే.. గ్రామాలు దెబ్బతింటాయని అన్నారు. రాజ కీయ కక్షలు మాని పదేళ్లు అండగా నిలబడండి. రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడదాం. సర్పంచ్ ఎన్నికల్లో మంత్రులు, తుమ్మల, భట్టి, పొంగులేటితో కలిసి గ్రామాలను అభివృద్ధి పథం వైపు నడిపించే వారిని ఎన్నుకోండని సీఎం విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కు కంచుకోట అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మొత్తం కాంగ్రెస్‌కు అండగా నిలబడిందన్నా రు. 1969లో తెలంగాణ ఉద్యమానికి పునాదులు పడ్డవే పాల్వంచలోనేనని చెప్పారు. 60ఏండ్లు ఉ ద్యమం నడవడా నికి కారణం ఈ పాల్వంచనే అని చెప్పారు. కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంట్ కోసం వేలాది ఎకరాలు భూమి ఇచ్చారని చెప్పారు. దేశంలో వ్యవసాయం అభివృద్ధికి కారణం కాంగ్రెస్ అన్నారు రేవంత్. నాగార్జున సాగర్, శ్రీశైలం, ఎస్సారెస్పీ ప్రాజెక్టులు నెహ్రూ కట్టినవేనని తెలిపారు. ఈ పదేళ్లలో ఖమ్మం జిల్లాలోని ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. కృష్ణా,గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా తడవాలన్నారు. ఎడ్యుకేషన్ కు సంబంధించి ప్రతీ అవకాశాన్ని జిల్లాకు ఇస్తున్నామన్నారు. పదేండ్లు పాలించినోళ్లు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తనదన్నారు. సర్కార్ ఏ సంక్షేమ పథకం మొదలు పెట్టి నా.. ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభించామని.. సన్నబి య్యం, రేషన్ పంపిణీ ఈ జిల్లా నుంచే ప్రారంభించామ న్నారు. మీ ఓటే ఆయుధంగా మారి ప్రజాపాలన అంది స్తుందన్నారు. మంచోడినే సర్పంచ్ గా ఎన్నుకోవాలని.. మందుకో..డబ్బుకో ఓటేస్తే ఊరు మునుగుతుందని సూచించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రు లు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,ఎంపిలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు

- సోనియా, రాహుల్‌కు అండగా మనమంతా ఉన్నాం
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే మన అంతిమ లక్ష్యం
- పార్లమెంట్‌లో ఓట్ చోరీపై చర్చ రాకుండా కుట్రలు
- అభివృద్ధి,సంక్షేమంతో ముందుకు దూసుకెళ్తున్నాం
- టీపీసీసీ సమావేశంలో సీఎం

**హైదరాబాద్, డిసెంబర్ 2:** కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని.. ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించాలనే ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ నేతలను తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి.. నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్ధరించే ప్రక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ఆయన సోదాహరణంగా వివరించారు.

**ఉస్మానియాను ప్రపంచస్థాయిలో నిలబెడతాం**

డిసెంబర్ 7న ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తామని సీఎం చెప్పారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు. ఓయూను ప్రపంచ స్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన తెలంగాణ - 2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దిగ్గజ నేతల సలహాలు సైతం తీసుకున్నామని పేర్కొన్నారు.

**ఓఆర్ఆర్ బయటకు పరిశ్రమలు..**

కోర్ అర్బన్‌ను క్యూర్ చేయాలని తాము నిర్ణయించామన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, పరిశ్రమల తరలింపు తదితర అంశాలు తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని వివరించారు. కొన్ని పరిశ్రమలు నడిచే పరిస్థితి లేక మూతపడ్డాయన్నారు. మరికొన్ని పరిశ్రమల ఊరు, నగరం నడిబొడ్డున ఉన్నాయని.. ఆయా పరిశ్రమలను తరలిస్తే కొంత భూమి అందుబాటులోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

**బీఆర్ఎస్‌పై ఫైర్..**

అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకెళ్తున్నామన్నారు. పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఎయిర్‌పోర్టు కూడా తేలేదం టూ బీఆర్ఎస్‌పై రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4 ఎయిర్‌పోర్టులు తెచ్చామని గుర్తు చేశారు. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమం దిశగా తీసుకెళ్తున్నామని వివరించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. అందరి కృషితో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు.




**డీసీసీలకు వార్నింగ్..**

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. కోటి మంది మహిళలకు చీరలు అందించడమే తమ లక్ష్యమన్నారు. చీరలు అందలేదంటూ ఫిర్యాదులు వస్తే అందుకు డీసీసీ లదే బాధ్యత అంటూ సీఎం హెచ్చరించారు. డిసెంబర్ నెలాఖరులోగా మహిళలందరికీ చీరలు అందించాలని డీసీసీలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



# అయ్యా.. నా భార్యను గెలిపించండి

**ఓ వ్యక్తి కన్నీటితో భార్య కోసం ప్రచారం**

**సిద్దిపేట, డిసెంబర్ 2:** ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో ఎలాగైనా తన భార్యను సర్పంచ్‌గా గెలిపించాలని ఓ వ్యక్తి ఇల్లిల్లు తిరుగతూ ప్రచారం చేపట్టాడు. ఎలాగైనా గెలిపిస్తే గ్రామానికి సేవ చేస్తానంటూ ఆ వ్యక్తి కంటతడి పెట్టుకున్నాడు. ఈ ఘటన సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలో జరిగింది. నాగుల ప్రశాంత్ అనే వ్యక్తి గత సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. రెండో విడత నామినేషన్లకు మంగళవారం చివరి రోజు కావడంతో భార్యతో నామినేషన్ వేయించాడు. గత ఎన్నికల్లో తాను ఓడిపోయాయని.. ఈసారి తన భార్య నాగుల స్రవంతిని గెలిపించాలని వేడుకుంటూ కంటతడి పెట్టుకున్నారు. ఈసారి తనను సర్పంచ్‌గా గెలిపించాలని స్రవంతి ఓటర్లను కోరారు. మహిళకు రిజర్వ్ కావడంతో అతను తన భర్యను బరిలోకి దింపాడు. గతంలోనే తాను ఉన్నదంతా ఖర్చు పెట్టానని అన్నాడు. అందువల్ల ఈసారి గెలిపించాలని వేడుకున్నాడు.

# పవన్‌జీ.. క్షమాపణలు చెప్పండి

**లేదంటే తెలంగాణలో మీ సినిమాలు ఆడవ్**

**సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక**



**హైదరాబాద్, డిసెంబర్ 2:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియవని తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ తెలిసీ తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం కాగానే ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమలో పర్యటించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆయన డిమాండ్ చేశారు. పవన్ క్షమాపణ చెబితే.. తెలంగాణలో ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు ఆడుతుందన్నారు. లేకుంటే సినిమాలు ఆడవని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. పవన్ కల్యాణ్ సోదరుడు చిరంజీవి సూపర్ మ్యాన్ అని అభివర్ణించారు. ఆయనకు రాజకీయాలతో సంబంధం లేదని గుర్తు చేశారు. అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి హితవు పలికారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యల వల్ల తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాము ఎంతో నష్టపోయామని మంత్రి కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ఆదాయాన్ని విశాఖపట్నం, కాకినాడ, తిరుపతికే వాడుకున్నారని వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వల్ల నష్టపోయామని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. కోనసీమ ప్రాంతంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ నాయకుల దిష్టి వల్ల ఈ ప్రాంతంలోని కొబ్బరి మొక్కలు ఎండిపోయాయంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణలోని రాజకీయ నాయకులు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ తెలంగాణ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# రేవంత్ సభ అట్టర్ ఫ్లాప్

**లిఫ్టుకు రెండుసార్లు శంకుస్థాపన చేస్తారా**

**మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి**



**హైదరాబాద్,డిసెంబర్ 2:** సీఎం రేవంత్ రెడ్డి విజయోత్సవాల మొదటి సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. కొడంగల్, నారాయణ్ పేట లిఫ్ట్‌కు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా శంకుస్థాపన చేశారు. మక్తల్‌లో పంచాయతీ ఎన్నికల సందర్భంగా మ-రోసారి సీఎం శంకుస్థాపన చేశారన్నారు. ఒకే ప్రాజెక్టుకు సీఎం రెండు సార్లు శంకుస్థాపన చేస్తారా ? అని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. హామీలు అమలు చేయలేదు కనుకే సీఎం సభకు జనాలు రాలేదన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే పాలమూరు-రంగారెడ్డి పథకాన్ని సీఎం పూర్తి చేయడం లేదు. కమిషన్ల కోసమే కొడంగల్ లిఫ్టు పథకాన్ని ముందుకు తెచ్చారు.. సీఎం, ఆయన సోదరులు కమిషన్ల కక్కుర్తిలో మునిగిపోయారు. కేసీఆర్ ఫార్మా సిటీకి సేకరించిన 14 వేల ఎకరాలను వాడుకుని ఫ్యూచర్ సిటీ అని మభ్యపెడుతున్నారన్నారు. ఎన్నికలప్పుడు ఫార్మా భూములను రైతులకు తిరిగి ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చి మాట తప్పారు. ఫ్యూచర్ సిటీని నార్త్ ఇండియా సినీ యాక్టర్లకు అప్పజెబుతున్నారు. రామోజీ ఫిలిం సిటీ ఉండగా ఇంకా వేరే ఫిలిం సిటీలు ఎందుకు? అని ప్రశ్నించారు. కేసీఆర్ కృషి వల్లే కోకాపేటలో ఎకరాకు రూ.150 కోట్ల ధర పలుకుతోంది. కేసీఆర్ వేసిన వెంచర్లలో అమ్ముకుని రేవంత్ బతుకుతున్నాడు. రేవంత్‌కు దమ్ముంటే ఫ్యూచర్ సిటీలో వెంచర్ వేసి కోకాపేట రేటు తెప్పించగలరా ? అని పట్నం నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.

# హిల్ట్ పాలసీపై బీఆర్ఎస్ పోరుబాట

- ఎనిమిది బృందాలతో ఆయా ప్రాంతాల్లో పరిశీలన
- నేటి నుంచి రెండ్రోజులు ఎనిమిది బృందాల పర్యటన
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి



**హైదరాబాద్, డిసెంబర్ 2:** గ్రేటర్ పరిధిలోని రూ. 5లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ హిల్ట్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకులతో కూడిన నిజనిర్ధారణ బృందాలను నియమించారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన కోసం, ఉపాధి కల్పన కోసం అతి తక్కువ ధరకే కేటాయించిన భూములను, ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారని ఆరోపించారు. సుమారు 9,300 ఎకరాల భూములను మార్కెట్ విలువ కంటే అతి తక్కువకు, కేవలం ఎస్ఆర్ఓ రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశాన వాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న ప్రభుత్వం, వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నదని మండిపడ్డారు. ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడలను 8 క్లస్టర్లుగా విభజించి, పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బృందాలు పర్యటించనున్నాయి. అక్కడ స్థానిక నాయకులను, ప్రజలను కలుపుకొని వాస్తవ మార్కెట్ విలువకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఉన్న భారీ వ్యత్యాసాన్ని ప్రజల ముందు ఉంచనున్నారు. వీటితో పాటు అక్కడి పారిశ్రామిక వాడల ద్వారా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు ఏమేమి చేయవచ్చు, అక్కడి స్థానిక ప్రజల సుదీర్ఘకాలం డిమాండ్లను ఆకాంక్షలను కూడా పార్టీ నేతలు తెలుసుకోనున్నారు. ఒకప్పుడు అక్కడ పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం ప్రజలు భూములు ఇచ్చిన తీరును ప్రభుత్వం కేటాయించిన తీరును వాటిని అత్యంత చవకగా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వాలు కట్టబెట్టిన అంశాన్ని, వాటి ఉద్దేశాలను పార్టీ నేతల బృందాలు ప్రస్తావించనున్నాయి. డిసెంబర్ 3, 4 తేదీల్లో హిల్ట్ పాలసీ స్కామ్‌పై నిజనిర్ధారణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఎనిమిది బృందాలు ఆయా ప్రాంతాల్లో పర్యటించనున్నాయి. ఇందులో భాగంగా..క్లస్టర్-1లో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నేతృత్వంలో మాజీమంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మెదక్ ఎమ్మెల్యేల బృందం పాశమైలారం, పటాన్ చెరువు, రామచంద్రాపురం ప్రాంతాలను సందర్శించనున్నారు. క్లస్టర్-2లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి నేతృత్వంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీ దేవి, ఉప్పల్ నాయకులు కలిసి నాచారం, మల్లాపూర్, ఉప్పల్, చర్లపల్లి ప్రాంతాల్లో పర్యటిస్తారు. క్లస్టర్-3లో శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి నేతృత్వంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావుతో కూడిన బృందం మౌలాలి, కుషాయిగూడ పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తారు. క్లస్టర్-4లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందతో కలిసి జీడిమెట్ల, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పర్యటించనున్నారు. క్లస్టర్-5లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ నవీన్ రావు సనత్ నగర్, బాలానగర్ ఏరియాలను పరిశీలిస్తారు. క్లస్టర్-6లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మేడ్చల్ ఇండస్ట్రియల్ పార్కుకు వెళ్తారు. క్లస్టర్-7లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, స్వామి గౌడ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పటోళ్ల కార్తిక్ రెడ్డి.. కాటేదాన్, హయత్‌నగర్‌లో పర్యటిస్తారు. క్లస్టర్-8లో మాజీ మంత్రి మహ్మూద్ అలీ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎండీ సలీం, చందులాల్‌తో కూడిన బృందం బారాదరి పారిశ్రామిక వాడను సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తారు.

# మరింత దిగజారిన రూపాయి మారకం

**రూ.90వద్ద కనిష్టాకి పడిపోయిన తీరు**

**నష్టాల బాటలో సాగిన సూచీలు**



**న్యూఢిల్లీ,డిసెంబర్ 2:** రూపాయి విలువ మరింతగా దిగజారింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ రూ.90 వద్ద రికార్డు కనిష్టానికి పడిపోవడం మదుపర్లను కలవరపెట్టింది. దీంతో సూచీలకు వరుసగా రెండో రోజు కూడా నష్టాలు తప్పలేదు. రోజంతా సూచీలు నష్టాల బాటలోనే సాగాయి. సోమవారం విదేశీ మదుపర్లు రూ.1, 171 కోట్ల విలువైన షేర్లను అమ్మేయడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తమయ్యారు. అలాగే ఆర్బీఐ వడ్డీ రేట్ల కోత ఇప్పట్లో ఉండదనే అంచనాలు, అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం సూచీలను వెనక్కి లాగాయి. దీంతో ఈ రోజు సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతో రోజును ముగించాయి..గత సెషన్ ముగింపు (85, 6416)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 300 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత పెరిగాయి. నెగిటివ్ వార్తల కారణంగా చివర్లో అమ్మకాలు పెరగడంతో సెన్సెక్స్ భారీగా నష్టపోయింది. చివరకు సెన్సెక్స్ 503 పాయింట్ల నష్టంతో 85, 138 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 143 పాయింట్ల నష్టంతో 26, 032 వద్ద స్థిరపడింది. ÷న్సెక్స్‌లో ఆసియన్ పెయింట్స్, హిటాచీ ఎనర్జీ, మదర్సన్, వోడాఫోన్ ఐడియా, ÷-లగెన్‌మార్క్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. ఇండియన్ బ్యాంక్, నవుమా హెల్త్‌కేర్, ఎన్‌బీసీసీ, జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, అదానీ ఎనర్జీ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 132 పాయింట్లు నష్టపోయింది. బ్యాంక్ నిఫ్టీ 407 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.87గా ఉంది.



# అస్సాం ముఖ్యమంత్రితో తెలంగాణ మీడియా ప్రతినిధుల బృందం భేటీ

**గువాహటి, డిసెంబర్ 2:** ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ), హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏడు రోజుల మీడియా ఎక్స్‌పోజర్ టూర్‌లో అస్సాంను సందర్శిస్తున్న తెలంగాణ మీడియా ప్రతినిధుల బృందం మంగళవారం అస్సాం రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మను కలిసి పరస్పర చర్చలు నిర్వహించింది. భేటీ సందర్భంగా ముఖ్యమంత్రి రాష్ట్రంలోని పాలన, అభివృద్ధి, సామాజిక-ఆర్థిక పరిస్థితులపై విస్తృతంగా వివరణ ఇచ్చారు. గతంలో తీవ్రవాద కార్యకలాపాల ప్రభావం ఎక్కువగా ఉన్నప్పటికీ, గత దశాబ్దం కాలంగా అస్సాం పూర్తిగా శాంతిని సాధించిందని, ఈ కాలంలో సుమారు 8,000 మంది మాజీ ఉగ్రవాదులు ప్రధాన ధారలోకి వచ్చారని తెలిపారు. దీని వల్ల గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాలలో హింసాత్మక ఘటనలు గణనీయంగా తగ్గాయని చెప్పారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ అస్సాం ప్రస్తుతం దేశంలోని అత్యుత్తమ ప్రదర్శన చేస్తున్న రాష్ట్రాలలో ఒకటిగా నిలుస్తోందని తెలిపారు. ఎరువుల తయారీ యూనిట్లు, ఎథనాల్ ప్లాంట్లు, రాబోయే సెమీకండక్టర్ తయారీ యూనిట్ వంటి ముఖ్య ప్రాజెక్టులతో ₹4%-%5 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి ఆకర్షితమవుతున్నాయని వివరించారు. గత ఏడాది 36% మూలధన పెట్టుబడి వృద్ధి రాష్ట్ర అభివృద్ధి వేగాన్ని సూచిస్తోందని చెప్పారు. గత ఐదేళ్లలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను యువతకు అందించినట్టు తెలిపారు. ఆరోగ్య రంగంపై మాట్లాడుతూరాష్ట్ర బడ్జెట్‌లో 6% ను ఆరోగ్యానికి కేటాయించారని, "ఒక్కో జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజీ" లక్ష్యంతో 15 మెడికల్ కాలేజీలు పూర్తి కాగా, 10 నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో భారతదేశపు తొలి ప్రోటాన్-బీమ్ థెరపీ యంత్రం ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. టాటా ట్రస్ట్‌తో భాగస్వామ్యంగా 17 క్యాన్సర్ ఆసుపత్రులు కూడా నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. మహిళల భద్రతపై ప్రశ్నలకు స్పందిస్తూ ముఖ్యమంత్రిపెద్దలు చదువులో అమ్మాయిల చేరిక పెంపు, టీ ట్రైబ్స్‌లో గర్భిణీ స్త్రీలకు పోషణ సహాయం, పలు స్కాలర్‌షిప్‌లు వంటి చర్యల ద్వారా మహిళా సంక్షేమం బలోపేతం అవుతోందని చెప్పారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలు సుమారు 30,000 నుంచి గత మూడు సంవత్సరాల్లో 5,173 కు తగ్గాయి అని వివరించారు. ముఖ్యమంత్రి, తెలంగాణ మీడియా బృందాన్ని వచ్చే రోజుల్లో అస్సాం సంస్కృతి, సంప్రదాయాలు, అభివృద్ధి ప్రయాణాన్ని ప్రత్యక్షంగా తెలుసుకోవాలని కోరారు.

# పవన్ కల్యాణ్ నరదిష్టి వ్యాఖ్యలు దుర్మార్గం

**పదిరోజులైనా మన మంత్రులకు సోయిలేదు**

**మాజీమంత్రి జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్**





**హైదరాబాద్, డిసెంబర్ 2:** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ 'నర దిష్టి' వ్యాఖ్యలపై తెలంగాణలో రాజకీయ దుమారం చెలరేగుతోంది. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ ప్రతిపక్ష నేతలతో పాటు కాంగ్రెస్ మంత్రులు మూకుమ్మడిగా దాడికి దిగారు. కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పది రోజుల తర్వాత స్పందించిన మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ మంత్రులు స్పృహలో లేరని విమర్శించారు. కొందరు వాటర్‌లో నీళ్లు కలుపుకుని స్పృహ కోల్పోతున్నారని ఎద్దేవా చేశారు. మరికొందరు కమిషన్లు పంచుకునే పనిలో బిజీగా ఉన్నారని అన్నారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పది రోజులకు స్పందించడం హాస్యాస్పదమని జగదీశ్ రెడ్డి అన్నారు. ఒక ప్రాంతం, ఒక మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడితే వాటిని ఉపసంహరించుకోవాలని సూచించారు. ఉద్యమ సమయంలో తామెప్పుడూ ప్రాంతాలను దూషించలేదని తెలిపారు. అన్నదమ్ములుగా విడిపోయి వేర్వేరుగా కలిసి బతుకుదామని కేసీఆర్ ఆనాడే చెప్పారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత కేసీఆర్ నీడలో హైదరాబాద్‌లో ప్రశాంతంగా ఉన్నామని ఏపీ ప్రజలే చెప్పారని గుర్తుచేశారు. ఇప్పటికైనా పవన్ కల్యాణ్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటే మంచిదని హితవు పలికారు. పవన్ కల్యాణ్ సినిమాలను ఆపుతామని ఇక్కడి మంత్రి కామెడీగా మాట్లాడుతున్నారని కోమటిరెడ్డిని ఉద్దేశించి జగదీశ్ రెడ్డి విమర్శించారు. వాస్తవానికి అభిమానం వేరు.. రాజకీయం వేరు అని చెప్పారు. తమ అభిమాన హీరోగా ఎవరి సినిమాలనైనా ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. పది రోజుల తర్వాత కాంగ్రెస్ మంత్రులు స్పందించిన తీరు ఇద్దరిలో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగినట్టుందని విమర్శించారు. పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మండిపడుతూ.. పవన్ రాజకీయ ప్రయాణాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒంటరిగా గెలవలేని వ్యక్తి పవన్ కళ్యాణ్. సొంతగా ఎన్నికల్లో గెలవలేక, కమ్మ, కాపు సామాజిక వర్గాలను ఏకం చేసి సినిమాలో లాగా సమయానికి చంద్రబాబు వచ్చి కాపాడితే గెలిచి ఉప ముఖ్యమంత్రి అయ్యావు. అసలు తెలంగాణ మీద నీకెందుకు అంత ఏడుపు? తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేక మాట్లాడుతున్నావా? అంటూ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలను అవమానించేలా పవన్ వ్యాఖ్యలు ఉన్నాయని, వాటిని బీఆర్ఎస్ పార్టీ ఖండిస్తుందని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ వివాదంపై పవన్ కల్యాణ్ వెంటనే స్పందించి, తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఇన్‌చార్జి కలెక్టర్

## బోయినపల్లి ఏఎంసీలో ధాన్యం కొనుగోళ్ల పరిశీలన



**బోయినపల్లి, డిసెంబర్ 2 (మనసులో మాట):**

గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఇన్‌చార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. బోయినపల్లి లోని ఆర్ఓ కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. నామినేషన్‌తో పాటు అభ్యర్థి నూతన బ్యాంక్ ఖాతా కచ్చితంగా ఉండాలని, అన్ని వివరాలు నింపాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించిన తరువాత వారితో ఎన్నికల నియమావళి, వ్యయం వివరాల అందజేతపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం హెల్ప్ డెస్క్ పరిశీలించి, అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. బోయినపల్లి జడ్పీ హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసి, చేయాల్సిన ఏర్పాట్లపై ఎంపీడీఓ కు సూచనలు చేశారు.

### లారీలను అందుబాటులో ఉండాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన మేర లారీలు అందుబాటులో ఉండాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బోయినపల్లి మండల కేంద్రంలోని ఏఎంసీ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇన్‌చార్జి పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతం, తూకం తనిఖీ చేశారు. అనంతరం ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన టార్పాలిన్, వసతులు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే సమీప రైస్ మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ వేగంగా పూర్తి చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం నిలువలకు అనుగుణంగా లారీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాశ్. జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీఓ జయశీల తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళిక ప్రకారం చదివి ఎదగాలి

### ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ • బోయినపల్లి మోడల్ స్కూల్‌లో ఆకస్మిక తనిఖీ

**బోయినపల్లి, డిసెంబర్ 2 (మనసులో మాట):**

ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. బోయినపల్లి మోడల్ స్కూల్ లో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు, విద్యాలయం ఆవరణ, మధ్యాహ్న భోజనం మెనూ, తయారీని పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఆహార పదార్థాలను సిద్ధం చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. 7వ తరగతి గదిలో ఇంగ్లీష్ పాఠం కొనసాగుతుండగా, పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి రోజూ స్కూల్ కు రావాలని విద్యార్థులకు సూచించారు. సిలబస్ ఫిబ్రవరిలో పూర్తి చేయాలని, వార్షిక పరీక్షలకు సాధన చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులందరూ అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలని, ఇంగ్లీష్ లో అనర్గళంగా మాట్లాడేలా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# బీసీ సంక్షేమ సంఘం నాయకుల ముందస్తు అరెస్ట్

**కరీంనగర్, డిసెంబర్ 2 (మనసులో మాట):**

కరీంనగర్ లోని డిసిసి కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయడానికి వెళుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు , బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి ఎస్ ఆనంద్ , జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషలక్ష్మి , జిల్లా కన్వీనర్ మియాపురం రవీంద్ర చారి తోపాటు బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులను సీఐ సృజన్ రెడ్డి ముందస్తు అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించారు.. అనంతరం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ మాట్లాడుతూ బుదవారం హుస్నాబాద్ లో నిర్వహించే సీఎం ప్రోగ్రాం అడ్డుకుంటామని వారు తెలిపారు. సీఎం గారు కామారెడ్డి లో ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ల డిక్లరేషన్ను రేపటి సభలో ప్రసంగించాలని లేనిపక్షంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని అన్ని బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు కుల సంఘాల నాయకులు ప్రధాన రాజకీయ పార్టీ నేతలు అందరం కలిసి నిరసన వ్యక్తం చేస్తూ సభ ముట్టడి చేస్తామని వారు తెలిపారు.. డిసెంబర్ 8 , 9 వ తేదీన ఢిల్లీలో జరిగే జంతర్ మంతర్ వద్ద మహాధర్నా , పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి వేలాదిమంది తో తరలి వెళ్తున్నామని వారు తెలిపారు.త్వరలో బీసీల కార్యాచరణను ప్రకటిస్తామని వారు తెలిపారు.



# జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఘన సన్మానం

**కరీంనగర్, డిసెంబర్ 02 (మనసులో మాట):**

ప్రజాసేవ, పరిపాలన, వినూత్న కార్యక్రమాల రూపకల్పనలో చేసిన విశిష్ట కృషిని గుర్తిస్తూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రతిష్ఠాత్మక భారత్ గౌరవ్ అవార్డును గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదలు, అనాథలు, బలహీన వర్గాల కోసం కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్‌కు ఈ అవార్డు రావడం సంతోషకరమైన విషయమని అన్నారు. కలెక్టర్ చేపట్టిన ముఖ్య కార్యక్రమాలను ఆయన కొనియాడారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అనాథ బాలికకు వివాహం నిర్వహించడం మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిందన్నారు. మహిళా అభ్యున్నతి: ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న "శుక్రవారం సభ" పేరిట ప్రత్యేక కార్యక్రమం మహిళల అభ్యున్నతికి ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. ఆరోగ్య మహిళ: మహిళ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందనే భావనతో ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళలందరికీ రూ. 50 వేల ఖరీదైన ఉచిత వైద్య పరీక్షలు చేయించడం గొప్ప విషయమని కొనియాడారు. విద్యార్థులకు ప్రోత్సాహం: పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు నూతన ప్రోత్సాహం ఇస్తూ, మళ్లీ బడిబాట పట్టించే ప్రత్యేక మార్గదర్శక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.

### సైన్ లాంగ్వేజ్ నేర్చుకున్న అరుదైన అధికారిణి

పనిచేసే ప్రాంతపు భాష, సంస్కృతులను స్వయంగా నేర్చుకుంటూ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన అరుదైన అధికారిణి పమేలా సత్పతి గారేనని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బధిర విద్యార్థుల అవసరాలను అర్థం చేసుకోవడానికి స్వయంగా సైన్ లాంగ్వేజ్ నేర్చుకుని దివ్యాంగుల కోసం విశేష సేవలు అందిస్తున్నారని వివరించారు.కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షకార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంఘం లక్ష్మణరావు, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాగి శ్రీనివాస్, కార్యదర్శి సర్దార్ ఆర్వీందర్ సింగ్, తిరుమల శారద, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు-%కార్యదర్శులు కోట రామస్వామి, శంకర్, లవ్ కుమార్, కమలాకర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై సమరశంఖం

### కరీంనగర్‌లో 'ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్ - సైబర్ క్లబ్' శిక్షణ ప్రారంభం




**కరీంనగర్, డిసెంబర్ 2 (మనసులో మాట):**

మారుతున్న సాంకేతిక యుగంలో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌస్ ఆలం ఉద్ఘాటించారు. సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం "ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్ -%- సైబర్ క్లబ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్" ఘనంగా ప్రారంభమైంది. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి, కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.

### సైబర్ అవగాహన కీలకమన్న సీపీ

కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ, సైబర్ నేరాలు నిత్యం కొత్త రూపాలు సంతరించుకుంటున్న నేపథ్యంలో, సమాజంలో సైబర్ అవగాహన కల్పించడం ఎంతో కీలకమని పేర్కొన్నారు. కళాశాల విద్యార్థులు, ఎన్‌సిసి మరియు ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు ముందుకొచ్చి ప్రజల్లో డిజిటల్ భద్రతపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. "ప్రతి ఒక్కరు సైబర్ సేఫ్టీ అంబాసిడర్లుగా ఎదగాలి" అంటూ విద్యార్థులను ప్రోత్సహించారు.

### సైబర్ సేఫ్టీ ప్రతిజ్ఞ

ఈ సందర్భంగా, సైబర్ మోసాల నుండి ప్రజలు తమను తాము రక్షించుకునేందుకు వీలుగా రూపొందించిన "సైబర్ సేఫ్టీ ప్రతిజ్ఞ" ను పాల్గొన్న విద్యార్థులందరితో ప్రమాణం చేయించారు. వ్యక్తిగత సమాచారాన్ని జాగ్రత్తగా వినియోగించడం, అపరిచిత లింకులను నొక్కకపోవడం, ధృవీకరణ లేకుండా ఆన్‌లైన్‌లో డబ్బులు పంపకపోవడం వంటి ముఖ్యమైన అంశాలు ఈ ప్రతిజ్ఞలో భాగమని అధికారులు తెలిపారు. సైబర్ సేఫ్టీపై అవగాహన కల్పించే ఈ శిక్షణ కార్యక్రమాలు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆరు వారాల పాటు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.ఈ ప్రారంభోత్సవంలో అడిషనల్ ఎస్పీ వెంకటరమణ, ఏసీపీ శ్రీనివాస్ జీ, సైబర్ క్రైమ్ ఏసీపీ కొత్వాల్ రమేష్, సీఐ సునీల్, బీటీ కోర్ ఇన్స్పెక్టర్ శ్రీ సరిలాల్, సైబర్ క్రైమ్ ఎస్ఐ జోస్న, ఎస్ఐ అనిల్ కుమార్, సైబర్ క్రైమ్ సిబ్బందితో పాటు కళాశాల విద్యార్థులు, ఎన్‌సిసి %ం ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు

### నేడు ప్రధానిని ఆహ్వానించనున్న సీఎం రేవంత్

### వివిధ రాష్ట్రాల బాధ్యతలు మంత్రులకు అప్పగింత

**హైదరాబాద్, డిసెంబర్ 2 డిసెంబర్ 2 (మనసులో మాట):**




తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సుకు ప్రధానమంత్రి మోదీ సహా అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఢిల్లీ వెళ్తోన్న సీఎం రేవంత్‌రెడ్డి.. బుధవారం ఉదయం 11 గంటలకు ప్రధాని మోదీతో భేటీ కానున్నారు. 'తెలంగాణ రైజింగ్-2025' సదస్సుకు రావాలని ప్రధానిని ఆహ్వానించనున్నారు. అనంతరం పలువురు కేంద్రమంత్రులనూ సదస్సుకు ఆహ్వానించానున్నారు. అలాగే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్, మల్లికార్జున ఖర్గే సహా ఇతర కేంద్రమంత్రులను ఆహ్వానించనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచన మేరకు పలువురు మంత్రులు గురువారం వివిధ రాష్ట్రాలకు వెళ్లి సీఎంలను ఆహ్వానించనున్నారు. రాష్ట్ర ఎంపీల బృందం.. ఢిల్లీ సీఎం, కేంద్రమంత్రులు, గవర్నర్లను ఆహ్వానించనుంది. ఈ మేరకు మంత్రులకు ఆహ్వాన బాధ్యతలను అప్పగించారు. ఇందులో భాగంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి - జమ్ముకశ్మీర్, గుజరాత్ రాష్ట్రాలకు వెళ్లి సిఎంలను ఆహ్వానిస్తారు. దామోదర్ రాజనర్సింహ - పంజాబ్, హరియాణాలకు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి - ఆంధ్రప్రదేశ్ శ్రీధర్‌బాబు - కర్ణాటక, తమిళనాడు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి - ఉత్తర్‌ప్రదేశ్, పొన్నం ప్రభాకర్ - రాజస్థాన్‌కొండా సురేఖ - ఛత్తీస్‌గఢ్, సీతక్క - పశ్చిమ బెంగాల్, తుమ్మల నాగేశ్వరరావు - మధ్యప్రదేశ్, జూపల్లి కృష్ణారావు - అస్సాం, వివేక్ - బిహార్, వాకిటి శ్రీహరి - ఒడిశా, అడ్లూరి లక్ష్మణ్ - హిమాచల్‌ప్రదేశ్, మహ్మద్ అజారుద్దీన్ -మహారాష్ట్ర సీఎంను ఆహ్వానించనున్నారు.

# మూగ బాలుడిపై వీధికుక్కల దాడి

### తీవ్ర గాయాలతో నీలోఫర్‌కు తరలింపు



**హైదరాబాద్, డిసెంబర్ 2 (మనసులో మాట):**

హైదరాబాద్‌లోని హయత్‌నగర్ శివగంగ కాలనీలో ఇంటి ముందు ఆడుకుంటున్న ఏడేండ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేశాయి. సుమారు 10 నుంచి 20 కుక్కలు ఎగబడటంతో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. శునకాల దాడిలో అతని చెవి ఊడిపోవడంతో పాటు తల, నడుము, వీపు భాగాల్లో తీవ్రగాయాలయ్యాయి. ప్రకాశం జిల్లాకు చెందిన తిరుపతిరావు, చంద్రకళ దంపతులు మూడేండ్లుగా శివగంగ కాలనీలో కిరాయికి ఉంటున్నారు. వారి కుమారుడు ప్రేమ్‌చంద్ పుట్టుకతో మూగవాడు. మంగళవారం ఉదయం తండ్రి మేస్త్రీ పనికి వెళ్లగా, తల్లి ఇంట్లో నీళ్లు పడుతున్నది. ఈ క్రమంలో ఇంటి బయట ఆడుకుంటున్న ప్రేమ్‌చంద్‌పై ఒక్కసారిగా కుక్కలు దాడి చేశాయి. గమనించిన స్థానికులు వాటిని తరిమేసి బాలుడిని రక్షించారు. అనంతరం అతడిని నల్ల కుంట ఫీవర్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడి నుంచి నిలోఫర్‌కు పంపడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నారు. కాగా, నగరంలో ప్రతిరోజు ఏదో ఒక చోట చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేస్తున్నాయని, జీహెచ్ఎంసీ అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రహమత్‌నగర్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**ఖైరతాబాద్, డిసెంబర్ 2 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్ నగర్ డివిజన్‌లో తెలంగాణ రాష్ట్ర ఇండిపెండెంట్ పాస్టర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 19వ సెమీ క్రిస్మస్ వేడుకలు ఆదివారం హెచ్ఎఫ్ నగర్ ఫంక్షన్ హాల్‌లో విశేషంగా జరిగాయి. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రతీ ఏడాది నిర్వహించే ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, ఆధ్యాత్మిక నాయకులు, యువత పెద్ద ఎత్తున హాజరై వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేదికపై పాస్టర్ సొసైటీ నేతలతో కలిసి అతిథులు క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి వేడుకలకు శుభారంభం చేశారు. కార్యక్రమం ప్రారంభంలో పిల్లలు, యువజన సంఘాలు నిర్వహించిన క్రిస్మస్ క్యారల్స్, ప్రార్థన గీతాలు, నాటికలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ 'క్రిస్మస్ పండుగ ప్రతి ఒక్కరికి ప్రేమ, శాంతి, సహనం అనే విలువలను గుర్తు చేస్తుంది. యేసు క్రీస్తు బోధనలన్నీ మానవత్వానికి మార్గదర్శకం. సమాజంలో శ్రేయస్సు కోసం, శత్రువుల పట్ల కూడా క్షమాగుణంతో వ్యవహరించాలని ఆయన ఇచ్చిన సందేశం నేటి కాలంలో మరింత ప్రాధాన్యత సంతరించుకుంది' అని పేర్కొన్నారు. రహమత్ నగర్ అభివృద్ధికి ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ మరిన్ని సేవలు అందించడానికి తాను కట్టుబడి ఉన్నానని తెలిపి, క్రైస్తవ సహోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ సీఎన్ రెడ్డి మాట్లాడుతూ, క్రైస్తవ సమాజం ఎప్పుడూ శాంతి, సేవా భావంతో ముందుండి పనిచేస్తుందని అభినందించారు. ప్రజల అవసరాల కోసం తమ పరిధిలో అన్ని విధాల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సొసైటీ నాయకులు, క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం నిషేధం

### కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్, డిసెంబర్ 2 (మనసులో మాట):**

సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను ఈ నెల 31 వరకు పొడిగించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. మద్యం సేవించి మద్యం ప్రియులు వీధుల్లో, రోడ్లపై అసభ్యపదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించింది. మద్యంప్రియుల ఆగడాలకు కళ్లెం వేయడంతోపాటు ప్రజల భద్రత, రక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. హైదరాబాద్ నగర పోలీసు చట్టం, పసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



జనగామ జిల్లా జాఫర్‌గడ్ మండలం ఉప్పుగల్లుకు చెందిన పదేళ్ల చిన్నారి గట్టు స్నేహిత వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చి తప్పిపోయింది. వెంటనే స్పందించిన బ్లూ కోర్ట్ సిబ్బంది చిన్నారిని గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా చిన్నారి తండ్రి శ్రీకాంత్ బ్లూకోర్ట్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

- వేములవాడ

## అపరిచితులతో అప్రమత్తం

**జిల్లా షీ టీమ్.. మహిళ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు**



**సిరిసిల్ల డిసెంబర్ 2 (మనసులో మాట):** సామాజిక మాధ్యమాల్లో అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా షీ టీమ్ పేర్కొంది. ఎస్పీ మహేశ్ బీగితే సూచనల మేరకు షీ టీమ్ బృందం ప్రతిరోజూ విద్యాసంస్థలు, మహిళలు పనిచేసే ప్రదేశాలను సందర్శిస్తూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో చట్టం, షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. గత నెలలో జిల్లాలో వేధింపులకు పాల్పడిన వారిపై రెండు ఎఫ్‌ఆర్‌ఐలు, రెండు పెట్టి కేసులు నమోదు చేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. మంగళవారం ముస్తాబద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను షీ టీమ్ బృందం సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించింది. వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, వీరయ్య, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్‌తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌పై శిక్షణ



**సిరిసిల్ల డిసెంబర్ 2 (మనసులో మాట):** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ పై తహసీల్దార్లు, ఎంపీఓలు, ఐసీడీఎస్ సూపర్ వైజర్లకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ట్రైనర్లు పీ పీ టీ ద్వారా మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం ఉంటుందని తెలిపారు. వారికి సంబంధిత అప్లికేషన్లు ఎంపీడీఓ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని, వాటిని ఎస్ఈసీ నిబంధనల ప్రకారం నింపి అందజేయాలని సూచించారు. ఈ శిక్షణలో శిక్షణ నోడల్ అధికారి శేషాద్రి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి లక్ష్మీరాజం, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఓ కేంద్రాల తనిఖీ



**ఇల్లంతకుంట డిసెంబర్ 2 (మనసులో మాట):** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పలు ఆర్ఓ కేంద్రాలను జిల్లా సాధారణ పరిశీలకులు రవి కుమార్ మంగళవార తనిఖీ చేశారు. ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు, పెద్దలింగాపూర్ గ్రామాల్లోని నామినేషన్ కేంద్రాలను జిల్లా సాధారణ పరిశీలకులు పరిశీలించారు. ఆయా ఆర్ ఓ కేంద్రాల్లో నామినేషన్లు, హెల్ప్ డెస్క్ ఇతర ఏర్పాట్లను పరిశీలించి, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎంపీడీఓ శశికళ సిబ్బంది ఉన్నారు.

# చారిత్రక చెరువుకు తుది మెరుగులు



- పాతబస్తీకి మణిహారంగా నిలవనున్న 'బమ్రుక్‌నుద్దౌలా'
- 15 రోజుల్లో ప్రారంభానికి సన్నాహాలు
- అభివృద్ధి పనులను పరిశీలించిన హైడ్రా కమిషనర్



**హైదరాబాద్, డిసెంబర్ 2 (మనసులో మాట):** పాతబస్తీకి మణిహారంగా చారిత్రక చెరువు బమ్రుక్‌నుద్దౌలా నిలుస్తుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఆక్రమణలతో ఆనవాళ్లను కో ల్పోయిన ఈ చెరువు హైడ్రా పునరుద్ధరణతో పూర్వ వైభ వాన్ని సంతరించుకుందన్నారు. తుది మెరుగులు దిద్దుకుం టోంది. మరో 15 రోజుల్లో ప్రారంభానికి సిద్ధమౌతున్న బమ్రుక్‌నుద్దౌలా చెరువును హైడ్రా కమిషనర్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. చుట్టూ బండ్‌తో పాటు.. ఇన్‌లెట్లు, ఔట్ లెట్ల నిర్మాణాన్ని తనిఖీ చేశారు. చెరువుకు మూడు వైపులా నిర్మిస్తున్న ప్రవేశ మార్గాలను పరిశీలించారు. స్థానికంగా ఉన్నవారు సులభంగా చెరువు చెంతకు చేరేలా చూడాలని సూచించారు. నిజాంల కాలంలో ఈ చెరువుకు ఎంతో చరిత్ర ఉందని.. దానిని పునరావృతం చేసేలా.. చుట్టూ ఔషధగుణాలున్న మొక్కలతో పాటు.. చల్లటి నీడనిచ్చే చెట్లను నాటాలన్నారు. అన్ని వయసుల వారూ నడిచేలా వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేయాలని, లైటింగ్ చెరువు చుట్టూ ఉండేలా చూడాలన్నారు. పిల్లల కోసం ప్లే ఏరియాలు, వృద్ధుల కోసం సీటింగ్ జోన్లు, ఓపెన్ జిమ్‌లు, పచ్చికబైళ్లు, పార్కులు వంటి సౌకర్యాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. సీసీటీవీ కెమేరాలను ఏర్పాటు చేసి హైడ్రా ప్రధాన కార్యాలయం నుంచి పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

### ఇస్లాం సంప్రదాయాలు ఉట్టిపడేలా..

ఇక్కడ ప్రజలు వచ్చి కూర్చునేందుకు వీలుగా నిర్మిస్తున్న గుమ్మటాల (గజబోలు)తో పాటు ప్రవేశ గేట్లు ఇస్లామిక్ సంప్రదాయాలు ఉట్టిపడేలా అభివృద్ధి చేయాలని హైడ్రా కమిషనర్ సూచించారు. వందల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ చెరువును జాతి సంపదగా భావితరాలకు అందించాల్సిన అవసరాన్ని హైడ్రా కమిషనర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ క్రమంలోనే చెరువు ఆక్రమణలను గత ఏడాది ఆగస్టు నెలలో తొలగించినట్టు చెప్పారు. 4.12 ఎకరాలుగా మిగిలిపోయిన ఈ చెరువు ఆక్రమణలను తొలగించి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడంతో 18 ఎకరాల మేర విస్తరించడమైదన్నారు. వరద కట్టడితోపాటు.. భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని హైడ్రా కమిషనర్ చెప్పారు. ఈ చెరువు ఔట్‌లెట్ నుంచి వెళ్లే నీరు కిందకు పోయేలా.. కాలువలను అంతే సామర్థ్యంతో నిర్మించాలని స్థానిక అధికారులకు సూచించారు. ఇప్పటికే రహదారుల విస్తరణతో పాటు నిర్మాణ పనులు చేపట్టామని జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కమిషనర్‌కు వివరించారు.

### స్థానికుల హర్షం

1770లో హైదరాబాద్ మూడో నిజాం సికందర్ జాకు ప్రధానమంత్రిగా ఉన్న నవాబ్ రుక్నుఉద్‌దౌలా నిర్మించిన బమ్రుక్‌నుద్దౌలా చెరువు. ఈ చెరువులో వనమూలికల చెట్లు, కొమ్మలు వేసి.. ఆ దిగువున నిర్మించిన బావిలోకి ఔషధ గుణాలతో వచ్చిన ఊట నీటిని మాత్రమే నిజాంలు వినియోగించేవారని చరిత్రకారులు చెబుతున్నారు. అంతే కాదు.. ఈ చెరువు చుట్టు సువాసనలు వెదజల్లే పూల మొక్కలు విరివిగా ఉండేవని.. ఆ పూలన్నీ చెరువులో పడదంతో ఇక్కడి నీటిని సెంటు తయారీకి వినియోగించేవారని.. అరబ్ దేశాలకు ఇక్కడి నీరు తీసుకెళ్లే వారని కొంతమంది పేర్కొంటున్నారు. ఇలా ఎంతో చరిత్ర ఉన్న ఈ చెరువు మళ్లీ పునరుద్ధరణకు నోచుకోవడం చాలా ఆనందంగా ఉందని పలువురు సంబర పడుతున్నారు. పాతబస్తీలో ఇలాంటి అభివృద్ధి చాలా అవసరం. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ఆలోచించడం శుభ పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని హైడ్రా ఎంతో సమర్థవంతంగా పూర్తి చేసిందని కొనియాడారు. చారిత్రక చెరువు పునరుద్ధరణతో పాతబస్తీకి కొత్త వెలుగులు అందిస్తున్నారని కొనియాడారు.

# మురుగు సమస్యను పరిశీలించిన హైడ్రా కమిషనర్



**పరిష్కార చర్యలకు ఆదేశం**

**హైదరాబాద్, డిసెంబర్ 2 (మనసులో మాట):** హిమాయత్‌నగర్ – ఆదర్శనగర్ బస్తీ పరిసరాల్లో 30 ఏళ్ల మురుగు సమస్యను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమస్యకు గల కారణాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. మురుగు నీరు సాఫీగా వెళ్లక.. ఇళ్లలోకి పోటెత్తి బోరు బావుల్లోకి చేరడం, నాలాల్లో కలవడం వల్ల తాగు నీరు కలుషితమౌతోందని వచ్చిన ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. వందడగుల దూరంలో హుస్సేన్‌సాగర్ నాలా ఉండగా.. మురుగుతో పాటు వర్షం పడినప్పుడు వరద ముంచెత్తడానికి గల కారణాలను వాకబు చేశారు. హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్‌గౌడ్ కూడా ఈ పర్యటనలో ఉండి సమస్యను వివరించారు. హిమాయత్‌నగర్‌పై నుంచి వచ్చే మురుగు, వరద నీరు తమ ప్రాంతాలను ముంచెత్తుతోందని ఆదర్శనగర్ బస్తీ వాసులు కమిషనర్ ముందు వాపోయారు. 30 ఏళ్లుగా ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని ఫిర్యాదు చేశారు. సమస్యను బస్తీ వరకూ తీసుకు వచ్చి వదిలేయమని.. హుస్సేన్‌సాగర్ నాలా వరకూ పనులు పూర్తి స్థాయిలోనే చేపడతామని కమిషనర్ హామీ ఇవ్వడంతో వారంతా ఊరట చెందారు.

### వెంటనే పనులు ప్రారంభించండి

మురుగు, వరద నీరు ఎటువైపు వాలుగా వెళ్తుందో పరిశీలించి వెంటనే పనులు మొదలు పెట్టాలని అధికారులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌గారు ఆదేశించారు. 6 మీటర్ల మేర కొన్ని పైపు లైన్లు దెబ్బతిన్నాయని.. వాటిని రీప్లేస్ చేస్తే సరిపోతుందని స్థానిక జల మండలి అధికారులు కమిషనర్‌కు వివరించారు. పై నుంచి వస్తున్న వరద, మురుగు నీటిని అంచనా వేసి.. తదనుగుణంగా పెద్ద పైపులు వేయాలని సూచించారు. నివాసాలు పెరుగుతున్నాయి.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని పైపులైన్లు వేయాలన్నారు. వర్షాకాలం పూర్తికావడంతో వెంటనే ఈ పనులు చేపట్టాలన్నారు. హుస్సేన్ సాగర్ రిటైనింగ్ వాల్ కూడా 35 మీటర్ల మేర దెబ్బతింది. దీనిని కూడా పూర్తి చేయాలని సూచించారు. కమిషనర్ వెంట హైడ్రా డీఎఫ్‌వో యజ్ఞనారాయణ, జల మండలి డీజీఎం కృష్ణయ్య, జీహెచ్ఎంసీ డీఈ ప్రవీణ్‌కుమార్, హైడ్రా ఎస్ఎఫ్‌వోలు పీ.దత్తు, సీహెచ్ శ్రీనివాస్‌తో పాటు పలువురు అధికారులున్నారు.

## ముగిసిన గీతా జయంత్యుత్సవాలు

**వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో గత నెల 30న మార్గశిర శుద్ధ దశమి నుంచి మంగళవారం వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన గీతా జయంతి మహోత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగాయి. మహోత్సవాల భాగంగా ప్రతిరోజూ ఉదయం 7.30 గంటలకు నాగిరెడ్డి మండపంలో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అర్చనలు, గీతాహోమం స్వామివారికి ఏకాంతంగా నిర్వహించారు. అలాగే స్వామివారి అనుబంధ ఆలయాల్లోనూ శాస్త్రోక్త పద్ధతిలో ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. చివరిరోజు ఉదయం 11.15 గంటలకు పూర్ణాహుతి, తరువాత కలశోద్వాసన కార్యక్రమాలను అర్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎల్. రమాదేవి, రికార్డ్ అసిస్టెంట్ తమిళ సంతోష్ పాల్గొన్నారు.



# ఇన్సూరెన్స్ డబ్బుల కోసం ఘోరం!

- రూ. 4.14 కోట్ల ఇన్సూరెన్స్ కోసం కిరాతకం
- సోదరుడి హత్య
- రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు యత్నం
- ముగ్గురు నిందితుల అరెస్ట్




**కరీంనగర్, డిసెంబర్ 2 (మనసులో మాట):**

ఆర్థిక ఇబ్బందుల ఊబిలో కూరుకుపోయిన ఓ వ్యక్తి, ఏకంగా తన అన్ననే అత్యంత కిరాతకంగా హత్య చేసి, దాన్ని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి, పెద్ద మొత్తంలో ఇన్సూరెన్స్ డబ్బులు కొట్టేయాలని పన్నిన కుట్రను కరీంనగర్ జిల్లా పోలీసులు ఛేదించారు. రామడుగు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ కేసులో, ప్రధాన నిందితుడితో సహా ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు.

### రూ. 1.50 కోట్ల అప్పులు, రూ. 4.14 కోట్ల ఇన్సూరెన్స్

రామడుగు గ్రామానికి చెందిన మామిడి నరేష్ (30) వ్యాపారాల్లో, ముఖ్యంగా షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి సుమారు రూ. 25 లక్షలు నష్టపోయాడు. టిప్పర్ వాహనాల ఈఎంఐలు సహా మొత్తంగా రూ. 1.50 కోట్ల అప్పుల్లో చిక్కుకున్నాడు. ఈ అప్పుల నుంచి బయటపడేందుకు నరేష్ దుర్మార్గమైన ప్లాన్ చేశాడు. నరేష్ తన అన్న, మానసిక పరిపక్వత లేని మామిడి వెంకటేష్ (37) పేరుపై ఏకంగా రూ. 4 కోట్ల 14 లక్షల విలువైన పలు ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకున్నాడు. ఇందులో ఐసీఐసీఐ, ఆదిత్య బిర్లా, టాటా ఏఐజీ, ఎస్‌బీఐ లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ వంటి సంస్థల నుంచి ఒక్కొక్కటి కోటికి పైగా విలువైన పాలసీలు ఉన్నాయి. దీంతో పాటు, అన్న పేరుపై రూ. 20 లక్షల గోల్డ్ లోన్ కూడా తీసుకున్నాడు. వెంకటేష్ చనిపోతే ఇన్సూరెన్స్ డబ్బులు వస్తాయని, లోన్ మాఫీ అవుతుందని నమ్మి ఈ ఘాతుకానికి తెగబడ్డాడు.

### ప్లాన్ అమలు - టిప్పర్‌తో హత్య

ఈ కుట్రలో తన స్నేహితుడు నముండ్ల రాకేశ్ (సహాయం చేసిన వ్యక్తి), టిప్పర్ డ్రైవర్ మునిగాల ప్రదీప్‌ను భాగం చేశాడు. ఈ ప్లాన్‌కు సంబంధించిన చర్చల వీడియోను రాకేశ్ తన ఫోన్‌లో భద్రపరిచాడు. తేదీ 29-11-2025 రాత్రి, ముందుగా అనుకున్న ప్రకారం... డ్రైవర్ ప్రదీప్ టిప్పర్‌ను మట్టి లోడ్‌తో రామడుగు శివారులోని పెట్రోల్ పంప్ వద్దకు తీసుకొచ్చాడు. బ్రేక్ డౌన్ అయినట్లు నటించి, నరేష్‌కు ఫోన్ చేశాడు. నరేష్ తన అల్లుడు సాయి ద్వారా వెంకటేష్‌ను జాకీ ఇచ్చి టిప్పర్ వద్దకు "జాకీ పెట్టాలి" అనే సాకుతో పంపాడు. నరేష్ అక్కడికి చేరుకున్నాక, టిప్పర్ స్టార్ట్ చేసి ఉంచి, జాకీని టైర్ కింద పెట్టి తిప్పమని తన అన్న వెంకటేష్‌కు చెప్పాడు. వెంకటేష్ సెల్ ఫోన్ లైట్ పెట్టుకొని జాకీ తిప్పుతుండగా, నరేష్ స్వయంగా టిప్పర్‌ను నడిపి, జాకీ తిప్పుతున్న అన్న వెంకటేష్ పైకి ఎక్కించాడు. దీంతో వెంకటేష్ అక్కడికక్కడే మరణించాడు. డ్రైవర్ ప్రదీప్‌ను పారిపోవాలని చెప్పి, నరేష్ దీన్ని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు.

### అల్లుడి సాక్ష్యంతో ఛేదన

వెంకటేష్ మృతిపై డ్రైవర్ యాక్సిడెంట్ చేశాడని నరేష్ కుటుంబ సభ్యులకు, పోలీసులకు చెప్పగా, నరేష్ అల్లుడు సాయి... టిప్పర్‌ను నడిపింది నరేషే అని తన తండ్రి మామిడి నర్సయ్యకు చెప్పాడు. దీంతో నర్సయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేశారు. మృతదేహ పంచనామా, స్థల పరిశీలన, సాక్ష్యాల సేకరణ అనంతరం, ప్రమాద ఘటనపై అనుమానాలు కలగడంతో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ఈ రోజు (02-12-2025) ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు నేరాన్ని అంగీకరించారు. నిందితుల నుంచి హత్య కుట్ర వీడియో ఉన్న మొబైల్ ఫోన్, ఇన్సూరెన్స్ పాలసీలు, బ్యాంకు పాస్ బుక్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఏ.సి.పి శ్రీ విజయ కుమార్ ఆద్వర్యంలో, ఇన్స్ పెక్టర్ ప్రదీప్ కుమార్, ఎస్.ఐ. రాజు మరియు సిబ్బంది ఈ కేసును ఛేదించడంలో కృషి చేశారు. వీరిని కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అభినందించారు. నిందితులపై సంబంధిత సెక్షన్లలో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించారు. ఆధారాల కోసం దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.

# రాష్ట్రస్థాయి జూడో ఛాంపియన్‌షిప్‌లో పారమిత విద్యార్థి ప్రతిభ

### 10వ సీనియర్స్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం గెలుచుకున్న అభినవ్ సాయి



**కరీంనగర్, డిసెంబర్ 2 (మనసులో మాట):**

హైదరాబాద్ జిల్లాలో నవంబర్ 29 నుండి 30 వరకు తెలంగాణ జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 10వ సీనియర్స్ రాష్ట్ర స్థాయి జూడో ఛాంపియన్‌షిప్ పోటీలలో, పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎ. అభినవ్ సాయి అత్యంత ప్రతిభ కనబరిచాడు. 10వ తరగతి చదువుతున్న అభినవ్ సాయి, 73 కేజీల కేటగిరి విభాగంలో పాల్గొని కాంస్య పతకం సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ కె. హన్మంతరావు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎ. అభినవ్ సాయిని పాఠశాల చైర్మన్ ఈ ప్రసాదరావు, పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయకర్త రబీంద్రపాత్రో, వ్యాయామ ఉపాధ్యాయులు గోలి సుధాకర్, సరిగొమ్ముల రాజులు కూడా పాల్గొన్నారు.

# నూతన జంటకు వంట సామాగ్రి అందజేత



**మంథని, డిసెంబర్ 2 (మనసులో మాట):**

చేయూత మంత్రపురి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంథని మండలం గోపాలపూర్ గ్రామానికి చెందిన నూతన జంటకు మంగళవారం వంట సామాగ్రి ని అందించారు. మంథని పట్టణానికి చెందిన 1989-90 సంవత్సరానికి చెందిన పదవ తరగతి బ్యాచ్ వారు ఏర్పాటు చేసిన ఈ సంస్థ ద్వారా నూతన జంటకు వంట సామాగ్రిని అందించారు. చేయూత మంత్రపురి సంస్థ ద్వారా తమకు వంట సామాగ్రిని అందించడం పట్ల నూతన దంపతులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో సంస్థ సభ్యులు కోటయ్య, నన్నేగారి రాము, కొమురోజు మధు, పెండం నరేందర్, తోట సత్యం, మంథని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక వైద్య కేంద్రం

- కార్మికులు, సిబ్బందికి రూ.30 లక్షల జీవిత బీమా
- ఆరోగ్య జాగ్రత్తలు తప్పక పాటించాలి
- పిపీఈ కిట్ల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి పమేలా సత్పతి



**కరీంనగర్, డిసెంబర్ 2 (మనసులో మాట):**

మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం, సంక్షేమం దృష్ట్యా వారి కోసం ప్రత్యేక వైద్య కేంద్రం ఏర్పాటు చేసి సేవలు అందిస్తామని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. వారధి సొసైటీ సహకారంతో మున్సిపల్ కార్మికులకు పిపిఈ కిట్ల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి కార్మికులకు రక్షణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు విధిగా పిపిఈ కిట్లను ధరించాలని, ఆరోగ్య జాగ్రత్తలను తప్పక పాటించాలని సూచించారు. ఇప్పటికే మునిసిపల్, పంచాయతీ కార్మికులకు జిల్లా యంత్రాంగం తరఫున ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం కార్మికులతో సహా జవాన్లు ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ వర్కర్లు ఎలక్ట్రిసిటీ కార్మికులతో సహా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న సిబ్బందికి రూ.30 లక్షల ప్రమాద బీమా చేయించామని వివరించారు. కార్మికుల శ్రేయస్సు కోసం ప్రత్యేక వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కేంద్రంలో వైద్యుడు సహా మందులు అందుబాటులో ఉంటాయని, కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ఈ సేవలు వినియోగించుకోవచ్చని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. కార్మికులు వారి కేవైసీ వివరాలు సమర్పించాలని సూచించారు. కార్మికుల కోసం ప్రతి నెలా ఈఎస్ఐ చెల్లిస్తున్నామని, అనారోగ్య రీత్యా సెలవులు అవసరమైన వారు ఈఎస్ఐ ద్వారా జీతాలు పొందవచ్చని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రతి కార్మికునికి బీమా, వైద్య సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. అనారోగ్యంతో ఉన్న కార్మికులు మెడికల్ ఇన్ వాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. కార్మికుల ఏ సమస్య అయినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు ఖాదర్ మొహినుద్దీన్, వేణుమాధవ్, మెడికల్ ఆఫీసర్ సుమన్, వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే




**కరీంనగర్, డిసెంబర్ 2 (మనసులో మాట):**

గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, పోలింగ్ వరకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకూ తావివ్వకుండా, పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికలకు అవసరమైన అన్ని మెటీరియల్స్ సిద్ధంగా ఉండాలన్నారు. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న ,రెండవ విడత పోలింగ్ డిసెంబర్ 14 న, మూడో విడత పోలింగ్ డిసెంబర్ 17న జరగనున్న దృష్ట్యా పిఓ ,ఏపిఓలకు, సూక్ష్మ పరిశీలకులకు మరోసారి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నోడల్ అధికారులు అవసరమైతే వారి కార్యాలయం నుండి లేదా ఇతర సిబ్బందిని సహాయకులుగా నియమించుకోవాలన్నారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎన్నికల సిబ్బంది, జోనల్ అధికారుల నియామకం గురించి చర్చించారు. ఎక్కడా అలసత్వానికి తావివ్వవద్దని, ఎన్నికల పట్ల ఎవరైనానిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల నియమాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయన్నారు. నోడల్ అధికారులు మరోసారి ఎన్నికల నియమ, నిబంధనలను క్షుణ్ణంగా సరిచూసుకొని పొరపాట్లు దొర్లకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, పంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌ను రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలి

- మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు,కమ్యూనిటీ హాల్ లు , ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులు వేగవంతం చేయాలి
- పనులు పూర్తి కాకపోవడం పై అసంతృప్తి
- అధ్యయనానికి త్రిసభ్య కమిటీ
- మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, డిసెంబర్ 2 (మనసులో మాట):**

హుస్నాబాద్ రాష్ట్రంలోని ఆదర్శ మున్సిపాలిటీగా నిలపడానికి అందరూ కష్టపడి పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పట్టణంలో పెండింగ్ పనులు, పూర్తయిన పనులు ఇతర అంశాలపై హుస్నాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.పట్టణంలో జరుగుతున్న సీసీ రోడ్లు , డ్రైనేజీ నిర్మాణాలు,కమ్యూనిటీ హాల్ లు , ఎల్లమ్మ చెరువు సుందరీకరణ , డివైడర్ ల మధ్య సెంట్రల్ లైటింగ్ ,మొక్కల పెంపకం, జంక్షన్ ల సుందరీకరణ పనుల పురోగతి పై ఆరా తీశారు. పెండింగ్ పనుల ఆలస్యం పై మంత్రి పొన్నం ప్రభాకర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు పనులు ఆలస్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సీసీ రోడ్ల పెండింగ్ పనులు డిసెంబర్ 31 లో పూర్తి చేయాలని గడువు విధించారు. ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు మార్చ్ 31 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సిద్దేశ్వర ఆలయం వద్ద సీసీ రోడ్డు పనులకు టెక్నికల్ ఇష్యూ లేకుండా సమస్య పరిష్కారం చేయాలన్నారు. పద్మశాలి , గౌడ , బంజారా , మైనార్టీ , వైశ్య, విశ్వ బ్రాహ్మణ, రెడ్డి , మున్నూరు కాపు ,రజక, యాదవ కమ్యూనిటీ హాల్ లో పెండింగ్ లో ఉన్నాయని ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులు ప్రారంభం కావాల్సి ఉందని వాటి పనులు త్వరతిగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం పట్టణంలో పూర్తయిన పనులు,ఇంకా పెండింగ్ లో ఉన్న పనులు,ప్రతిపాదనలు చేయాల్సిన వాటిపై త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేశారు.ఇందులో మున్సిపల్ అధికారితో పాటు ,రెవెన్యూ శాఖ నుండి ఒకరు ,ఆర్ అండ్ బి నుండి ఒకరు ఉంటారు. ఈ కమిటీ డిసెంబర్ 15 లోపు ఇచ్చే నివేదిక ద్వారా భవిష్యత్ లో చేయాల్సిన పనులు ఇంకా పెండింగ్ పనులు వేగవంతం చేయవచ్చని అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. మల్లె చెట్టు నుండి ఎల్లమ్మ చెరువు రోడ్డు పనులు ప్రారంభం కావాల్సి ఉందని తెలిపారు. హైవే మీద డివైడర్ల మీద సెంట్రల్ లైటింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. డివైడర్ల పై చెట్లు,జంక్షన్ ల వద్ద విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నెహ్రూ విగ్రహం వద్ద ఎత్తు పెంచి ఎత్తైన కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేసి సుందరీకరణ చేయాలని ఆదేశించారు. చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేసి అందులో ఇన్నోవేటివ్ గేమ్స్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. హుస్నాబాద్ లో ఎక్కడ ఖాళీ ప్రదేశం ఉన్న పూల మొక్కలు నాటాలని సూచించారు. గతంలో భారీ వర్షాలు టౌన్ ముంపుకు గురయ్యేదని ఈసారి అంత భారీ వర్షం కురిసిన పట్టణంలో వచ్చిన నీరు వచ్చినట్టు వెళ్లేలా తీసుకున్న చర్యల ద్వారా ముంపుకు గురికాలేదని సిబ్బందిని అభినందించారు. స్టేడియంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని సూచించారు .పల్లె చెరువు బ్యూటిఫికేషన్ పూర్తి చేసి వాకింగ్ ట్రాక్ ,అలంకరణ మొక్కలు నాటాలని తెలిపారు. త్వరలోనే హుస్నాబాద్ మున్సిపాల్టీ కి రింగ్ రోడ్డు మంజూరు అవుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. సమీక్షా సమావేశంలో ఆర్డీవో రామ్మూర్తి , మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్ ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రం పరిశీలన




**శంకరపట్నం, డిసెంబర్ 2 (మనసులో మాట):**

గ్రామ సర్పంచు వార్డు సభ్యుల ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని మంగళవారం కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకేడి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకిడి కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామంలో గల గ్రామ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటుచేసిన నామినేషన్ పత్రాల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించి విధి నిర్వహణలో ఉన్న నామినేషన్ స్వీకరణ అధికారులకు పాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోల్కొండ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలకు వెళ్లే భక్తులకు ప్రత్యేక రైళ్లు



హైదరాబాద్,డిసెంబర్ 2(మనసులో మాట):

శబరిమల వెళ్లే భక్తులకు గుడ్‌న్యూస్. ఇప్పటికే 60 ప్రత్యేక సర్వీసులు నడుపుతున్న దక్షిణ మధ్య రైల్వే అధికారులు.. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తాజాగా మరో 10 ప్రత్యేక రైళ్లు నడపాలని నిర్ణయించారు. ఈ ప్రత్యేక రైలు సర్వీసులు తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల మీదుగా శబరిమలకు నడపనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 13 నుంచి 31 మధ్య వివిధ తేదీల్లో ఈ రైళ్లు సర్వీసులందించనున్నాయి. ఈ రైళ్లు ఏయే తేదీల్లో ఎక్కడి నుంచి రాకపోకలు సాగిస్తాయనే వివరాలను వెల్లడించింది. దక్షిణ మధ్య రైల్వే నుంచి నడవనున్న సిర్పూర్ కాగజ్ నగర్ –కొల్లం జంక్షన్ (రైలు నం. 07117), చర్లపల్లి –కొల్లం జంక్షన్ (07119), చర్లపల్లి –కొల్లం జంక్షన్ (07121), హుజుర్ సాహిబ్ నాందేడ్ – కొల్లం (07123) రైళ్లకు బుధవారం (డిసెంబర్ 3) నుంచే టికెట్ల బుకింగ్ ప్రారంభం కానుంది. ఈ నాలుగు రైళ్లకు ఉదయం 8గంటల నుంచి టికెట్లు బుక్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

# కొత్త అకౌంట్ ద్వారానే ఎన్నికల ఖర్చులు

**ఎన్నికలపరిశీలకులు షేక్ యాస్మిన్ బాషా**

వికారాబాద్,డిసెంబర్ 2 (మనసులో మాట):

అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు జరపాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ బాషా సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చుల వివరాలపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు కూడా తమ రిధి మేరకు మాత్రమే ఖర్చు పెట్టాలన్నారు. ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. నిర్ణీత గడువు లోపల నామినేషన్లు స్వీకరించేందుకు టోకెన్లు జారీ చేయాలని అధికారులను సూచించారు. వికారాబాద్, నవాబ్ పెట్ మండలాల్లో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను షేక్ యాస్మిన్ బాషా తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో ఎన్నికల నామినేషన్ల పక్రియను పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఎన్నికల పక్రియను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అవసరమైన వారు హెల్ప్ డెస్క్‌ని ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను పరిశీలించారు.

# అన్ని పంచాయితీల్లో కాంగ్రెస్ స్వీప్ చేయాలి

**మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపు**

మంచిర్యాల,డిసెంబర్ 2(మనసులో మాట):



చెన్నూరు నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేయాలని.. అందుకు పార్టీ కార్యకర్తలు, లీడర్లు సమష్టిగా కృషి చేయాలని కార్మిక, గనులశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వంతోనే అభివృద్ధి, సమస్యలు తీరు తాయని భావిస్తూ ప్రజలు హస్తంపార్టీలో చేరు తున్నారని స్పష్టం చేశారు. మంత్రి వివేక మంగళవారం మంచిర్యాల జిల్లా చెన్నూరు క్యాంపు ఆఫీస్ ను సందర్శించారు. నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలకు సంబంధించి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే పార్టీ ఆశావాహులకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా మంత్రి సమక్షంలో కొమ్మెర మాజీ సర్పంచ్ తాళ్లపెల్లి సత్యనారాయణగౌడ్ తో పాటు చెన్నూరు. కో టపల్లి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన టీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, లీడర్లు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, రాష్ట్ర కార్మిక, గను లశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చేస్తున్న అభివృద్ధిపట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పలువురు స్పష్టం చేశారు.

# జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో కోట విద్యార్థి జోయల్‌కు ప్రథమ బహుమతి

**'నీటి సంరక్షణ - నది శుద్ధీకరణ' ప్రాజెక్టుతో రాష్ట్రస్థాయికి ఎంపిక**




కరీంనగర్, డిసెంబర్ 2 (మనసులో మాట):

కరీంనగర్ జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌లో కోట పబ్లిక్ స్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థి కొమ్ము జోయల్ ప్రథమ బహుమతిని దక్కించుకున్నాడు. "నీటి సంరక్షణ మరియు నిర్వహణ (నది శుద్ధీకరణ)" అనే ముఖ్యమైన అంశంపై జోయల్ రూపొందించిన ప్రాజెక్టు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకొని అందరి ప్రశంసలు పొందింది. ఈ అద్భుతమైన విజయంతో అతడు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికయ్యాడు. జనజీవనానికి అత్యంత కీలకమైన నీటి సంరక్షణపై అవగాహన పెంచే విధంగా జోయల్ చేసిన ప్రాజెక్టు న్యాయనిర్ణేతలను ఎంతగానో ఆకట్టుకుంది. నదుల కాలుష్యానికి కారణాలు, శుద్ధీకరణ పద్ధతులు, ప్రజల్లో అవగాహన అవసరం వంటి అంశాలను తన నమూనాలో సమర్థవంతంగా ప్రతిబింబించాడు.

**అభినందించిన కోట విద్యాసంస్థల చైర్మన్**

ఈ సందర్భంగా కోట రెసొనెన్స్ జూనియర్ కళాశాలలు మరియు కోట పబ్లిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో జోయల్‌ను ప్రత్యేకంగా అభినందించారు. డాక్టర్ డి అంజిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు, వారిలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు విద్యాసంస్థల్లో తమ వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. జోయల్ సాధించిన ఈ విజయంతో పాఠశాల పేరు మరింత ఎత్తుకు వెళ్లిందని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో కూడా ఇదే ప్రతిభను కనబరుస్తాడన్న నమ్మకం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని కోట పబ్లిక్ స్కూల్‌లో జరిగిన ఈ అభినందన కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# హిల్ట్ పాలసీతో భూములకు టెండర్

- అనుయాయులకు కట్టబెట్టే కుట్రలు
- మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ విమర్శలు



హైదరాబాద్,డిసెంబర్ 2(మనసులో మాట):

దాదాపు 10 వేల ఎకరాల ప్రభుత్వ భూములను కారు చౌకగా కట్టబెట్టేందుకే హిల్ట్ పాలసీ తీసుకొచ్చారని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ఆరోపించారు. కేవలం 45 రోజుల్లో ఈ పక్రియ పూర్తి చేసి డబ్బులు దండుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బండ ప్రకాశ్ మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో పరిశ్రమల స్థాపనకు టీఎస్ఐపాస్ తెచ్చి 15 రోజుల్లోనే అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకుందని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం భూ దందా కోసమే హిల్ట్ పాలసీని తీసుకొచ్చిందని ఆరోపించారు. పరిశ్రమలకు భూములు ఇచ్చేటప్పుడే కాదు.. అమ్మేటప్పుడు కూడా ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని సూచించారు. పర్యావరణవేత్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. సోషల్ ఇంపాక్ట్ స్టడీస్ చేయాలనన్నారు. లీజు భూములకు హిల్ట్ పాలసీ వర్తించదని మంత్రి శ్రీధర్ బాబు చెబుతున్నారని బండ ప్రకాశ్ తెలిపారు. మరి జీవోలో మాత్రం 9 వేల ఎకరాలకు పైనే ఎలా ప్రస్తావించారని అడిగారు. బీఆర్ఎస్ పాలనలో ఇలాంటి జీవోలు ఎపుడూ ఇవ్వలేదని.. పారదర్శకమైన విధానం అమలు చేశామని స్పష్టం చేశారు. వ్యవసాయరంగంతో పాటు పరిశ్రమలు నడిపేలా చూడటం ప్రభుత్వ బాధ్యతని అన్నారు. పరిశ్రమలు లేకపోతే ఉపాధి ఎట్ల అని ఆయన ప్రశ్నించారు. పరిశ్రమలు స్థాపించే అవకాశం పారిశ్రామికవేత్తలకు కల్పించాలని సూచించారు. బిడ్డింగ్ ద్వారా ఉపయోగంలో లేని పరిశ్రమల భూములను అమ్మాలని.. చాలా రాష్ట్రాల్లో ఈ పద్దతి అమలు అవుతోందని తెలిపారు. హిల్ట్ పాలసీ రావడం వెనుక వేల కోట్ల రహస్య ఒప్పందాలు ఉన్నాయని బండ ప్రకాశ్ ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ లో ఉపాధి కల్పించే పరిశ్రమలు రావడం లేదని తెలిపారు. ఫిలిం యూనిట్లపై ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు తప్ప మానుఫ్యాక్చరింగ్ యూనిట్స్ రావడం లేదని అన్నారు. టీఎస్ఐపాస్ ద్వారా కొత్తగా ఎన్నో పరిశ్రమలు తెచ్చి పదేళ్ల కేసీఆర్ పాలనలో 18 లక్షల మందికి ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. హిల్ట్ పాలసీ రద్దు చేసి పారిశ్రామిక భూములు వేలం వేయాలని డిమాండ్ చేశారు. హిల్ట్ కు వ్యతిరేకంగా మా పోరాటాన్ని ఢిల్లీ దాకా తీసుకెళతామని స్పష్టం చేశారు. ప్రభావిత ప్రాంతాల పర్యటనకు 8 నిజనిర్ధారణ బృందాలను పార్టీ నియమించిందని తెలిపారు. కేటీఆర్, హరీశ్‌రావు, మాజీ మంత్రులు ఈ బృందాలకు నేతృత్వం వహించి వేర్వేరు క్లస్టర్లలో పర్యటిస్తారని పేర్కొన్నారు. 8 క్లస్టర్లలో మా నేతల బృందం రేపు, ఎల్లుండి పర్యటించి నిజాలు నిర్ధారించడంతో పాటు భూముల ధరలు నిర్ధారిస్తుందని తెలిపారు. బీజేపీ నేతలు కూడా ఆలస్యంగానైనా హిల్ట్ పై మేల్కొన్నందుకు సంతోషమన్నారు. 5 లక్షల కోట్ల రూపాయల భూకుంభకోణంపై గవర్నర్ కూడా స్పందించాలన్నారు. పర్యావరణవేత్తలు కూడా స్పందించాలని.. మా నిజనిర్ధారణ బృందాల పర్యటనల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిలువు దోపిడీని అరికట్టి తీరుతామని స్పష్టం చేశారు. ప్రభుత్వం భూములను కారు చౌకగా కట్టబెడితే పేదల ఇండ్లకు, ఆస్పత్రులకు, పార్కులకు, స్మశాన వాటికలకు భూములు ఎక్కడ్నుంచి తెస్తారని ప్రశ్నించారు.

# హరీష్ రావు కంట్రోల్‌లో రాష్ట్ర బీజేపీ

**కీలు బొమ్మల్లా రామచందర్ రావు, ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

**టీపీసీసీ మీడియాజి అండ్ కమ్యూనికేషన్స్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి**

హైదరాబాద్,డిసెంబర్ 2(మనసులో మాట):



హరీష్ రావు కంట్రోల్‌లో రాష్ట్ర బిజెపి నడుస్తోందని, తెలంగాణ రాజకీయాల్లో త్వరలో సంచలనం జరగబోతుందని టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు చేతిలోకి తెలంగాణ బీజేపీ రిమోట్ కంట్రోల్ వెళ్లిపోయిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు చేతిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బీజేఎల్పీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కీలు బొమ్మల్లా మారిపోయారని అన్నారు. ఇక నుంచి హరీష్ కార్యక్రమాలను కేటీఆర్ కంటే ఎక్కువగా ప్రచారం వచ్చే విధంగా బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రణాళిక చేస్తోందని చెందారు. తెలంగాణ రాజకీయాల్లో ఇద్దరు కీలక నేతలు.. హరీష్ రావు, ఈటల రాజేందర్ వ్యూహంలో ఇప్పుడు బీజేపీ చిక్కిందని అన్నారు. ప్రస్తుతం సామ చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హీట్ పెంచింది. మరోసారి హరీష్ రావు బీజేపీ తీర్థం పుచ్చుకుంటారనే వార్తలకు ఆద్యం పోసినట్టయింది. హరీష్ రావు బీజేపీలో చేరుతారంటూ వస్తున్న వార్తలు కొత్తేమి కాదు. గతంలో కూడా హరీష్ గులాబీ గూటి నుంచి ఎగిరిపోయి కాషాయ జెండా కప్పుకుంటున్నారని అనేక వార్తలు వచ్చాయి. ఈ వార్తలపై హరీష్ రావు పలుమార్లు స్పందించారు. ఆ వార్తలను ఖండించారు. తాను రాజకీయాల్లో ఉన్నంత వరకు బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని క్లారిటీ ఇచ్చారు. అయితే ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయబడ్డ ఎమ్మెల్సీ కవిత హరీష్ రావుపై సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. హరీష్ రావుతో జాగ్రత్తగా ఉండాలని కేసీఆర్, కేటీఆర్ లకు కవిత సూచనలు చేశారు. కాగా కవిత కూడా హరీష్ రావు బీజేపీ నేతలతో టచ్ లో ఉన్నారని పరోక్షంగా హింట్ ఇచ్చిన విషయం తెలిసిందే. మరి త్వరలో తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిమాణాలు జరుగుతాయని సామ రామ్మోహన్ రెడ్డి చేసిన ట్వీట్ నిజమవుతుందా? లేదా? అనేది వేచి చూడాలి.

# గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై ఆరా

**వార్ రూమ్‌ను సందర్శించిన భట్టి**

హైదరాబాద్,డిసెంబర్ 2(మనసులో మాట):

ప్రజా భవన్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ వార్ రూమ్' ను మంగళవారం డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సందర్శించారు. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి రోడ్‌మ్యాప్ రూపుదిద్దుకునే ఈ కీలక కేంద్రంలో జరుగుతున్న కార్యక్రమాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. విజన్ డాక్యుమెంట్ రూపకల్పన పురోగతితో పాటు ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై భట్టి విక్రమార్క వివరంగా చర్చించారు. సమ్మిట్ విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాటైన పలు కమిటీల పనితీరు, బాధ్యతలు, ఇప్పటి వరకు పూర్తయిన వర్క్ ఎ÷–లోపై అధికారులతో సమీక్షించారు.



ఇన్విటేషన్, హాస్పిటాలిటీ, వేదిక, లాజిస్టిక్స్, ట్రాన్స్‌పోర్ట్, ప్రోగ్రామ్ నిర్వహణ, కల్చరల్ ఈవెంట్స్, కమ్యూనికేషన్, డిజిటల్ మీడియా కమ్యూనికేషన్ వంటి కీలక విభాగాల కమిటీ అధ్యక్షులు, టీమ్ సభ్యులతో ప్రత్యేక భేటీలు నిర్వహించిన డిప్యూటీ సీఎం, ప్రతి విభాగంలో జరుగుతున్న పనిని విడివిడిగా సమీక్షించారు. సమీక్ష తర్వాత వార్ రూమ్‌లో పనిచేస్తున్న ప్రతి బృంద సభ్యుల వద్దకు స్వయంగా వెళ్లి, జరుగుతున్న పనితీరు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వసతి ఏర్పాట్లు వంటి విషయాలను వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్నారు. పనుల్లో వేగం, నాణ్యత, స్పష్టతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆయన ఆదేశించారు. డిప్యూటీ సీఎం భట్టి గత కొన్ని రోజులుగా వరుసగా వార్ రూమ్‌కు వచ్చి, విజన్ డాక్యుమెంట్ రూపకల్పనపై విచారణలు, సమీక్షలు నిర్వహిస్తున్నారు. రేపటి నుంచే రాష్ట్ర మంత్రులూ వార్ రూమ్‌ను సందర్శించి జరుగుతున్న పనులను పర్యవేక్షించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

# పంచాయతీ ఎన్నికలకు సహకరించండి

**శాంతియుతంగా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీల సహకారం కోరిన కలెక్టర్ విజయేందిర బోయి**



మహబూబ్ నగర్, డిసెంబర్ 2 (మనసులో మాట):

గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నియమావళి (మోడల్ కోడ్)ని తప్పనిసరిగా పాటించాలని కోరారు. జిల్లాలోని మొత్తం 3674 పోలింగ్ కేంద్రాలకుగాను, మూడు దశల్లో 999 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కేంద్రాలలో ఎన్నికలు సజావుగా సాగేందుకు పూర్తిస్థాయి భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు: వెబ్‌కాస్టింగ్, సీసీటీవీ కెమెరాలు, సూక్ష్మ పర్యవేక్షకులు (మైక్రో అబ్జర్వర్లు), కట్టుదిట్టమైన పోలీస్ భద్రత, నామినేషన్లు, అప్పీళ్లపై స్పష్టత, సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. నామినేషన్ తిరస్కరణపై అభ్యంతరాలు పరిశీలన సమయంలోనే నమోదు చేయాలని, ఆలస్యంగా ఇచ్చే అభ్యంతరాలు స్వీకరించబడవని తెలిపారు. ఇప్పటివరకు మొదటి దశ నామినేషన్ల స్క్రూటినీ పూర్తయిందని తెలిపారు. రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్.ఓ) వద్ద తిరస్కరించబడిన అభ్యర్థులు అప్పీల్‌కు వెళ్లవచ్చని, అయితే ఆర్.డి.ఓ వద్ద అప్పీల్ తిరస్కరించబడితే అది తుది నిర్ణయం అవుతుందని స్పష్టం చేశారు.

**గుర్తులు, ఏజెంట్ల నియామకం**

అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు వారి తుది జాబితాలోని పేర్ల అక్షర క్రమం ఆధారంగా కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో వివాదాలు లేకుండా ఉండేందుకు మంచి ప్రవర్తన కలిగిన ఏజెంట్లను నియమించాలని రాజకీయ పార్టీలకు సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తయ్యేలా తమ అభ్యర్థులకు కూడా మార్గనిర్దేశం చేయాలని పార్టీ నేతలను కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్.పి.సి.ఈ.ఓ ఇంచార్జి, డి.పి.ఓ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, ఏ.ఐ.ఎం.ఐ.ఎం, తదితర ముఖ్య రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేటి నుండి మూడవ విడత నామినేషన్ ప్రక్రియ

**7 మండలాల్లో 183 గ్రామ పంచాయతీలకు నామినేషన్లు స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి**

మెదక్, డిసెంబర్ 2 (మనసులో మాట):

సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరిగే మూడవ విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. రేపటి (డిసెంబర్ 3వ తేదీ) నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది. ఈ మూడవ విడతలో భాగంగా 7 మండలాలకు సంబంధించిన 183 గ్రామపంచాయతీలు, 1528 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.నర్సాపూర్, చిలిపిచేడ్, కౌడిపల్లి, కొల్చారం, శివంపేట్, వెల్దుర్తి, మాసాయిపేట్ మండలాల్లో నామినేషన్ స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మంగళవారం కొల్చారం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ రాహుల్ రాజ్, నామినేషన్ ప్రక్రియపై అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు: సాయంత్రం 5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలి. కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలి. ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి. ఎన్నికల నిర్వహణలో అలసత్వం వహించే వారిపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలి. నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరినీ అనుమతించరు. నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారికి మాత్రమే అనుమతి ఉంటుంది. నామినేషన్ పత్రాల స్వీకరణ, పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసాచారి, ఎంపీడీవో, రిటర్నింగ్ అధికారులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రెండో వన్డేకు అంతా రెడీ



## మళ్లీ రో-కోపైనే అందరి కళ్లు!

## మరో ఆసక్తికర పోరుకు సిద్ధం

## నేడు రాయ్‌పూర్ వేదికగా రెండో వన్డే

సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా.. మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. నేడు రాయ్‌పూర్ వేదికగా జరిగే రెండో వన్డేలో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. తొలి వన్డే తరహాలోనే రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలని టీమిండియా భావిస్తోంది. తద్వారా ఆఖరి మ్యాచ్‌లో బెంచ్ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే యోచనలో ఉంది. మరోవైపు తొలి వన్డేలో తృటిలో విజయాన్ని చేజార్చుకున్న సౌతాఫ్రికా.. రెండో మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్ రేసులో నిలవాలనే పట్టుదలతో ఉంది. తొలి మ్యాచ్‌లో కోహ్లీ సెంచరీతో చెలరేగడం.. రోహిత్ శర్మ హాఫ్ సెంచరీతో సత్తా చాటడంతో అప్‌కమింగ్ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఇరు జట్లు రాయ్‌పూర్ చేరుకొని ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాయి. అయితే తొలి వన్డేలో రిషభ్ పంత్‌ను పక్కనపెట్టి రుతురాజ్ గైక్వాడ్‌ను ఆడించడం విమర్శలకు దారి తీసింది. ఈ అవకాశాన్ని రుతురాజ్ గైక్వాడ్ సద్వినియోగం చేసుకోలేకపోయాడు. అతను దేశవాళీ క్రికెట్ ఫామ్‌ను కొనసాగించలేకపోయాడు. అయితే రుతురాజ్ గైక్వాడ్‌కు మరో అవకాశం ఇస్తారా? లేక రిషభ్ పంత్‌ను తుది జట్టులోకి తీసుకొస్తారా? అనేది చూడాలి. ఒకవేళ పంత్‌ను ఆడించాలనుకుంటే రుతురాజ్ బెంచ్‌కు పరిమితమవుతాడు. ఈ ఒక్క మార్పు మినహా తుది జట్టును మార్చే అవకాశాలు లేవు. ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ బరిలోకి దిగనున్నారు. తొలి వన్డేలో యశస్వి జైస్వాల్ నిరాశపర్చాడు. శుభ్‌మన్ గిల్ గైర్హాజరీలో అతనికి వచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నాడు. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా అతను సత్తా చాటాలి. మరోవైపు రోహిత్ శర్మ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఫస్ట్ డౌన్‌లో విరాట్ కోహ్లీ బరిలోకి దిగనున్నాడు. తొలి వన్డేలో అద్భుత శతకంతో కోహ్లీ రెట్టించిన ఉత్సాహంతో ఉన్నాడు. నాలుగో స్థానంలో రుతురాజ్ గైక్వాడ్, రిషభ్ పంత్‌ల్లో ఒకరు బరిలోకి దిగనున్నారు. వాషింగ్టన్ సుందర్ ఐదో స్థానంలో ఆడనుండగా.. కేఎల్ రాహుల్ ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. సుందర్ విఫలమైనా.. రాహుల్ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. ఏడో స్థానంలో జడేజా దూకుడుగా ఆడి విలువైన పరుగులు జోడించాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనుండగా.. హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణలు పేసర్లుగా కొనసాగనున్నారు. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డితో పాటు ధ్రువ్ జురెల్, తిలక్ వర్మకు నిరాశే ఎదురవ్వనుంది. ఆల్‌రౌండర్ కోటాలో ఆడాల్సిన నితీష్ కుమార్ రెడ్డి పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతుండటంతో పక్కనపెట్టేసారు. అతని స్థానంలో హర్షిత్ రాణాను ఆడిస్తున్నారు. హర్షిత్ రాణా తొలి వన్డేలో 3 వికెట్లతో సత్తా చాటాడు. అయితే రాంచీ వన్డేలో 349 స్కోర్ చేసినా, భారత్ అతి కష్టంమీద నెగ్గిందనడంలో సందేహం లేదు. భారీ ఛేదనలో సౌతాఫ్రికా ఇన్నింగ్స్ ప్రారంభంలోనే 3 కీలక వికెట్లు కోల్పోయినా, మ్యాచ్ అక్కడదాకా వచ్చిందంటే మన బౌలింగ్? ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. రాయ్?పూర్ పిచ్ స్పిన్నర్లతోపాటు పేసర్లకు కూడా అనుకూలమే. హర్షిత్ రాణా, అర్షదీప్, కుల్దీప్ వికెట్లు తీసినా భారీగా పరుగులు ఇచ్చుకున్నారు. తొలి మ్యాచ్?లో నుంచి పాఠాలు నేర్చుకొని, అవి రిపీట్ కాకుండా చూడాల్సిన బాధ్యత బౌలర్లదే. ప్రత్యర్థి సౌతాఫ్రికా రాంచీ మ్యాచ్?లో ఓడినా, వాళ్లు పోరాడిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. ఓవైపు వికెట్లు పడుతున్నా ఆఖరు బ్యాటర్? దాకా పోరాడారు. ఆ రోజు టార్గెట్ ఓ 30 పరుగులు తక్కువ ఉంటే ఫలితం మారేదేమో! ఇక తొలి వన్డేలో ఓటమితో సౌతాఫ్రికా, రెండో మ్యాచ్?కు మరింత సన్నద్ధంగా తిరిగి వస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. బార్ట్?మాన్, సుబ్రయన్, బర్గర్ బౌలింగ్?లో కీలకం కానుండగా, మార్?క్రమ్, డికాక్, రికెల్?టన్, టోనీ జార్జిలతో సౌతాఫ్రికా బలంగా కనిపిస్తుంది. ఇక ఆల్?రౌండర్ మార్కో యాన్సెన్? ఆ జట్టుకు అతిపెద్ద బలంగా ఉన్నాడు. అతడిని ఎదుర్కోవడం భారత్?కు పెద్ద సవాల్ కానుంది. రాయ్‌పూర్ పిచ్ బ్యాలెన్స్?గా ఉంటుంది. తొలి మ్యాచ్?లాగానే ఇందులోనూ భారీ స్కోర్లు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి. స్పిన్నర్లు, పేసర్లు ఇద్దరూ ఈ పిచ్‌పై ప్రభావం చూపుతారు. భారత్?లోని అతిపెద్ద మైదానాలలో రాయ్?పూర్ స్టేడియం ఒకటి. బౌండరీ లైన్లు చాలా దూరంగా ఉంటాయి.

**సౌతాఫ్రికాతో తొలి వన్డే తుది జట్టు(అంచనా)**

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్/రుతురాజ్ గైక్వాడ్, వాషింగ్టన్ సుందర్, కేఎల్ రాహుల్(కెప్టెన్), రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా.

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్(కెప్టెన్), కీపర్, రిషభ్ పంత్(కీపర్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, ధ్రువ్ జురెల్.



## మ్యాక్స్‌వెల్ ఐపీఎల్‌కు గుడ్‌బై

ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ గ్లేన్ మ్యాక్స్‌వెల్ కూడా ఐపీఎల్‌కు గుడ్‌బై చెప్పాడు. ఐపీఎల్ 2026 మినీ వేలానికి తన పేరును రిజిస్టర్ చేసుకోలేదని తెలిపాడు. క్రికెటర్‌గా ఎదిగేందుకు ఐపీఎల్ తనకు ఎంతో ఉపయోగపడిందని, వరల్డ్ క్లాస్ ప్లేయర్లతో ఆడే అవకాశం దక్కిందని సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్‌ను పంచుకున్నాడు. ఐపీఎల్ అభిమానుల ప్రేమ వెల కట్టలేనిదని, తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పాడు. ఐపీఎల్ రిటైర్మెంట్ గురించి ప్రస్తావించకపోయినా.. హింట్ ఇచ్చాడు. 'ఐపీఎల్‌లో ఎన్నో మరపురాని సీజన్స్ తర్వాత ఈ ఏడాది వేలంలో నా పేరును రిజిస్టర్ చేసుకోవద్దని నిర్ణయించుకున్నాను. ఇది చాలా పెద్ద నిర్ణయం. ఈ లీగ్ నాకు ఇచ్చిన ప్రతిదానికీ ఎంతో కృతజ్ఞతతో ఈ నిర్ణయం తీసుకుంటున్నా. ఒక క్రికెటర్‌గా ఎదిగేందుకు నాకు ఐపీఎల్ ఎంతో ఉపయోగపడింది. వరల్డ్ క్లాస్ ప్లేయర్లతో పాటు అద్భుతమైన ఫ్రాంచైజీలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించింది. క్రికెట్ అంటే ఎంతో అభిరుచి గల అభిమానుల ముందు ఆడే అవకాశాన్నిచ్చింది. ఐపీఎల్‌లోని జ్ఞాపకాలు, సవాళ్లు, భారత అభిమానుల ఉత్సాహం నాతో శాశ్వతంగా ఉంటాయి. ఇన్నేళ్లుగా మీరు అందించిన మద్దతుకు ధన్యవాదాలు. మళ్లీ త్వరలో కలుస్తామని ఆశిస్తున్నాను'అని మ్యాక్స్‌వెల్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. ఇప్పటికే ఆండ్రీ రస్సెల్, ఫాఫ్ డుప్లెసిస్ ఐపీఎల్‌కు గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ జాబితాలో మ్యాక్స్‌వెల్ చేరాడు. వేలంలో అమ్ముడుపోమని గ్రహించే ఈ ముగ్గురు ఆటగాళ్లు మినీ ఆక్షన్‌కు దూరంగా ఉన్నారని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 2012లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఐపీఎల్ కెరీర్ ప్రారంభించిన మ్యాక్స్‌వెల్ ముంబై ఇండియన్స్(2013), పంజాబ్ కింగ్స్ (2014-2017, 2020-21, 2025), ఢిల్లీ క్యాపిటల్స్(2018) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(2021-2024) మొత్తం నాలుగు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఈ నాలుగు జట్ల తరఫున 141 మ్యాచ్‌లు ఆడిన మ్యాక్స్‌వెల్ 23.88 సగటుతో 2819 పరుగులు చేశాడు. ఇందులో 18 హాఫ్ సెంచరీలున్నాయి. పంజాబ్ కింగ్స్ తరఫున గత సీజన్‌లో 7 మ్యాచ్‌లు ఆడిన మ్యాక్స్‌వెల్ 48 పరుగులే చేసాడు. దాంతో ఆ జట్టు అతన్ని వేలంలోకి వదిలేసింది.



## చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ


టీమిండియా స్టార్ ఓపెనర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ చరిత్ర సృష్టించాడు. టీ20ల్లో 19 బంతుల్లోపు 7 హాఫ్ సెంచరీలు నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీలో భాగంగా ఉప్పల్ వేదికగా బరోడాతో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ తరఫున 18 బంతుల్లో హాఫ్ సెంచరీ నమోదు చేయడం ద్వారా ఈ ఫీట్ సాధించాడు. ఐపీఎల్ హోమ్ గ్రౌండ్ అయిన ఉప్పల్‌లో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. 19 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 50 పరుగులు చేసి లింబానీ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. గత ఆదివారం బరోడాతో జింఖాన మైదానంలో జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ శర్మ భారీ శతకంతో చెలరేగాడు. 52 బంతుల్లో 148 పరుగులు చేశాడు. అదే జోరును తాజా మ్యాచ్‌లోనూ చూపించాడు. టీ20ల్లో అభిషేక్ శర్మకు 19 బంతుల్లోపు ఇది ఏడో హాఫ్ సెంచరీ. అయితే ఇందులో మూడు హాఫ్ సెంచరీ పంజాబ్ తరఫున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనే నమోదు కాగా.. మరో మూడు ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున వచ్చాయి. భారత్ తరఫున ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 17 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ ఏడు హాఫ్ సెంచరీలు కూడా 2024 తర్వాతే నమోదు కావడం గమనార్హం. ఈ ఏడు హాఫ్ సెంచరీలను అభిషేక్ శర్మ 12, 14, 16, 17, 19 బంతుల్లో సాధించాడు. ఈ క్రమంలో అభిషేక్ శర్మ.. కీరన్ పోలార్డ్ ఆల్‌టైమ్ రికార్డ్‌ను అధిగమించాడు. కీరన్ పొలార్డ్ 14, 17, 17, 18, 19, 19 బంతుల్లో 6 హాఫ్ సెంచరీలు నమోదు చేయగా.. ట్రావిస్ హెడ్ 16, 16, 17, 18, 19 బంతుల్లో 5 హాఫ్ సెంచరీలు నమోదు చేశారు. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా విధ్వంసంతో బరోడా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. అభిషేక్ శర్మకు తోడుగా అన్మోల్‌ప్రీత్ సింగ్(32 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 69) హాఫ్ సెంచరీతో సత్తా చాటడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ 8 వికెట్లకు 222 పరుగులు చేసింది. అనంతరం బరోడా 19.1 ఓవర్లలో 3 వికెట్లకు 224 పరుగులు చేసి గెలుపొందింది. హార్దిక్ పాండ్యా(42 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 77 నాటౌట్), శివాలిక్ శర్మ(31

# ఐపీఎల్ 2026 మినీ వేలంలో హోరాహోరీ తప్పదా!




ఇండియన్ ప్రీమియర్ లీగ్ మినీ వేలం ఉత్కంఠభరితంగా జరగనుంది. డిసెంబర్ 16న అబుదాబిలో జరగనున్న ఈ మినీ, కానీ హై-ఇంటెన్సిటీ వేలం కోసం మొత్తం 1,355 మంది ఆటగాళ్లు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఈసారి భారత్‌కు చెందిన చాలా మంది డొమెస్టిక్ ప్లేయర్లతో పాటు ప్రపంచంలోని టాప్ క్లాస్ అంతర్జాతీయ ఆటగాళ్లు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. భారత క్రికెటర్ల జాబితాలో మయాంక్ అగర్వాల్, రవి బిష్ణోయ్, దీపక్ హుడా, కెఎస్ భరత్, వెంకటేష్ అయ్యర్, పృథ్వీ షా, శివం మావి, నవదీప్ సైనీ, చేతన్ సకారియా, రాహుల్ త్రిపాఠి వంటి ఆటగాళ్లు ఉన్నారు. కొత్త సీజన్‌లో తమకు మంచి అవకాశం లభిస్తుందని వారు భావిస్తున్నారు. బీసీసీఐ త్వరలో ఆటగాళ్లందరి బేస్ ప్రైస్‌తో అధికారిక జాబితాను విడుదల చేస్తుంది. క్రికెట్‌బజ్ నివేదిక ప్రకారం, 13 పేజీల ఈ జాబితాలో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా దేశాలకు చెందిన పలువురు అంతర్జాతీయ క్రికెటర్లు ఐపీఎల్ మినీ వేలంలోకి వచ్చారు. ఆస్ట్రేలియాకు చెందిన కామెరాన్ గ్రీన్, స్టీవ్ స్మిత్, మాథ్యూ షార్ట్ ఇందులో ప్రధాన ఆకర్షణగా నిలిచారు. గత రెండు సీజన్ల నుంచి స్టీవ్ స్మిత్ అమ్ముడుపోవడం లేదు. నిలకడ లేమి, సత్తా చాటే ఇన్నింగ్స్ ఆడకపోవడం.. కీలక సందర్భాలలో జట్టుకు అందుబాటులో ఉండకపోవడం మైనస్ అవుతున్నాయి. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో ఆస్ట్రేలియా టీ20 జట్టులో భాగం కావడానికి ఐపీఎల్‌లో రాణించాలని ఆశగా ఎదురుచూస్తున్నాడు. గ్లెన్ మాక్స్‌వెల్ దారుణ ఆటతీరుతో విసిగిపోయి పంజాబ్ కింగ్స్ సైతం అతడ్ని రిలీజ్ చేసింది. అయితే తాను ఐపీఎల్ మినీ వేలానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. ఆస్ట్రేలియా వికెట్ కీపర్ జోష్ ఇంగ్లిస్ కూడా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అయితే పెళ్లి కారణంగా అతడు సీజన్ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటాడా లేదా అనే దానిపై స్పష్టత లేదు. అయినప్పటికీ, జోష్ ఇంగ్లీష్ వేలంలో పేరు నమోదు చేయడం ద్వారా ఐపీఎల్కి తిరిగి రావాలనే ఆసక్తి ఉన్నట్లు హింట్ ఇచ్చాడు. వేలానికి ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ వద్ద ఎక్కువ నగదు ఉంది. ఆండ్రీ రస్సెల్, వెంకటేష్ అయ్యర్‌తో సహా పలువురు స్టార్ ప్లేయర్లను వేలంలోకి విడుదల చేయడంతో కేకేఆర్ వారి పర్సులో అత్యధిక మొత్తం మిగిలి ఉంది. రస్సెల్ ఐపీఎల్ క్రికెట్ నుండి రిటైర్ అయినా, ఈ సీజన్లో కేకేఆర్లో కొత్త ఇన్నింగ్స్ మొదలుపెట్టేందుకు సిద్ధంగా ఉన్నాడు. దీని తరువాత, రెండవ స్థానంలో చెన్నై సూపర్ కింగ్స్ ఉంది. సీఎస్కే ఫ్రాంచైజీ రాహుల్ త్రిపాఠి, దీపక్ హుడా, విజయ్ శంకర్ వంటి ఆటగాళ్లను వేలంలోకి విడుదల చేసింది. ఆశ్చర్యకరంగా శ్రీలంక పేసర్.. జూనియర్ మలింగాగా పిలచుకునే మతీషా పతిరణాను కూడా సీఎస్కే రిటైన్ చేసుకోకుండా వదిలివేసింది. దాంతో ఈ మినీ వేలంలో పతిరణ కోసం గట్టిగానే బిడ్ జరిగే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. పలువురు భారత స్టార్ ప్లేయర్లను సైతం జట్లు రీటైన్ చేసుకోలేదు. మహ్మద్ షమీ లాంటి స్టార్ పేసర్‌ను సన్‌రైజర్స్ జట్టు రిలీజ్ చేయడం తెలిసిందే.

# అర్జున్ టెండూల్కర్ ఆల్ రౌండర్ షో



క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ ఆల్-రౌండర్‌గా తన ఆటతీరుతో ఆకట్టుకుంటున్నాడు. దేశీయ టీ20 టోర్నమెంట్ అయిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో గోవా జట్టు తరఫున ఆడుతున్న అర్జున్, మధ్యప్రదేశ్‌పై జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. ఈ లెఫ్ట్ హ్యాండ్ బౌలర్ పవర్‌ప్లేలో అద్భుతమైన స్పెల్‌తో కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్టును కట్టడి చేయడంలో ముఖ్యపాత్ర పోషించాడు. గోవా జట్టు ఈ మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. అర్జున్ బౌలింగ్, బ్యాటింగ్‌తో ఈ సీజన్‌లో గోవా తమ రెండో విజయాన్ని నమోదు చేసింది. మధ్యప్రదేశ్ మొదట బ్యాటింగ్ చేసి 170 పరుగులు చేసింది. కానీ అర్జున్ టెండూల్కర్ పవర్‌ప్లేలో వేసిన కీలకమైన స్పెల్ కారణంగా వారు మరింత పెద్ద స్కోరు చేయలేకపోయారు. గోవా తరఫున తొలి ఓవర్‌ను వేసిన అర్జున్, ఐదో బంతికే శివాంగ్ కుమార్ను డకౌట్ చేసి ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాతి ఓవర్‌లోనే మరో కీలక వికెట్ అంకుష్ సింగ్ను కూడా అవుట్ చేశాడు. చివరి ఓవర్లలో కొంచెం ఎక్కువ పరుగులు ఇచ్చినా, అతను వెంకటేష్ అయ్యర్‌ను కేవలం 6 పరుగులకే అవుట్ చేసి తన మూడో వికెట్‌ను సాధించాడు. ఈ మ్యాచ్‌లో గోవా తరఫున బెస్ట్ బౌలింగ్ పర్ఫామెన్స్ (3 వికెట్లు) చేసింది అర్జున్ టెండూల్కరే. మధ్యప్రదేశ్ తరఫున హర్‌ప్రీత్ సింగ్ అజేయంగా 80 పరుగులు చేయగా, కెప్టెన్ రజత్ పాటీదార్ 29 పరుగులు, ఆఖర్లో అంకిత్ వర్మ 4 సిక్సర్ల సహాయంతో 34 పరుగులు చేశారు. మధ్యప్రదేశ్ విధించిన 170 పరుగుల లక్ష్యాన్ని గోవా 18.3 ఓవర్లలో సులభంగా ఛేదించింది. బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన తర్వాత, అర్జున్ టెండూల్కర్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా కూడా బరిలోకి దిగాడు. బ్యాటింగ్‌కు రాగానే మూడు ఫోర్లు కొట్టి దూకుడు చూపినా, 16 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద తిరుపరేష్ సింగ్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. ఆ తర్వాత అభినవ్ తల్వారేజా, కెప్టెన్ సుయష్ ప్రభుదేసాయి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. వీరిద్దరూ కలిసి 66 బంతుల్లో 89 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కెప్టెన్ సుయష్ ప్రభుదేసాయి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి అజేయంగా 75 పరుగులు చేశాడు. చివర్లో లలిత్ యాదవ్ తో కలిసి కేవలం 27 బంతుల్లో 57 పరుగులు జోడించి జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ విజయంతో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో గోవా తమ రెండో విజయాన్ని నమోదు చేసుకుంది. అర్జున్ టెండూల్కర్ ఆల్-రౌండర్ ప్రదర్శన, ముఖ్యంగా పవర్‌ప్లేలో అతడు చూపిన బౌలింగ్ పర్ఫామెన్స్, గోవా విజయంలో కీలక పాత్ర పోషించింది.

# బంధం ఉన్నంత వరకే..




తెగించిన వ్యక్తులు దానికి తగినట్లుగానే వ్యవహరిస్తారని దర్శకుడు రాజ్ నిడిమోరు, నటి సమంత వివాహబంధంపై రాజ్ మాజీ భార్య శ్యామాలి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నో రోజులుగా వస్తోన్న రూమర్స్‌కు చెక్ పెడుతూ దర్శకుడు రాజ్ నిడిమోరు, నటి సమంత వివాహబంధంతో ఒక్కటయ్యారు. ఈ జంటకు నెటిజన్లు, సెలబ్రిటీలు శుభాకాంక్షలు తెలుపుతోన్న వేళ.. రాజ్ మాజీ భార్య శ్యామాలి పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఎప్పుడూ తన ఆలోచనలను సోషల్ మీడియా వేదికగా పంచుకునే ఆమె తాజాగా ఒక పోస్ట్‌ను షేర్ చేశారు. 'ఈ అనంత విశ్వంలో మనం ఒక మూల ఉన్నాం' అని అర్థం వచ్చేలా ఒక ఇమేజ్ షేర్ చేశారు. రాజ్ – సమంతల వివాహం జరిగిన రోజు సోమవారం కూడా శ్యామాలి పెట్టిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. తెగించిన వ్యక్తులు దానికి తగినట్లుగానే వ్యవహరిస్తారని ఆమె రాసుకొచ్చారు. అలాగే, మనతో రుణం ఉన్నంత వరకే బంధాలు అన్నీ ఉంటాయి. రుణం తీరిన తర్వాత బంధం శాశ్వతంగా దూరమవుతుందని శ్యామాలి ఐదు రోజుల క్రితం తన ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు.



# సమంత దంపతులు అమెరికాలో సెటిలవుతారా?

రాజ్, సమంత వివాహంపై గతంలో జ్యోతిష్యుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. 2023 జూన్ 27న ఆయన చేసిన ట్వీట్‌లో.. సమంత 2024లో ప్రేమలో పడుతుంది, 2025లో రెండో పెళ్లి చేసుకుంటుంది, 2026లో భర్తతో కలిసి అమెరికాలో సెటిల్ అవుతుందని పేర్కొన్నారు. ఈ జోష్యంలో ముందటి రెండు విషయాలు నిజమవడంతో, ఇప్పుడు మూడో అంశం సమంత 2026లో అమెరికాకు వెళ్లి సెటిల్ అవుతుందా? అని నెటిజన్స్ ముచ్చటించుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రశాంత్ కినీ కూడా తాజాగా స్పందిస్తూ, సమంత విషయంలో నేను చెప్పిన జ్యోతిష్యం నిజమైంది అని మరోసారి పోస్ట్ చేశారు. అయితే సమంత 2026లో అమెరికాలో సెటిల్ అయితే?ఆమె సినిమాలకు గుడ్‌బై చెబుతుందా? ఇకపై టాలీవుడ్ ప్రాజెక్టుల్లో కనిపించదా? అంటూ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సెలబ్రిటీలు మరణిస్తే ఇంత దిగజారుడా

## ఇదేం జర్నలిజం అంటూ వాపోయిన జాన్వీ




సెలబ్రిటీలు మరణించినప్పుడు మీడియా వ్యవహరిస్తోన్న తీరుపై నటి జాన్వీకపూర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తన తల్లి శ్రీదేవి మరణించినప్పుడు అందరూ తనను టార్గెట్ చేశారని బాధ పడ్డారు. కొందరు తన మాటలను మీమ్స్‌గా కూడా ఉపయోగించుకున్నారని, అవి చూసినప్పుడు కలిగిన బాధ మాటల్లో వర్ణించలేనన్నారు. తాజాగా లెజెండరీ నటుడు ధర్మేంద్ర మృతి చెందినప్పుడు కూడా మీడియా అత్యుత్సాహం చూపించిందని, అది నిజమైన జర్నలిజం కాదని జాన్వీ అసహనం వ్యక్తంచేశారు. తన తల్లి మరణించినప్పుడు టీవీ చూడడానికి కూడా భయం వేసిందని జాన్వీ అన్నారు. అమ్మ మరణంపై ఎన్నో అవాస్తవాలు రాశారు. ఒక కూతురుగా ఎంతో గందరగోళానికి గురయ్యాను. ఎప్పటికీ కోలుకోలేనేనని భయపడ్డా. ఆ తర్వాత అన్నీ అర్థం చేసుకొని నా పనిపై దృష్టిపెట్టాను అని జాన్వీ చెప్పారు. నా తొలి చిత్రం ప్రచారంలో నేను మా అమ్మను గుర్తుచేసుకుంటూ చెప్పిన మాటలపై కొందరు మీమ్స్ చేశారు. నన్ను టార్గెట్ చేసి మాట్లాడేవారు. అవి చూసి కొన్ని రోజులు అన్నిటికీ దూరంగా ఉన్నాను. ఆ కాలాన్ని నేను ఇప్పటికీ మర్చిపోలేను. వ్యూస్, లైక్స్ కోసం ఇష్టం వచ్చింది రాస్తున్నారు. ఇలాంటి ధోరణిని ప్రోత్సహించకూడదని జాన్వీ అన్నారు.

# యానిమల్ ఛాన్స్ వచ్చివుంటే తిరస్కరించే దాన్ని

## రసిక దుగల్



బాలీవుడ్ నటి రసిక దుగల్ మరోసారి తన సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచింది. పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే సినిమాలను తాను ఎప్పటికీ అంగీకరించబోనని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా బాలీవుడ్‌లో భారీ విజయం సాధించిన 'యానిమల్' వంటి సినిమా ఆఫర్ తనకు వస్తే తాను 'నో' చెప్పేదానినని తెలిపింది. 'మిర్జాపూర్', 'ఢిల్లీ క్రైమ్' వంటి పాపులర్ వెబ్ సిరీస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రసిక దుగల్.. సినిమాలను ఎంచుకునే విషయంలో తన విధానాన్ని తాజాగా ఒక ఇంటర్వ్యూలో పంచుకుంది. నేను ఎంచుకునే ప్రతి సినిమా యొక్క రాజకీయాలు నాకు చాలా ముఖ్యం. కేవలం పైపైన చూడడం కాకుండా, అది నా నిర్ణయాలకు మూలస్తంభంగా నిలుస్తుంది. ఒకవేళ నాకు 'యానిమల్' వంటి సినిమాలో అవకాశం వచ్చి ఉంటే దానికి నేను ఖచ్చితంగా 'నో' చెప్పేదాన్ని. ఎందుకంటే పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే ప్రాజెక్ట్‌ను నేను ఒకరోజు అంగీకరిస్తానేమోననేదే నా అతిపెద్ద భయం అని రసిక దుగల్ అన్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.



# అడల్ట్ కామెడీతో

## సైక్ సిద్ధార్థ

టాలీవుడ్ యువ నటుడు నందు, యామిని భాస్కర్ జంటగా నటిస్తున్న సినిమా 'సైక్ సిద్ధార్థ'. మిలాంటి యువకుడి కథ అనేది ఉపశీర్షిక. అడల్ట్ కామెడీతో తెరకెక్కుతున్న ఈ మూవీకి వరుణ్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నిర్మాత శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు నందు కూడా ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు. ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే అడల్ట్ కామెడీగా ఈ చిత్రం రాబోతుందని తెలుస్తుంది. ఎక్కువగా బూతులతోనే ట్రైలర్‌ను నింపేశారు.



CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861